ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, సెప్టెంబర్ 02, 2014,

ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము-3, నంబరు-11,

జయనామ సంవత్సరం, భాద్రపదం-11.

**TUESDAY, THE 2ND DAY OF SEPTEMBER, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - 3, NO.11,**

**11TH BHADRAPADAM, 1936 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**మంగళవారం, సెప్టెంబర్ 02, 2014.**

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---


(1) సభా కార్యక్రమం – ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా పెంచినందుకు సభ్యుల ధన్యవాదాలు మరియు ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగురించి

(2) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

(3) ప్రత్యేక ప్రస్తావన

(4) సభా సమక్షంలో ఉంచిన పత్రం

(5) ప్రాథమిక విద్యపై లఘు చర్చ


---

## ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
## TUESDAY, THE 2ND DAY OF SEPTEMBER, 2014

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

### సభా కార్యక్రమం

### ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా పెంచినందుకు సభ్యుల ధన్యవాదాలు మరియు ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగురించి

MR. CHAIRMAN: Now, Question Hour.

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు) : అధ్యక్షా, నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదవీవిరమణ వయస్సు 60 కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంలో శాసన పరిషత్తులో వాయిదా తీర్మానం ద్వారా చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారు శ్రీ చంద్రబాబునాయుడు గారికి, మిగిలిన మంత్రులందరికీ, కాబినెట్‌కు మీద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు): ఉపాధ్యాయుల తరుఫున, అధ్యాపకుల తరుఫున ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం): అధ్యక్షా, నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదవీవిరమణ వయస్సు 60 కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నందుకు, అదేవిధంగా డి.ఎస్.సి అభ్యర్థుల వయోపరిమితి 40సంవత్సరాలకు పెంచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, అదేవిధంగా మిగిలిన అంశాలపై దృష్టి సారించాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ధన్యవాదాలు తెలియజేయడానికి అజెండా ఏమీ అవసరం లేదు, ఎప్పుడైనా చెప్పవచ్చు.

SRI C. RAMACHANDRAIAH (ASSESMBLY CONSTITUENCY): Sir, Business Advisory Committee meeting లో ఈ కొత్త రాజధాని, మిగతా ఇనిస్టిట్యూట్స్ గురించి కేంద్ర ప్రభుత్వం ఏదైతే ఆమోదించిందో వాటి లొకేషన్ గురించి అందరి అభిప్రాయాలు తీసుకోవాలని, దీని పైన ఒక చర్చ పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. కానీ ముఖ్యమంత్రిగారు దానికి సమ్మతించలేదు. మీరు కూడా ఇది చాలా సున్నితమైన అంశం ఏకాభిప్రాయం సాధ్యం కాదు అన్నారు. ఏకాభిప్రాయమే Precondition అయితే ఏ అంశం కూడా చర్చకు రాదు. In all your wisdom, we have disagreed. తరువాత రోజు దీనిమీద అడ్జెట్‌మెంట్ మోషన్ ఇచ్చి న తరువాత శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టు సబ్మిట్ చేశాము. అప్పుడు డిస్కషన్ కు తీసుకుంటామని ఛైర్మన్ గారు చెప్పారు, నారాయణగారు కూడా ఒప్పుకున్నారు. మా అభిప్రాయం ఏమిటంటే ఇది

తాత్కాలికంగా తీసుకునే నిర్ణయం కాదు. తాత్కాలిక రాజధానిని ప్రకటించినట్లు కాదు. We are not against any particular place, either it may be Vijayawada, Guntur or Srikalahasthi. మేము వ్యతిరేకం కాదు. వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకునే విషయం కూడా కాదు. ఇది ఏ ఒక్కరి ఇల్లో, పార్టీ కార్యాలయమో కాదు నిర్ణయం తీసుకోవడానికి. కొన్ని తరాలపాటు దీని ప్రభావం ఉండే రాష్ట్ర రాజధానిని నిర్ణయించే అంశం. నాకు తెలుసు .....ప్రభుత్వానికి ఉంది. నా రిక్వెస్ట్ ఏమిటంటే your prerogative should be very judicious and democratic. మీరు అందరి అభిప్రాయాలు తీసుకోండి. There are many stakeholders in the State. మీరు అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం తీసుకోండి. కానీ నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో రాజధాని విషయంలో నిర్ణయం తీసుకున్నారని మీడియాలో కథనాలు వచ్చాయి. శాసనపరిషత్తులో చర్చకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చి, చర్చ జరగకుండా, అభిప్రాయాలు తీసుకోకుండా కాబినెట్ లో నిర్ణయం తీసుకుంటే what is the sanctity you are attaching to this Upper House? ఈ శాసనపరిషత్తుకు మీరు ఇస్తున్న విలువ ఏమిటి? మీ రూలింగ్‌కు మీరు ఇచ్చిన విలువ ఏమిటి? ఒక క్యాబినెట్ మంత్రిగా ఆ పదవికి మీరు ఇస్తున్న విలువ ఏమిటి?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం) : ఆంధ్రరాష్ట్ర విభజన కూడా ఎవ్వరినీ అడగలేదు సార్. కాబినెట్‌లో నిర్ణయం చేశారో లేకపోతే టేబుల్ ఐటమ్‌గా పెట్టారో తెలుసు. కానీ ఈ విషయంలో కాబినెట్ నిర్ణయం తీసుకోవడం తప్పేమీ కాదు.

శ్రీ సి. రామచంద్రయ్య : దానిమీద చర్చ పెట్టండి, మీ అభిప్రాయాలు మీరు చెప్పండి, మా అభిప్రాయాలు మేము చెబుతాము. సానుకూలంగా ఉన్నవి తీసుకోవడం, సానుకూలంగా లేనివి వదిలిపెట్టడం ఏమిటి సార్ ఇది?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: హైదరాబాదు తో కూడిన తెలంగాణాను ఇచ్చి రాష్ట్రాని నాశనం చేసింది మీరు. ఆరోజు ఎందుకు చెప్పలేదు? ఆరోజే చెప్పి ఉండాల్సింది.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య : ఇదేమైనా మీ ఇల్లా, లేక పార్టీ కార్యాలయమా? మీరు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారు? మీరు మరలా ఆజ్యం పోస్తున్నారు. ఇది చాలా సున్నితమైన అంశం అన్నారు. దీనిపైన మీరు అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం తీసుకోండి. మాకు అభ్యంతరం లేదు. Sir, let us initiate discussion on the subject. చర్చ జరగనివ్వండి, ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారు? ప్రతిపక్షం సహకారం లేకుండానే మీరు ఏమైనా చేయగలుగుతారా? Sir, my strong demand is that our sentiments in the matter should be conveyed to the Hon'ble Chief Minister.

MR. CHAIRMAN: Mr. Ramakrishnudu Garu you convey the same to the Chief Minister.

శ్రీ యనమల రామకృష్ణుడు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, పేపర్స్‌లో చాలా సమాచారం వచ్చింది. సాధారణంగా సభ ప్రారంభం జరిగిన తరువాత మొదటిగా ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తరువాత మిగతా అంశాల గురించి మాట్లాడితే బాగుండేది. ఎందుకంటే ఇది

సిస్టమ్‌కి వ్యతిరేకంగా ఉంది. ఏదేమైనప్పటికీ మీరు అనుమతించారు కాబట్టి నేను సమాధానం చెప్పవలసి ఉంది.  పత్రికలలో అనేక రకాలుగా వచ్చాయి.  ఈ రోజు ముఖ్యమంత్రిగారు క్యాబినెట్‌లో డిస్కస్ చేసిన విషయాలు చెబుతానన్నారు.  స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీకు కావాలంటే దీని మీద చర్చ పెడదాము.  మాకేమీ అభ్యంతరం లేదు.

ఉ.10.10

రాజధాని విషయమై ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. రాజధాని విషయంలో క్యాబినెట్ ఏం చర్చించింది, ఏం నిర్ణయం చేసిందన్న దాని మీద ఒక స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఆ స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, దాని మీద డిస్కస్ చేయడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. మీరు పర్మిట్ చేస్తే తప్పకుండా చర్చిస్తాము.

MR.CHAIRMAN: Yes, Statement shall be made by the Hon'ble Chief Minister.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఎల్‌ఓపి గారు చెప్పినట్టు ..

SRI C. RAMACHANDRAIAH: Sir, Minister for Finance is also part of the Cabinet. He is representing the Government. Let him say, whether such decision has been taken by the Cabinet or not?

SRI YANAMALA RAMAKRISHNUDU: Yes, we will come in writing. ఇందులో గాబరా చెందాల్సిన అవసరం లేదు. సెషన్ కూడా జరుగుతోంది కాబట్టి, క్యాబినెట్లో తీసుకున్న ఏ నిర్ణయమైనా హౌస్‌లోనే చెప్పాలి కాబట్టి, ముఖ్యమంత్రి గారు చెబుతారు. అక్కడా (శాసన సభలో) చెబుతారు. ఇక్కడా (శాసన పరిషత్తులో) చెబుతారు. అందులో ఏవిధమైన అనుమానం లేదు. వారు చెప్పిన తరువాత, మీరు డిస్కషన్‌కు అలౌ చేస్తే, దాని మీద డిస్కషన్ కూడా చేస్తారు.

శ్రీ సి. రామచంద్రయ్యః కాదు సార్. సారీ... లీడర్ ఆఫ్ ది హౌస్‌ని నేను ఇంటరప్ట్ చేస్తున్నాను. రాజధాని విషయంలో చర్చ జరిగిన తరువాతనే, అందరి అభిప్రాయాలు తీసుకున్న తరువాతనే నిర్ణయం తీసుకుంటామని గవర్నమెంట్ రిప్రెజంటేటివ్ ఇదే హౌస్‌లో చెప్పారు. వాళ్లు చెప్పిందే నేను ఇప్పుడు రిపీట్ చేస్తున్నాను. But, how can you take such a decision unilaterally without taking the opinion of all the Stakeholders in the State. Do you allow the representatives of all the political parties?

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, బిఏసీలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు, ప్రభుత్వం చాలా కేటగారికల్‌గా చెప్పింది. It is a very sensitive issue. దీన్ని ముందే డిస్కషన్ చేయాల్సిన అవసరం లేదని చెప్పాము. ఆ విషయం ఎల్‌ఓపీ గారికి కూడా తెలుసు. అందుచేత, అప్పుడు చెప్పిన దానికే మేం కట్టుబడి ఉన్నాం తప్పితే, కొత్తగా చెబుతున్నదేం కాదు. రెండవదేమంటే, శివరామకృష్ణన్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించింది. ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడానికే కేంద్ర ప్రభుత్వం ఆ కమిటీని వేసింది. వాళ్లు రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయ సేకరణ జరిపి రిపోర్టిచ్చారు. అది ప్రభుత్వ పరిధిలో ఉంది కాబట్టి, ప్రభుత్వం ఒక చర్య తీసుకుని ఉండొచ్చు. అదేమున్నా గానీ ముందే హౌస్‌కి చెబుతారు. ఆ విధంగా చెప్పిన తరువాత, మీరు దాని పైన డిస్కస్ చేయండి. మీ సలహాలు ఇవ్వండి.

శ్రీ సి.రామచంద్రయ్యః సార్, నేను చెప్పేది ఇక్కడ హౌస్‌లో మీరు చెప్పారు. All the Hon'ble Members are aware of that fact. శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత, దాన్ని అందరికీ సర్క్యులేట్ చేస్తాము. దాని మీద డిస్కషన్‌కు అలౌ చేస్తాము. 27 వ తేదీన ఆ కమిటీ రిపోర్టు కూడా వస్తుందని మీరు ఆ ఛైర్‌లో ఉండి చెప్పారు. నారాయణ గారు కూడా అక్కడ కూర్చుని ఉన్నారు. సరే సార్. మేం రిపోర్టు వచ్చిన తరువాత డిస్కషన్ చేయిస్తామని ఆయన ఆ రోజున ఒప్పుకున్నారు. ఇప్పుడేమంటున్నారు? మేం రిపోర్టు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదంటున్నారు. మీరు కమిటీ రిపోర్టు తీసుకోండి, లేదా పక్కన పారేయండి, డస్ట్‌బిన్‌లో పారేయండి. దాని ఇంప్యాక్ట్ దానికుంటుంది. దాని పర్యవసానాలు కూడా మీరు ఫేస్ చేస్తారు. దాంతో మాకు సంబంధం లేదు. కానీ, నేను దాని గురించి చెప్పడం లేదు. మీరు ఒక మాట చెప్పి, ఆ మాట ఇప్పుడెలా తప్పుతారు? What is the sanctity? అంటే, రేపు ఛైర్మన్ గారి రూలింగ్‌ని గానీ, డెసిషన్‌ని గానీ ఎవ్వరూ పట్టించుకోరా? ప్రభుత్వం పాటించదా? ఒక్కసారి ఆలోచన చేయండి. ఛైర్మన్ గారిచ్చిన రూలింగ్‌కు, డెసిషన్‌కు సభ్యులే విలువ ఇవ్వకుంటే, మన మాటలకి ఎవరు విలువిస్తారిక్కడ? మీరు నిర్ణయాలు తీసుకోండి. అందులో మాకేం అభ్యంతరం లేదు. ఆ నిర్ణయాలు మీరు జ్యుడిషియస్‌గానా, నాన్ జ్యుడిషియస్‌గానా, యూనిలేటరల్‌గానా, డిక్టేటేరియల్‌గా.. ఇలా ఏ విధంగా తీసుకుంటారో తీసుకోండి. మీకు ప్రెరోగేటివ్ ఉంది. కానీ, మా అభిప్రాయాలు కూడా మీరు పరిగణనలోకి తీసుకోండి. మా అభిప్రాయాలు మీరు ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయానికి వెళితే ఎట్లా?

శ్రీ బి. చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, మా అభిప్రాయాలు కూడా పరిగణనలోకి తీసుకుంటామని ముందే మాటిచ్చారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, చాలా కేటగారికల్‌గా చెప్పాను. రిపోర్టు పెట్టము అని మేము అనడం లేదు. ఖచ్చితంగా రిపోర్టు పెడతాము. మీ అభిప్రాయాలు కూడా ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటాము. ముఖ్యమంత్రి గారు ఏం స్టేట్‌మెంట్ ఇస్తారో వేచి చూడండి. వారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత మీరు మాట్లాడండి. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రివిలేజ్ అడ్డువస్తుంది కాబట్టి, బయట అనౌన్స్ చేయకపోయి ఉండొచ్చు. క్యాబినెట్ ఏం నిర్ణయం తీసుకుందన్నది మీ ముందు అనౌన్స్ చేస్తారు. దాన్నిబట్టి మీరు డిస్కస్ చేయండి.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా... అధ్యక్షా..

MR.CHAIRMAN: Now, Question Hour. I am not allowing you. Please resume your seat.

SRI C.RAMACHANDRAIAH: Sir, it is high-time. You have to respect your own word. When they are totally disobeying the Chairman's order, how can we tolerate Sir?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం)ః సార్, ఇంత క్లియర్‌గా మంత్రి గారు చెప్పిన తరువాత కూడా, where is the question of disobeying Sir?

MR.CHAIRMAN: I am not allowing anybody.

శ్రీ సి. రామచంద్రయ్యః డిస్ ఒబేయింగ్ కాకపోతే ఏమిటిది? ఛైర్మన్ గారు చెప్పారు, గవర్నమెంట్ యాక్సెప్ట్ చేసింది. అవన్నీ పక్కనబెట్టి మా నిర్ణయాలు మేం తీసుకుంటామని అంటే ఎట్లా?

MR. CHAIRMAN: Now, Question No.7431…Minister for Finance…

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, చాలా క్లియర్‌గా ఎల్‌ఓపీ గారు చెప్పారు. మాకు ప్రెరోగేటివ్ ఉందన్నారు. మరి ప్రెరోగేటివ్ ఉన్నప్పుడు, గవర్నమెంట్ యాక్షన్ తీసుకుంటుంది. దాని గురించి పెద్ద రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదు.

శ్రీ సి. రామచంద్రయ్యః అయ్యా, ఫైనాన్స్ మినిస్టర్ గారూ, మీకిది రాద్ధాంతంగా అనిపించొచ్చు. ఈ అంశం కొన్ని కోట్ల మంది ప్రజలకు సంబంధించినది. అవన్నీ తెలియకుండా ఎట్లా రాద్ధాంతం అని మాట్లాడతారు మీరు? ఏం రాద్ధాంతమండీ ఇది? మీరు చాలా జాగ్రత్తగా పదాలు వాడండి. Use your words very judiciously. Very cautiously. ఏమనుకుంటున్నారు మీరు? ఇది రాద్దాంతమనుకున్నారా? మా కంఠశోష అనుకున్నారా?

SRI. YANAMALA RAMAKRISHNUDU: Government is …….take action…. స్టేట్‌మెంట్ వచ్చిన తరువాత మీరు డిస్కస్ చేయండి.

శ్రీ సి. రామచంద్రయ్యః కాదండీ. We are representing the people.

SRI YANAMALA RAMAKRISHNUDU: Yes, we are also representing the people.

శ్రీ సి. రామచంద్రయ్యః మీరు ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకుని, అవన్నీ మా నెత్తిన రుద్ది రాద్ధాంతం చేస్తున్నామని మమ్మల్నంటారా? ఇది రాద్దాంతమా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డిః అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రజలు మాకు నిర్ణయాలు తీసుకునేందుకు అధికారమిచ్చారు. ప్రజలకు విలువివ్వాలి. అంతేగానీ, అపోజిషన్ పార్టీ నిర్ణయాల ప్రకారం ప్రభుత్వం ముందుకు పోదు.

మిస్టర్ ఛైర్మన్ః స్టేట్‌మెంట్ వస్తుంది కదా? Why this Legality?

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః మరీ అట్లాంటి పదాలన్నీ వాడుతుంటే ఎట్లా? ఎట్లా ఊరుకోమంటారు సార్?

శ్రీ సి. రామచంద్రయ్యః ఏం పదాలమ్మా? మరి రాద్ధాంతమంటే ఎట్లా? ఆయన గౌరవనీయ ఫైనాన్స్ మినిస్టర్. ఆయనే రాద్ధాంతమంటే ఎట్లా? ఇది రాద్దాంతమా?

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు:

## రాష్ట్రంలో నల్లధనం నియంత్రణ

ప్రశ్న నెం.7431 (106)
సర్వశ్రీ మహమ్మద్ జానీ, రుద్రరాజు పద్మరాజు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ఆర్థిక శాఖా మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలు, 1000 రూపాయల నోట్లను రద్దు చేయుటకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపనుందనే విషయంలో వాస్తవం ఉందా?
ఆ) అయినచో ఎప్పటిలోపు ఈ ప్రతిపాదనను పంపనున్నారు?

గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి నిన్నటి వరకు ఉన్నటువంటి సమాధానాన్నే సభ్యులకు అందజేయడం జరిగింది. డీటేల్డుగా ఇప్పటివరకు మేమేమీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రాయలేదు. ఈ రోజున గవర్నమెంట్‌కు గానీ, తెలుగుదేశం పార్టీకి గానీ ఒక ఆలోచన ఉంది. అధ్యక్షా, సభ్యులు అడిగిన రెండు ప్రశ్నలకు లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని సమాధానమిచ్చాము. అది నిన్నటి వరకు ఉన్నటువంటి పరిస్థితి. తరువాత ఈ విషయమై ప్రభుత్వంలో కూడా చర్చించాము. చర్చించిన తరువాత, మా ముఖ్యమంత్రి గారు ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు గానీ, నేడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ ప్రధానమంత్రి గారితో చాలాసార్లు దీనిపై చర్చించడం జరిగింది. దేశంలో ఉన్నటువంటి బ్లాక్‌మనీని గానీ, రాష్ట్రంలో ఉండేటటువంటి బ్లాక్ మనీని గానీ అరికట్టవలసిన అవసరముంది. ఎందుచేతనంటే, almost 50% of the GDP ఈనాడు బ్లాక్ మనీ ఉందనేది ఎస్టిమేట్ చేస్తున్నారు. ఈ బ్లాక్ మనీ అంతా చూస్తే, స్విస్ బ్యాంకుల్లో, ఇతర ప్రాంతాల్లోని బ్యాంకుల్లో గానీ లాక్ అయిపోయింది.

నిన్న కూడా పత్రికల్లో చూశాము. దాదాపు రూ.24 లక్షల కోట్లు వివిధ దేశాల్లోని బ్యాంకుల్లో దాచిపెట్టారని వచ్చింది. ఈ విధంగా చాలా మొత్తం బ్లాక్ మనీ క్రింద వివిధ బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం జరిగింది. అందుచేత, త్వరలోనే కేంద్రానికి ఒక లెటర్ కూడా రాయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆల్‌రెడీ కేంద్రప్రభుత్వంతో ఓరల్‌గా డిస్కస్ చేశాము. ఈ 500 రూపాయల నోట్లు గానీ, 1000 రూపాయల నోట్లు గానీ బ్యాన్ చేయాల్సిన అవసరముంది. చాలా వరకు బ్లాక్‌మనీ ఈ నోట్ల వల్ల ఎక్కువగా ఉంటోందనే ఇంప్రెషన్ ఉంది. అందుచేత ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్ కూడా తీసుకున్నారు. ఎక్స్‌పర్ట్స్ కూడా చాలామంది వచ్చి, మీరు ఈ విధంగా చేస్తే, బ్లాక్ మనీ కంట్రోలవుతుందని ముఖ్యమంత్రి గారికి చెప్పారు. ఆయనకు సంబంధించినంత వరకు కూడా

బ్లాక్ మనీని కంట్రోల్ చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. ఆల్‌రెడీ కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ఒక ఎంక్వైరీ కమిటీని కూడా వేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూడా ముఖ్యమంత్రి గారు ఒక లెటరు వ్రాసి, బ్లాక్ మనీని ఏవిధంగా కంట్రోల్ చేయాలో, ఆ విధంగా కంట్రోల్ చేయడానికి అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. అదేవిధంగా 500 నోట్లు, 1000 నోట్లు బ్యాన్ చేయడానికి వీలైతే చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్రానికి లేఖ కూడా రాస్తాము.

శ్రీ మహ్మద్ జానీ (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, దేశంలో ఉన్న బ్లాక్ మనీని, రాష్ట్రంలో ఉన్న బ్లాక్‌మనీని నిలువరించాలంటే, 500 నోట్లు, 1000 నోట్లు బ్యాన్ చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి గారే చెప్పారు. ప్రధానమంత్రి గారి జన్–ధన్–యోజన కార్యక్రమ ప్రారంభోత్సవంలోనే చెప్పారు. అందువల్ల, ఇది మీరు బ్యాన్ చేస్తే, బ్లాక్‌మనీ సమస్యను పూర్తిగా మనం పరిష్కరించవచ్చు. కరప్షన్ లేకుండా రాష్ట్రాన్ని, దేశాన్ని నడుపుకునే అవకాశముంది. ఇప్పుడే తమరు త్వరగా ప్రధానమంత్రిని కలిసి, మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలనేది మా భావన.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ సమస్య పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. అయినప్పటికీ కూడా ఆలోచించి, తెలుగుదేశం ప్రభుత్వం ఈ విషయంలో ఖచ్చితంగా ఉంది. అదేవిధంగా, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ 500 నోట్లు, 1000 నోట్లు బ్యాన్ చేయాలన్నది మా పార్టీ అభిప్రాయం గానీ, మా ప్రభుత్వ అభిప్రాయం గానీ. దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం సరైనటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్రానికి లెటర్ రాయాలని నిర్ణయించడం జరిగింది. This is the information for the Members.

ఉ.10.20&10.30

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, నల్ల ధనాన్ని కాని, అవినీతిని కాని చీల్చి చెండాడాలన్నా లేక అదుపు చేయాలన్నా పెద్ద, పెద్ద డినామినేషన్స్‌లో ఉన్నటువంటి నోట్లను రద్దు చేసినట్లయితే అవినీతిని అదుపుచేయడానికి తోడ్పతుందనే ఆలోచన కొంత వరకే సబబే. అవినీతి అనే జాడ్యం తీవ్రవాదం కంటే ఎక్కువగా ఉంది. It is spreading like a weed. నల్ల ధనాన్ని అదుపు చేయడానికి పెద్ద, పెద్ద డినామినేషన్స్‌లో ఉన్నటువంటి నోట్లను రద్దు చేయాలని 18.05.2013న చంద్రబాబు నాయుడు గారు పాదయాత్ర సందర్భంగా చెప్పడం జరిగింది. మరల ఈ మధ్యన రాజమండ్రిలో 'జనధన యోజన' కార్యక్రమం ప్రారంభోత్సవ సమయాన ప్రత్యేకంగా చెప్పడం జరిగింది కాబట్టి దాని మీద ప్రత్యేక శ్రద్ధ వహించి అవినీతిని రూపు మాపడానికి అవసరమైన చర్యలన్నింటిని తప్పనిసరిగా తీసుకోవాలని కోరుతున్నాను. కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సన్నిహితంగా ఉంది కాబట్టి ఈ జాడ్యాన్ని రూపుమాపాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: I don't know everybody wants to come on record.

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, ఆ రోజున మా పార్టీ అధ్యక్షులు ప్రతిపక్షనాయకుడుగా ఉన్నప్పుడు చెప్పినటువంటి కార్యక్రమం ఇది అని చాలా స్పష్టంగా చెప్పాను. అదే విధంగా, ఈరోజున మేము ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత కూడా దానిని reiterate చేస్తున్నాం. మా స్టాండ్ నుండి వెనుకకు పోవడం లేదు. ఎందుకంటే.. దేశంలో కాని రాష్ట్రంలో కాని

నల్ల ధనం ఉండడానికి వీలులేదు. నల్ల ధనాన్ని పూర్తిగా అరికట్టగలిగినప్పుడే అవినీతిని కూడా పూర్తిగా అరికట్టగలమనేటటువంటిది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంగా మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుచేత, దాని గురించి తప్పకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వానికి లెటర్ రాయాలనుకుంటున్నామనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయంపై ఇప్పటికే ప్రధానమంత్రి గారితో, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గారితో ముఖ్యమంత్రి గారు ఓరల్‌గా చర్చించడం జరిగింది. నేను కూడా అప్పుడు అక్కడే ఉన్నాను. ఓరల్‌గా డిస్కస్ చేయడమే కాదు, వ్రాతపూర్వకంగా కూడా పంపించవలసిన అవసరముంది కాబట్టి రెండు, మూడు రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్రాత పూర్వకంగా కూడా ఒక లెటర్ పంపిస్తాం. వెంటనే నల్ల ధనాన్ని అరికట్టాల్సిన అవసరముంది. తరువాత, భారతదేశానికి చెందిన బ్లాక్ మనీ ఏదైతే ఇతర దేశాలలో ఉందో దానిని వెంటనే తిరిగి తీసుకురావడానికి వెంటనే ఏర్పాట్లు చేయాలని కోరుతూ తెలుగుదేశం ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: The anxiety of the House is that, since you have a friendly Government in Delhi, you give them suggestions to eliminate black money. That is the anxiety of the House.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని సిట్‌ను వేసింది. దీని మీద డీటైల్డ్‌గా విచారణ చేయాలని కేంద్రంలోని మోడీ గారి ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకుంది. దీని గురించి మా inputsను లెటర్ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాం.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, రూ.500, రూ.1000ల నోట్లను రద్దు చేయడమనేది ఉత్పత్తి అయిన నల్ల ధనాన్ని చెలామణి చేయడంలో ఇబ్బందులు కలిగించేదానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అసలు, నల్ల ధనాన్ని అదుపుచేయడానికి ఈ రూ.500, రూ.1000ల నోట్లను రద్దు చేయడమనేది పరిష్కారం కాదు. నల్ల ధనం ఎలా, ఎక్కడ ఉత్పత్తి అవుతుందంటే.. సరుకులు ఉత్పత్తి అయినప్పుడు దాని యొక్క ధరను ఎక్కువగా చూపించడం, అమ్మినప్పుడు ఇన్‌వాయిస్‌ను తక్కువగా చూపించడం ద్వారా ఆ మార్జిన్ మనీ బ్లాక్ మనీ కింద కన్వర్ట్ అవడం జరుగుతోంది. ఆ బ్లాక్ మనీని స్విస్ బ్యాంకులో కాని, మనకు తెలవనటువంటి ప్రాంతాలలో ఎక్కడైనా పెట్టుకొని అవసరమైనప్పుడు లంచాలు ఇవ్వడానికి, అవినీతిని పెంచడానికి , ఎన్నికలలో గెలవడానికి వినియోగించబడుతున్నటువంటి ఒక పెద్ద మహా జబ్బు ఇది. రాష్ట్ర స్థాయిలో దీనిని నివారించేందుకు శాస్త్రీయ పద్ధతిలో మేధావులతో, అర్థిక శాస్త్రవేత్తలతో ఒక కమిటీని వేసి తగు చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇవ్వన్నీ కూడా డిస్కస్ చేసినవే. బినామీ ట్రాన్సాక్షన్స్ జరిగితే బినామీ ప్రాపర్టీలు వస్తాయి. దీని మీద చాలా కథ ఉంది.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, బ్లాక్ మనీ ఉత్పత్తి కాని, బ్లాక్ మనీని అరికట్టడమనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. మనం ప్రత్యేకంగా దీని మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి సిట్‌ను వేసింది కాబట్టి నల్ల ధనాన్ని అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి వెంటనే ఒక లెటర్ వ్రాస్తాము.

# రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్టులు

ప్రశ్న నెం. 7551(101)
సర్వశ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి, అంగర రామ మోహన్, గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.లు.

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) జలయజ్ఞం క్రింద రాయలసీమలో చేపడుతున్న ప్రాజెక్టుల సంఖ్య ఎంత?
ఆ) ఇప్పటివవరకు పూర్తి అయిన పనుల వివరాలు;
ఇ) సదరు ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తిచేయనట్టి కాంట్రాక్టర్లపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన సాగునీటి శాఖమంత్రి ( శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు)ః

అ) రాయలసీమలో జలయజ్ఞం క్రింద 17 ప్రాజెక్టులను చేపట్టడమయింది.
ఆ) 17 ప్రాజెక్టులలో ఒక ప్రాజెక్టును అంటే కడప జిల్లాలోని వెలిగల్లు ప్రాజెక్టును పూర్తి చేయడమయింది. మిగిలిన ప్రాజెక్టులు పురోగతిలో వున్నాయి. ఈ ప్రాజెక్టులపై రూ.27,181,13కోట్ల మొత్తం పరిపాలక మంజూరులో రూ.20,700.61కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది.
ఇ) ప్యాకేజీ పనులలో ఆవశ్యకత ప్రగతిని సాధించకపోవడానికి కాంట్రాక్టింగ్ ఏజెన్సీలు బాధ్యులైనప్పుడు, కాంట్రాక్టర్లకు నోటీసులను జారీ చేసి, ఒప్పంద షరతుల ప్రకారం చర్యను ప్రారంభించడమయింది. కొన్ని కేసులలో, మిగిలిన పనులను కాంట్రాక్టు పరిధి నుండి తొలగించి, కొత్త ఏజెన్సీలకు అప్పగించడమయింది.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, ఈరోజున రాయలసీమలో కరవు తీవ్రంగా ఉంది. అక్కడ కరవు రావడానికి ముఖ్య కారణం సాగునీరు, త్రాగునీరు లేకపోవడమే. ఈ ప్రాంతంలో ప్రారంభించిన అనేకమైన నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి జల యజ్ఞం కాస్తా ధన యజ్ఞంగా మారడం వల్ల ఎన్నో ప్రాజెక్టులు పూర్తి కాకుండా ఉన్నాయి. ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీటిని అందించడమే ముఖ్య ఉద్దేశంగా కాకుండా కేవలం కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టులను అనుమతించినట్లుగా కనపడుతోంది. గడచిన కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఇవి పూర్తి కాకుండా ఉన్నాయి. ముఖ్యంగా, హెచ్ఎల్‌సీ ద్వారా రాయలసీమకు ఎక్కువగా నీరు రావలసి ఉంది. హెచ్ఎల్‌సీ ద్వారా 32 టిఎంసీల నీరు రాయలసీమకు రావలసి ఉన్నా 3500 క్యూసెక్స్ కెపాసిటీతో ఈరోజు హెచ్ఎల్‌సీ ఉంది. ఆ కెనాల్‌ను 8వేల కెపాసిటీ గలదిగా చేస్తే ఈరోజు రాయలసీమకు రావలసిన నీరు వచ్చే దానికి అవకాశం ఉంది. 32 టిఎంసీలకు గాను ఈరోజు 18, 19 టిఎంసీల నీరు కూడా వచ్చే దానికి అవకాశం లేదు. అదే విధంగా, మేజర్ ప్రాజెక్టు అయిన జిఎన్ఎస్ఎస్ పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ దగ్గర 44వేల క్యూసెక్స్ నీటిని మనం తీసుకోవడానికి అవకాశం ఉంది. వర్షం వచ్చి, వరద వచ్చి 1.90లక్షల క్యూసెక్స్ నీటిని శ్రీశైలం నుండి క్రిందకు వదలే పరిస్థితి ఈరోజు ఉంది. ఇటువంటి పరిస్థితిలో జలయజ్ఞం చేసి కూడా

44వేల క్యూసెక్స్ నీటి కెపాసిటీతో కెనాల్‌ను పూర్తి చేయవలసి ఉంటే అది పూర్తి కాకపోవడంతో 11వేల క్యూసెక్స్ నీరు కూడా రావడం లేదు. ఈ ఫ్లడ్ సీజన్‌లోనే వీలైనంత వాటర్‌ను తీసుకుంటేనే అందరికి శ్రేయస్కరంగా ఉంటుంది. అదే కాకుండా, జిఎన్ఎస్ఎస్‌కు సంబంధించి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌కు సంబంధించి హెడ్‌వర్క్స్ మాత్రమే చేశారు. మిగతా పనులకు సంబంధించి ఒక స్ట్రక్చర్‌ను కూడా పూర్తి చేయలేదు. ఈ రకంగా కాంట్రాక్టర్లు భయం, భక్తి లేకుండా వారిష్టం వచ్చినట్లుగా కేవలం లాభార్జనతోనే చేస్తున్నారు. గడచిన ప్రభుత్వాలు చేసినటువంటి కార్యక్రమాలన్నింటిని ప్రక్కన పెట్టి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఎంత బాధగా ఉందంటే అధ్యక్షా, ఈరోజు శ్రీశైలం పొంగి పొర్లి పోతుంది. దాదాపు 1.90లక్షల క్యూసెక్స్ నీటిని శ్రీశైలం నుండి ఈరోజు క్రిందకు వదలుతున్నారు. ఈరోజు నీళ్లు ఇస్తామన్నా కూడా ఈ ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో మాకు నీళ్లు రాని పరిస్థితి ఉంది. ఇదే కాకుండా, గండికోట నుండి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు, తరువాత గండికోట నుండి పైడిపల్లె వరకు రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మంజూరు చేశారు. వాటిల్లో విపరీతమైన అవినీతి జరిగింది. దాని మీద ఏమైనా రెవ్యూ చేసి చర్యలు తీసుకుంటారా అని కూడా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మరొకటి, 44వేల క్యూసెక్స్ కెపాసిటీ గల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి ఫ్లడ్ కెనాల్ ఏదైతే ఉందో దానిని ఎప్పటిలోపు పూర్తి చేస్తారు? పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్‌పై ఏ రకమైన చర్యలను తీసుకుంటారో తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ గుండుమల తిప్పేస్వామి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, జలయజ్ఞంలో భాగంగా హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని అనంతపూర్ జిల్లా వరకు తీసుకురావడం జరిగింది. దానికి సంబంధించి ఇప్పటివరకు మొదటి దశ పనులు మాత్రమే పూర్తయ్యాయి. రెండవ దశ పనులు ఇంకా పూర్తి కాలేదు. అనంతపూర్ జిల్లాలో దాదాపు 1500 అడుగులకు పైగా బోర్లు వేసినా త్రాగడానికి నీళ్లు లేవనే విషయం నాకంటే మీకు బాగా తెలుసు అధ్యక్షా. అనంతపూర్ దక్షిణ దిశలో ఉన్న మడకశిర, హిందూపూర్, పుటపర్తి, కదిరి ప్రాంతాలలో 1500 అడుగుల లోతుకు వెళ్లినా త్రాగడానికి నీళ్లు రావు. అందువల్ల అక్కడ నివసించే ప్రజలు చాలామంది వలస పోతున్నారు కాబట్టి హంద్రీనీవా రెండవ దశ పనులను అంటే మడకశిర బ్రాంచ్ కెనాల్‌ను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎప్పటిలోపు పూర్తి చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ చడిపిరాళ్ల నారాయణరెడ్డి (స్థానిక సంస్థలు, వై.యస్.ఆర్. కడప) : అధ్యక్షా, గాలేరు, నగరిలో అంతర్భాగమైన గండికోట ప్రాజెక్టు దాదాపు ఐదు సంవత్సరాలలోనే పూర్తయింది. ఈరోజు దివంగత నేత రాజశేఖర రెడ్డి గారి 5వ వర్ధంతి కూడా. ఆయన కలలు గన్న ప్రాజెక్టు ఆయన ఉండగానే పూర్తి కావడం, ప్రాజెక్టు ముంపు ప్రాంతాలలోని ప్రజలకు పునరావాస ప్యాకెజీ క్రింద రెండు గ్రామాలకు తప్ప డబ్బు కూడా ఇవ్వడం జరిగింది. కేవలం పునరావాస ప్యాకేజీని రెండు గ్రామాలకు ఇవ్వని కారణంగా గత సంవత్సరం 5 టిఎంసీల నీటిని తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినా 2టిఎంసీల నీటిని మాత్రమే తీసుకోగలిగాం. 5 టిఎంసీల నీటిని తీసుకోగలిగితే స్వామికొండ, సర్వారాయసాగర్, పైడిపాలెం ప్రాజెక్టులన్నింటికి నీరు వచ్చి ప్రజలకు త్రాగు నీరు, సాగునీరు వచ్చి అనంతపురం, కడప జిల్లాలకు ఉపయోగపడుతుంది. ఇంకా నష్టపరిహారం ఇవ్వవలసిన వారికి ఇచ్చేసి ఈ సంవత్సరమైనా 5 టిఎంసీల నీటిని తీసుకోగలుగుతామా? లేదా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు) : అధ్యక్షా, రాయలసీమలో చేపట్టిన ప్రాజెక్టులను ఎప్పటి లోపు పూర్తి చేస్తారని అడుగుతున్నాను. రెండవది, జల ప్రాజెక్టుల కాంట్రాక్టర్లు ఈరోజు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్నారు. కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకున్నామని మంత్రి గారి సమాధానంలో చెప్పారు. కాని, నా ప్రశ్న ఏమిటంటే.. చర్యలు తీసుకునేటప్పుడు అగ్రిమెంట్ ప్రకారం liquidated damages వివరాలను కాంట్రాక్టర్ల నుండి తీసుకోవాలి. 2004 వ సంవత్సరంలో అగ్రిమెంట్ జరిగినప్పుడు రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని హంద్రీనీవా కాంట్రాక్టర్ చెప్పారు. కాని, 10 సంవత్సరాలైనా ఆ ప్రాజెక్టు పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదు. కాంట్రాక్టరు మీద లిక్విడేట్ డ్యామేజ్‌స్‌కు అగ్రిమెంట్ ప్రకారం ఏ రకమైన చర్యలు తీసుకున్నారో వాటిని సభ ముందు పెట్టవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఇరిగేషన్ మీద చాలా మంది సభ్యులు మాట్లాడారు. సభ్యులు అడిగినవన్నీ మంత్రి గారికి గుర్తుండాలంటే కష్టం. నేను 1957-58 నుండి 1978-79 వరకు జరిగిన అన్ని ప్రొసీడింగ్స్‌ను చదివాను. వాటిల్లో సభ్యులు అడిగిన ప్రతి ఒక్క ప్రశ్నకు వెంటనే మంత్రిగారు లేచి సమాధానం చెబితే మరల ప్రశ్నకు అనుమతించినట్లుగా తెలిసింది. సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటిని వ్రాసుకోమని మీరు మంత్రి గారికి ఏదో సూచన చేసినట్లున్నారు. మీరు పెద్దలు. నా సజెషన్ ఏమిటంటే.. ఏ ప్రశ్నకు ఆ ప్రశ్నకు సంబంధించి వెంటనే మంత్రి గారు సమాధానం చెబితే బాగుంటుంది.

MR. CHAIRMAN: Are you taking class to the Members? They are thorough with the procedure.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికి ఒకేసారి సమాధానం చెప్పడం కాకుండా ఒక్కొక్క మెంబర్ అడిగిన ప్రశ్నకు వెంటనే మంత్రి గారు సమాధానం ఇస్తే నీట్‌గా అన్ని సమాధానాలు వస్తాయి. మెయిన్ ప్రశ్నకు సంబంధించే అన్ని సమాధానాలు చెప్పడం కష్టం. సప్లిమెంటరీలో మరల కొన్ని ప్రశ్నలను అడుగుతుంటాం. ప్రొసీజర్‌ను ఫాలో అయితే మంచిదని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

MR. CHAIRMAN: Let the member go through the procedure. సభ్యులు కూడా ప్రొసీజర్‌ను ఫాలో కావాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానం చెబుతాను. 2004వ సంవత్సరానికి ముందు ఈ రాష్ట్రాన్ని పాలించినటువంటి 9 సంవత్సరాల తెలుగుదేశం పాలనలో కానివ్వండి, అంతకు ముందు ప్రభుత్వాలు కానివ్వండి రాష్ట్రంలో 9 ప్రాజెక్టులను నాన్-ఈపీసీ పద్ధతిలో చేపట్టాయి. EPC అనే వ్యవస్థ లేకుండా 9 ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయనే విషయం గౌరవ సభ్యులకు కూడా తెలుసు. వంశధార మొదటి, రెండు దశలు, ఛాగల్‌నాడు, వెలుగొండ ప్రాజెక్టు, సోమశిల, మద్దువలస, పెద్దేరు, తెలుగుగంగ, హంద్రీనీవా డ్రింకింగ్ స్కీం కాని, వెలుగోడు మొదలైన 9 ప్రాజెక్టులకు సంబంధించి ఆరోజు కాస్ట్ ఎంత అంటే రూ.2905కోట్లు మాత్రమే. 2004 వ సంవత్సరంలో జల యజ్ఞం అనే

కాన్సెప్ట్‌ను తీసుకువచ్చి వాటిని EPC వ్యవస్థలుగా మార్చి ఈ ప్రాజెక్టుల కాస్ట్‌ను రూ.6618కోట్లకు పెంచారు. నేను చెప్పిన పాత ప్రాజెక్టులకే దాదాపు రూ.3712 కోట్లు ఖర్చు పెరిగింది. నాన్-ఈపీసీ పద్ధతిలో గత ప్రభుత్వాలు మొదలుపెట్టిన పనులను ఈపీసీలుగా మార్చి జలయజ్ఞం అని పేరు పెట్టి ప్రతిపాదనలను పెంచడం వల్ల పాత ప్రాజెక్టులకు అంచనా వ్యయం రూ.3712కోట్లు పెరిగింది. ఇవి కాకుండా, ఆంధ్రా రీజియన్‌లో కొత్త ప్రాజెక్టులను దాదాపు రూ.38676కోట్ల అంచనాతో పనులను మొదలుపెట్టి 2009-10 సంవత్సరానికే వాటిని రూ.48104 కోట్లకు పెంచేశారు. అంటే ఆంధ్రా రీజియన్‌లో దాదాపు రూ. 9428కోట్లు అంచనా పెరిగింది. అలాగే, రాయలసీమలో దగ్గరదగ్గర రూ.17166కోట్లతో ఏవైతే ప్రాజెక్టులను టేకప్ చేశారో వాటి అంచనా వ్యయాన్ని కూడా రూ.23314కోట్లకు పెంచారు. అంటే ఒక్క రాయలసీమ రీజియన్‌లోనే 2009-10 సంవత్సరానికే దాదాపు రూ.6147కోట్ల అంచనా పెరిగింది. ఈరోజు మనం 2014 సంవత్సరంలో ఉన్నాం. ఈ విధంగా వీటిని ఈపీసీ వ్యవస్థలుగా మార్చి గత ప్రభుత్వాలు చేపట్టిన ప్రాజెక్టులను ప్రక్కన పెట్టి మరికొన్ని ప్రాజెక్టులను తీసుకున్నారు. వాటిల్లో ఒక వెలుగోడు ప్రాజెక్టు తప్ప మిగిలిన ప్రాజెక్టులు ఏవీ కూడా పూర్తి కాలేదు.

అధ్యక్షా, శ్రీశైలంలో డ్యాంలో 885 అడుగుల మేర నీరుంది. దాదాపు 212 టిఎంసీల నీళ్లు అక్కడున్నాయి. ఇంకా 80 టిఎంసీల నీరు వస్తే నాగార్జునసాగర్ కూడా నిండుతుంది. రాబోయే రెండు, మూడు రోజుల్లో నాగార్జునసాగర్ కూడా నిండి సముద్రంలోకి నీటిని వదలే పరిస్థితి ఉంది. ఒకప్రక్క నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో సోమశిల, కండలేరు క్రింద ఉన్న ఆయకట్టు అంతా కన్నీరు పెడుతోంది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌లో కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టినా ఈరోజు 10వేల క్యూసెక్స్‌ను దాటి పైకి నీరు వెళ్లడం లేదు. హంద్రీనీవాలో వేల కోట్లు ఖర్చు పెట్టారు. 3800 క్యూసెక్స్ నీళ్లు వెళ్లాల్సిన కాలువల్లో 700 నుండి 1000 క్యూసెక్కుల నీళ్లు కూడా వెళ్లడం లేదు. ఏర్పాటు చేసిన పంపులు ఎక్కడికక్కడ ఫెయిలవ్వడం, ఎక్కడికక్కడ పగుళ్లు వచ్చే పరిస్థితి ఉంది. మొన్న 5000 క్యూసెక్కుల కెపాసిటీ గల SRBCలో 1500 క్యూసెక్స్ నీళ్లు వెళుతుంటే వర్షం పడితే కాలువకు గండి పడితే నిన్న నేను బనగానపల్లె వెళ్లి కలెక్టర్‌ను, ఇరిగేషన్, రెవెన్యూ వాళ్లందరితో మాట్లాడి అక్కడ పంటలు ఎండిపోకుండా ఈరోజుకల్లా ఆ కాలువను రెస్టోర్ చేయమని ఆదేశించి రావడం జరిగింది.

అధ్యక్షా, ఈరోజు సభ్యుల ఆవేదనంతా కూడా హృదయవిదారకంగా ఉంది. రాయలసీమ కరవుపీడిత ప్రాంతం. వర్షాలు తక్కువగా పడతాయి. డ్యాంల నిండా నీళ్లున్నాయి. కాని కాలువలలో నీళ్లు లేవు. సోదరులు సతీష్ రెడ్డి గారు చెప్పినట్లు... హెచ్ఎల్‌సీ పారలల్ కెనాల్ గురించి కూడా కర్ణాటక ప్రభుత్వంతో మరొకసారి మాట్లాడతాము. కర్ణాటక ప్రభుత్వ పరిధిలో మోడర్నైజేషన్ కోసం వాళ్లు కలసి వస్తే ఇంకా చాలా పెద్ద ఎత్తున దానిని బాగు చేసుకొని ఇంకా నీళ్లు తెచ్చుకునే అవకాశం ఉంది. తుంగభద్ర సెక్రటరీ గారితో ఏరోజుకు ఆరోజు మోనిటరింగ్ చేసుకుంటూ ఆ కాల్వలో నీళ్లు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాం. అదే విధంగా హెచ్ఎన్ఎస్ఎస్, జిఎన్ఎస్ఎస్‌లకు సంబంధించి ఏవైతే ఫిర్యాదులు వచ్చాయో వాటన్నింటి మీద చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం. సోమశిల ప్రాజెక్టులో SRK Boiler మీద కాంట్రాక్టును రద్దు చేయడం జరిగింది. MSK Surya కంపెనీ మీద చర్యలు తీసుకోవడం జరిగింది. హెచ్ఎన్ఎస్ఎస్ రెండవ దశలో జెఎస్ఆర్, జెకెసీ, జెపీ మీద చర్యలు తీసుకోవడం జరిగింది. సద్భవ్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌కు కేటాయించిన ప్యాకేజీలలో డ్యామేజ్ జరిగిన దాని మీద చర్యలు తీసుకోవడం జరిగింది. పెన్నా డెల్టాలో కూడా జివిఆర్

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు సంబంధించి కొన్ని ప్యాకేజీల మీద చర్యలు తీసుకోవడం జరిగింది. Flood Banksలో కూడా పి.ప్రభాకరరెడ్డి, కెకె రెడ్డి అండ్ కంపెనీ, వివి ప్రభాకర రెడ్డి ఇలా కొన్ని ప్యాకేజీలకు సంబంధించి ఎవైతే ఫిర్యాదులు వచ్చాయో వాటి మీద చర్యలు తీసుకొని వాటిని క్లోజ్ చేసి కొత్త కంపెనీలకు ఇవ్వడం జరిగింది. ఇంకా గౌరవ సభ్యులు చెప్పిన వాటిని నోట్ చేసుకొని తప్పకుండా పరిశీలించి వాటి మీద పూర్తి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, గండికోట, చిత్రావతి వాటి మీద రెవ్యూ చేసి చర్యలు తీసుకోమని గౌరవ సభ్యులు కోరిన విధంగా వాటి మీద రెవ్యూ చేయడం జరుగుతుంది.

తిప్పేస్వామి గారు అడిగినట్లు హంద్రీనీవా నుండి తప్పనిసరిగా 240 కిలోమీటర్లలో దూరంలో ఉన్న జీడిపల్లె వరకు మంచినీటినైతే పంపించగలం. తిప్పేస్వామి గారు కాని, శమంతకమణి గారు కాని చెరువులకు నీళ్లు ఇవ్వాలని అడుగుతున్నారు. తప్పనిసరిగా ఈ అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన తరువాత నాతోపాటు గౌరవ సభ్యులను, ఇరిగేషన్, రెవెన్యూ శాఖాధికారులను కూడా తీసుకువెళ్లి ఆ కాలువ మొత్తాన్ని పరిశీలించి ఏ మేరకు జాగ్రత్తలు తీసుకొని ఏ విధంగా చెరువులను నింపగలమనే దాని మీద చర్చించి అందుకు అవసరమైన ప్రత్యేక చర్యలను తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే, మడకశిర బ్రాంచ్ కెనాల్ రెండవ దశ గురించి సభ్యులు అడిగారు. దానిని ఎట్టి పరిస్థితులలోనూ ఒక సంవత్సరం లోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారు. దానికి అవసరమైన ఫండ్స్‌ను మోబలైజ్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాం.

అంతేకాకుండా, నారాయణ రెడ్డి గారు జిఎన్ఎస్ఎస్ గండికోట ప్రాజెక్టుకు సంబంధించి 2 టిఎంసీల నీరే వెళుతోంది. 5 టిఎంసీల నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అడుగుతున్నారు. పునరావాసానికి సంబంధించి ఏవైతే రెండు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం ఇవ్వాలో వారితో మాట్లాడి పరిష్కరిస్తాం. ఇక్కడ బాధాకరమైన విషయం ఏమిటంటే.. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 10 వేల క్యూసెక్స్ నీళ్లు కూడా వెళ్లని పరిస్థితిని తీసుకువచ్చారు. ఎక్కడైతే ఇబ్బందులున్నాయో వాటన్నింటిని త్వరితగతిన ఈ సంవత్సరమే పరిష్కరించి పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం కాబట్టి ఈ సమావేశాలు అయిన తరువాత ముఖ్యమంత్రి గారు ఇరిగేషన్ అధికారులను రెవ్యూకు పిలిచారు.

ఉ.10.40

గౌరవసభ్యులు డా. ఎం. గేయానంద్ చెప్పినట్లు liquidate damages, contractor విషయంలో కూడా తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఆ విషయంలో stringent గా ఉండి, రెండవసారి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాము. శ్రీ బి. చెంగల్ రాయుడుగారు చెప్పిన విషయాలను నోట్ చేసుకుని ఎప్పటికప్పుడు వారికి సమాధానాలు తెలియచేస్తాము.

శ్రీ వెంకట సతీష్ రెడ్డి సింగారెడ్డి : ఒక్క విషయం అడుగుతాను సార్.

MR. CHAIRMAN: I am not allowing you Mr. Satish Reddy. Already, I have completed one round.

శ్రీ వెంకట సతీష్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, నేను ఒక్కడినే వేరే రకంగా మాట్లాడుతున్నట్లు అయిపోయింది. ఈ సభలో ఎవరికీ లేని ఇబ్బందులు నాకే వస్తున్నాయి. ఒక సీరియస్ అంశం రాయలసీమ నీటి గురించి మాట్లాడతామంటే మీరు సమయం ఇవ్వకపోతే ఎలా? మీరు రాయలసీమ, మాది రాయలసీమ.

అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి రెండు విషయాలు చెప్పదల్చుకున్నాను. ఎక్కువ నీళ్ల, ఎక్కువ ఇరిగేషన్ కలిగే సామర్థ్యం గల హెచ్ఎన్ఎస్ఎస్ వైడెనింగ్ చేయడం లేదా పోతిరెడ్డిపాడు దగ్గర వైడెనింగ్ చేయడం ముఖ్యమైనది. పోతిరెడ్డిపాడు నుండి 44 క్యూసెక్కుల నీళ్ల తీసుకురావడం కోసం టెండర్లు పిలిచి పది సంవత్సరాలు అయింది. ఈ రోజు 10వేల క్యూసెక్కుల నీళ్ల కూడా రాలేని పరిస్థితి ఉన్నది. ఆ పని ఎంత త్వరగా చేస్తే ఈ ప్రభుత్వానికి అంతమంచి పేరు వస్తుంది. Previous Government had identified that the Contractors are having some vested interest in it. డబ్బుల గురించి లాలూచీపడి పూర్తిచేయలేదనే అపవాదు ఉంది. ఈ రోజు చిత్తశుద్ధితో అనుకుని యుద్ధప్రాతిపదికన ఈ ప్రాజెక్టులను టేకప్ చేస్తే పూర్తవుతుంది. రెండవ విషయం ఏమంటే – హెచ్ఎన్ఎస్ఎస్‌తో కర్నాటక ప్రభుత్వానికి ఎటువంటి నష్టం లేదు. 3,500క్యూసెక్కుల కెపాసిటీ ఉన్న కాలువను 8000క్యూసెక్కులకు పెంచితే కర్నాటకకు ఎటువంటి సమస్య లేదు. The only thing is, it needs dedication from the Government. ఇరిగేషన్ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూర్చుని ఒక రోజో, రెండు రోజులో ప్రత్యేకంగా దానిపై దృష్టి పెట్టి వారిని కన్విన్స్ చేసి, అనుమతులు తెచ్చుకుని మొదలుపెట్టవలసిన అవసరం ఉన్నది. తుంగభద్ర డ్యామ్ నుండి నీళ్ల ఎందుకు రాలేదంటే – కర్నాటక ప్రభుత్వం గానీ, తుంగభద్ర డ్యామ్ అథారిటీవారు గానీ – డ్యామ్ యొక్క సామర్థ్యం తగ్గింది, 130టిఎమ్‌సిలు కూడా డ్రా చేయలేదనే నెపంతో మనకు నీళ్ల తగ్గిస్తున్నారు. రాయలసీమకు రావలసిన 32 టిఎమ్‌సిల నీళ్ల ఈ రోజు 19 టిఎమ్‌సిలకు తగ్గింది. ఈ అంశాన్ని మీరు ప్రిస్టేజ్‌గా తీసుకుని వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. హెచ్ఎన్ఎస్ఎస్ కోసం కొన్ని వందల కోట్లు పెడతాము, లిఫ్ట్‌లు పెడతాము, కానీ, పంపులు పనిచేయవు. గ్రావిటీ మీద వచ్చే నీళ్లపై ఎందుకు శ్రద్ధ పెట్టరు అని అడుగుతున్నాను. జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టులు రెండూ కూడా గ్రావిటీ మీద పనిచేస్తాయి. వాటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా నీళ్ల వచ్చేందుకు అవకాశమున్నది. అందుచేత, దీనిని సీరియస్‌గా తీసుకుని మన ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేట్లు చేయాలని కోరుతున్నాను. 3,500టిఎమ్‌సిలు వచ్చేదానిని 8000టిఎమ్‌సి కెపాసిటీగా చేస్తే మాకు రావలసిన 32టిఎమ్‌సి నీళ్ల మాకు వస్తాయి. వరద ఉన్నప్పుడే నీళ్ల తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. దానిపేరే హైలెవల్ కెనాల్. అంటే వరదలు వచ్చేటప్పుడు ఎక్కువ నీళ్ల తీసుకునే పరిస్థితి ఉంటేనే మాకు న్యాయం జరుగుతుంది. రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా అనంతపురంలో మిడ్ పెన్నార్ డ్యాం గానీ, పెన్నా అహోబిలం రిజర్వాయర్ గానీ, కడప సరిహద్దులో చిత్రావతి బాలెన్సింగ్ రిజర్వాయర్ గానీ 20 టిఎమ్‌సిల నీళ్ల స్టోర్ చేసుకోవడానికి అవకాశం ఉన్నది. కాబట్టి, దీనిని యుద్ధప్రాతిపదికన తీసుకుంటే మన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. దీనికి డబ్బులు కూడా పెద్దగా ఖర్చు కావు. అందుచేసి దీనిపై వెంటనే ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సుధాకరబాబు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, జలయజ్ఞం ధన యజ్ఞమనే మాట తప్ప మంత్రులు ఇంకో మాట చెప్పడం లేదు. 13 ప్రాజెక్టులు పూర్తయ్యాయని బడ్జెట్ పుస్తకంలో ఉంటే ఒక్క ప్రాజెక్టు పూర్తికాలేదని మంత్రిగారు చెబుతున్నారు. బయట ఎన్నైనా మాట్లాడమనండి, సభలో ఇటువంటి మాటలు మాట్లాడితే ఎలా సార్?

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి ః పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పూర్తయిందా, మరి అది ధనయజ్ఞం కాదా? అది జలయజ్ఞమా? పది సంవత్సరాలైంది, అధికారుల మీద ఇంకా ఎందుకు చర్యలు తీసుకోలేదు? కేవలం లంచాలు తీసుకున్నారు కాబట్టి .....

శ్రీ ఎమ్. సుధాకర బాబు ః నేను అధ్యక్షులవారిని ఒకటే అడుగుతున్నాను. ప్రభుత్వం సమర్పించిన బడ్జెట్ పుస్తకం తప్పా? 2004నుండి 13 ప్రాజెక్టులు పూర్తయ్యాయి, 14 ప్రాజెక్టులు పాక్షికంగా నీరు సమకూరుస్తున్నాయి, లక్షల ఎకరాలకు నీళ్లిచ్చారని రాశారు. మరి ఇప్పుడు ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదని సభలో అంటున్నారు. ఇదెక్కడి మాటలు? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు అడ్డుపడిన నాయకులే ఈ నాడు అధికారంలో ఉన్నారు.

MR. CHAIRMAN: Mr. Sudhakar Babu, you come with a privilege motion against the Member, who is misleading the House. Then I will allow you. But, don't waste the valuable time of the House.

SRI R. PADMARAJU: Chairman Sir, please give me an opportunity to speak on this subject. I would like to highlight one point in this. Whatever my predecessor Mr. Sudhakar Babu highlighted is absolutely correct Sir. Even there is no iota of doubt on it. It has been wrongly misquoted the statistics in the socio-economic survey as well as in the Budget Speech. According to the Budget Speech as of now, they have completed 13 Projects and an additional ayacut to an extent of 11,88,000 acres has been provided. Another 3 lakh acres has been provided for stabilization. It nearly comes to an extent of 15 lakh acres Sir. But, they are telling that nothing has been done. Therefore, it is a wrong and baseless statement. I therefore, request through the Chair that the Hon'ble Minister should furnish correct statistics in the House.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అధ్యక్షా, HLC or LLC గురించి చెప్పినదాంట్లో గత మూడు దశాబ్దాలుగా అన్ని ప్రభుత్వాలు కర్నాటకకు ఒప్పించడానికి ప్రయత్నం చేశాయి. కానీ, వారు ముందుకు రావడం లేదు. మళ్లీ ఒకసారి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు గత ప్రశ్నలోనే సమాధానం చెప్పాను. ఉన్న హెచ్ఎల్‌సి, ఎన్ఎల్‌సి మోడ్రనైజేషన్ పనులలో కర్నాటక ప్రభుత్వం కలిసి రావలసిన అవసరమున్నది. తప్పకుండా మా ముఖ్యమంత్రి గారితో, కేంద్ర జలవనరుల శాఖామంత్రితో కలసి మాట్లాడుతాము. ప్రస్తుతం తుంగభద్ర నుండి 30, 40వేల టిఎమ్‌సిల నీళ్లు వస్తున్నాయి. రాయలసీమ ప్రాంతానికి గత ప్రభుత్వాలు మొదలు పెట్టిన పనుల ఖర్చు రూ.2,905కోట్లు. ఆ పనులను అప్పటికప్పుడే పూర్తిచేసినట్లయితే, ఇవాళ రాయలసీమలో ఈ కరవు గానీ, ఈ పరిస్థితి గానీ ఉండేదా? కాబట్టి, ఆంధ్రా ప్రాంతంలో 13 ప్రాజెక్టులు, రాయలసీమ ప్రాంతంలో వెలిగల్లు ప్రాజెక్టులో కూడా వసతి లేక నీళ్లు రాని పరిస్థితి నెలకొని ఉన్నది. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేసి పనులు ఎక్కడైతే పెండింగ్‌లో ఉన్నాయో అక్కడ దృష్టిపెట్టి, ఎక్కడైతే వర్షాలు తక్కువ పడుతున్నాయో, ఎక్కడైతే కరవు ఉన్నదో ఆ ప్రాంతాలను త్వరితగతిన ప్రాజెక్టులను పూర్తిచేయడానికి ప్రయత్నిస్తాము. HNSS, గాలేరు నగరి, వెలిగొండ, కడప, నెల్లూరు, ప్రకాశం

జిల్లాకు వెలిగొండ ప్రాజెక్టు చాలా ముఖ్యమైనది. నిధులు సేకరించడానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము. వీటిపై ప్రభుత్వం దృష్టిపెట్టి త్వరగా పూర్తిచేసి రాయలసీమను రతనాలసీమగా చేయాలనేదే మా ప్రభుత్వం యొక్క ఆశయం.

10.50 am.

## పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్

ప్రశ్న నెం . 7550 (102)

సర్వశ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి, అంగర రామమోహన్, గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) శ్రీశైలం రిజర్వాయరులో ప్రస్తుత నీటి మట్టం ఎంత?

ఆ) పోతిరెడ్డిపాడు నుండి గాలేరు, నగరి, తెలుగు గంగ, హంద్రీనీవా ప్రాజెక్టులకు ఎప్పటిలోగా నీటిని విడుదల చేయడమవుతుంది?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం ఏమైనా మార్గదర్శకాలను జారీ చేసిందా?

నీటిపారుదలశాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు):

అ) 01-09-2014 తేదీ నాటికి నీటి మట్టం 885.00 , సామర్థ్యం 215.807 టిఎంసిలుగా వుంది.

ఆ) (i) జిఎన్ఎస్ఎస్ : ప్యాకేజీ పనులు పురోగతిలో ఉన్నందున జిఎన్ఎస్‌కు నీటిని సరఫరా చేయలేదు.

(ii) టిజిపి : 05-08-2014 తేదీ నుండి నీటిని సరఫరా చేయడమవుతున్నది.(చెన్నై నీటి సరఫరా కోసం)

(iii) హెచ్ఎన్ఎస్ఎస్ : 09-08-2014 తేదీ నుండి త్రాగు నీటిని సరఫరా చేయడమవుతున్నది.

ఇ) 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, కృష్ణా నది నిర్వహణ మండలి ఎప్పటికప్పుడు సమీక్షించి, ప్రాజెక్టులలో నీటిని తీసుకోవడానికి మార్గదర్శకాలను జారీ చేస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ః చంద్రశేఖర్ రావు గారు, please, put your supplementary.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః గాలేరు-నగరి యొక్క స్టాటస్ ఏమిటి, అదృష్ట వశాత్తు దీని మీద ఆంక్షలు పెట్టినా గతమూడు సంవత్సరాలుగా శ్రీశైలం నిండుతూనే వుంది. గత ప్రభుత్వంలోను, ఈ ప్రభుత్వం లోనూ కాంట్రాక్టర్లు ఉన్నారు. ఈ ప్రభుత్వానికి ఇంకా 5 ఏళ్ల పరిపాలన వుంది కనుక, ఒక

నిర్ణీతమైన గడవును కేటాయించుకొని, రాయలసీమ ప్రాజెక్టును ఎప్పటివరకు పూర్తి చేస్తారో చెప్పమని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. గత ప్రభుత్వం లోని అక్రమార్కులపైన చర్యలు తీసుకుంటే మేము కూడా సంతోషిస్తాము.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా,ఇప్పుడు ఈ ఇరిగేషన్ ఎంత ముఖ్యమంటే మనం ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అనుకుంటే ప్రజలు దెబ్బతింటారు. చరిత్ర తవ్వుకుంటూ పోతే, శ్రీబాగ్ నుంచి మొదలు పెట్టేంత పెద్దగా వుంటుంది. కాబట్టి సమయం లేదు. ఎందుకంటే నేను పెరిగింది రాయలసీమలోనే. మహానుభావుడు శ్రీనందమూరి తారకరామారావు గారు వాటర్ అల్లోకేషన్ లేకున్నా, ప్లానింగ్ కమిషన్ లేకున్నా తెలుగు గంగ మొదలుపెట్టారు. స్టేట్‌ఫండ్స్ నుంచి ఆ ప్రాజెక్టు కట్టాము. గాలేరు-నగరి, హంద్రీ-నీవ ఈ స్కీమును మహానుభావుడు శ్రీరామకృష్ణగారు రూపొందించారు. I asked Sri Ramakrishna Garu that the project required more power consumption and enquired as to whether the project would be materialized? Then he said that water was such a scant product, consumption of power or money was not at all a relevant factor. Power consumption, Project material గురించి గతంలో నేను ఆయనతో చెప్తే, మీరు ఇంతవరకు అల్లొకేషన్ చేయలేదు అన్నారు. పోలవరం నుంచి మనకు 40 టి.ఎం.సిల నీరు వస్తాయి, కనీసం 25 టి.ఎం .సిల నీరు రెండు ప్రాజెక్టులకు ఇవ్వమంటే ప్రభుత్వం వారు జవాబు చెప్పలేదు. ఇంతకు ముందు కాంట్రాక్టర్లు ఒక పార్టీ సొత్తు కాదు, ఎవరికి తోచినట్టు వారు చేసుకుంటారు. ఇక్కడ కళంకితులు కూడా ఎవరూ లేరు. గతంలో కరప్షన్ ఉన్న వాళ్లని బయట పెట్టండి, తనిఖీలు చేయండి, ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసి ఎస్టిమేట్స్‌ని కూడా వెరిఫై చేయండి. మేము అభ్యంతరం చెప్పము. మాకు గాలేరు-నగరి, హంద్రీ-నీవా కి అలోకేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందో,లేదో చెప్పండి. పోలవరం మొదలు పెట్టినప్పటి నుంచి 45 టి.ఎం.సిల నీటిని గోదావరి నుంచి కృష్ణానదికి మళ్లించాము. 80 టి.ఎం.సిల లో 35 టి.ఎం.సిలు పోతే ఇంకా 45 టి.ఎం.సిలు వుంది. ఈ రెండు ప్రాజెక్టులకు 25 టి.ఎం.సిలు ఇవ్వమని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే రివిజన్‌లో బచావత్ అవార్డు పీరియడ్ అయిపోతే, వాటర్ అల్లొకేషన్‌లో ఇబ్బంది పడతారు గతంలోనే బాబు గారికి చెప్పమని, శ్రీ రామకృష్ణయ్యగారు నాతో చెప్పారు. అంతకుముందే మహానుభావుడు శ్రీరామచంద్రారెడ్డి గారు అడ్వకేటు జనరల్ ఆర్గ్యుమెంటులో under the concept of protection, we have got more water. ప్రజల డబ్బులతో నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులు కట్టబడ్డాయి. కమ్యూనిటీస్ ఇంటరెస్ట్ డెవలప్ చేసుకున్నాయి. ఆ కమ్యూనిటీ ఇంటరెస్ట్‌ను కాపాడలని శ్రీ రామచంద్రారెడ్డిగారు ఆర్గ్యు చేస్తే Bachawat Tribunal was convinced and we have given more water in Krishna Basin. మనకు వచ్చిన కారణమదీ. గతంలో శ్రీరామకృష్ణయ్య గారు ఆ ప్రాజెక్టు పూర్తి చేసుకోంటే, కొత్త ట్రిబ్యునల్‌లో వస్తుందని శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారికి చెప్పి పంపించారు. కాని అది నెగ్లెక్ట్ కాబడింది. నేను తప్పులు పట్టడం లేదు. చరిత్రలో ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తున్నారు. కాని, రాయలసీమ ప్రజలకు అన్యాయం జరిగింది. రాయలసీమ ప్రజలు నష్టపోయారు. మీరు ఇప్పటికైనా తక్కువ ఖర్చుతో ఈ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి, ఆయకట్టు అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలి. Parallel canal పైన డిపెండ్ కాకండి. మేము ఆచరణలోకి తీసుకుంటామని మంత్రి గారు చెప్పారు. ఇంతవరకు సక్సీడ్ కాలేదు. నేను కర్ణాటక ఎం.పిలు,ఎం .ఎల్.ఎలతో మాట్లాడాను. కానీ,అది సెన్సెటీవ్ చేసేశారు. మేము ప్రయత్నము చేశాం . కాంగ్రెస్ పార్టీ రెండు రాష్ట్రాల్లో,కేంద్రంలోను అధికారంలో వున్నా చేయలేకపోయింది. కనుక దాని మీద నమ్మకం వుంచి,

రాయలసీమకి  అన్యాయం చేయకండి.  కాబట్టి సతీష్ చెప్పినట్టు వున్న హెచ్.ఆర్.సి ని వైడన్ చేయండి.  మాకు ఈ రెండు ప్రాజెక్టులకు వాటర్ అల్లోకేషన్ ఇవ్వండి.  మీరు చాలా తక్కువ డబ్బు ఇరిగేషన్‌లో ఇచ్చారు.   ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు లేవు కనుక ఇరిగేషన్ చాలా  ముఖ్యమైనది. మీకు రెవెన్యూ రావాలంటే ఇరిగేషన్ సెక్టారు అభివృద్ధి చేయాలి.  కాని, దానికి ప్రపోర్షనేట్‌గా అల్లోకేషన్ లేదు.  మీరు తక్కువ డబ్బు ఖర్చు పెట్టి ఏ ప్రాజెక్టులైతే పూర్తి చేయాలనుకున్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయండి.  మొత్తం ఎస్టిమేట్స్ ఎంక్వయిరీకి ఆర్డరు చేయండి.  కానీ మీరు చేయలేరు.  మనందరి కన్నా వాళ్ల స్ట్రాంగు కాబట్టి మిమ్మల్ని ప్రాజెక్టులు పూర్తి చేయనివ్వకుండా అడ్డుపడతారు.  ఎన్నికలలో సుమారు 60,70 లక్షలకు పైగా ఖర్చు పెట్టారు. మీరు, మేము వారి దృష్టిలో సరిపోము.  మీకు కన్విక్షన్ వుంటే వారందరిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, మంచి కాంట్రాక్టర్లకు ప్రాజెక్టు పనులు అప్పగించి త్వరగా పూర్తి చేసి రాయలసీమను ఆదుకోండి.

శ్రీ పి.జె. చంద్రశేఖర్‌రావుః అధ్యక్షా,  సి. రామచంద్రయ్య గారు చెప్పినట్లు ఒక మంచి సువర్ణ అవకాశం గత ప్రభుత్వానికి వచ్చింది.  బచావత్ ట్రిబ్యునల్ 1972, 1976 సంవత్సరాలలో ప్రారంభమయింది.  2000 సంవత్సరానికి అది పూర్తయిన తరువాత కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వానికి చెబితే 2000–03 వరకు  చర్చలు జరిపి 2004 లో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వేయడం జరిగింది.  బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు పది సంవత్సరాలు ఒక మంచి సువర్ణ అవకాశం గత ప్రభుత్వానికి రాయలసీమ కరువు పీడిత ప్రాంతాలైన హెచ్.ఎన్.ఎస్‌కి, గాలేరు– నగరికి, వెలుగొండ కరువు పీడిత ప్రాంతాలకు నికర జలాలు కావాలని గట్టిగా వాదించి, ఒప్పించి,  అదే విధంగా తుంగభద్ర నదికి కూడా అల్లోకేషన్ పెంచాలని వాదనలు వినిపించే అవకాశం వుంది. సరైన వాదనలు వినిపించలేక నారీమణ్ లాంటి మహామహుడు పక్క రాష్ట్రాల్లో వినిపిస్తుంటే,  ఇక్కడ తీసేసిన వ్యక్తుల్ని కీలక స్థానాల్లో పెట్టడం వలన, వాళ్ల వాదనలో పస లేకపోవడం వలన ట్రిబ్యునల్ ముందు ఆల్మట్టి ఎత్తు 18 అడుగులు పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం హక్కు సాదించింది.  ఈ విషయం మీద శాసనసభ సభ్యుడిగా సుప్రీంకోర్టులో SLP  కూడా వేశాను. ఆ 18 అడుగులు ఎత్తు పెరిగితే ఈ రోజు మనకు వచ్చే 200 టి.ఎం .సి లు కూడా మనకు నవంబరు,డిసెంబరులలో శ్రీశైలంలోకి నీళ్లు వస్తాయి. ఈ విషయం మీద సుప్రీంకోర్టులో కూడా ఆర్గ్యుమెంట్స్ జరిగాయి.  మహారాష్ట్ర ప్రభుత్వం మాకు వెంటనే గెజిట్ చేయండి, మేము బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ని అమలు చేయాలని పట్టుపడితే మళ్లీ నాలుగు వారాల సమయం తెలంగాణ ప్రభుత్వం కోరింది.  మనం అన్ని ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని SLP వేశాము.  దీని మీద చర్చలు జరుగుతున్నాయి.  నాలుగువారాల తరువాత SLP మరియు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మీద సుప్రీంకోర్టు తీర్పు వెలువడనుంది.  బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కూడా నాలుగు రాష్ట్రాల్లో  ఏవిధంగా అల్లోకేషన్ చేయాలని కేవలం ఇది ఆంధ్ర, తెలంగాణకు సంబంధించిన విషయం కాకుండా నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన విషయం కనుక అందరి వాదనలు, అభిప్రాయాలను సేకరిస్తుంది.  గౌరవ సభ్యులు రామచంద్రయ్య గారు రాజ్యసభ నుంచి వచ్చారు, వారికి అన్ని విషయాలు తెలుసినప్పటికి,  ప్రాజెక్టు అల్లొకేషన్లు ఇవ్వమనడం బాగోలేదు.

శ్రీ సి.రామచంద్రయ్యః  మీకు పోలవరం వల్ల 45 టి.ఎం.సిల నీరు వరంగా వస్తుంది, దానిలో  25 టి.ఎం.సిల నీరు మాత్రమే అడుగుతున్నాము.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావుః సుప్రీంకోర్టులో, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు ఈ విషయం పై నాలుగురాష్ట్రాలకు సంబంధించి చర్చలు జరుగుతుంటే గౌరవ సభ్యులు ఇలా మాట్లాడకూడదని తెలుపుతున్నాను. సుప్రీంకోర్టు తీర్పు వెలువడేవరకు ఆగాలని మనవి చేస్తున్నాను. కానీ, ఈ గుత్తేదార్లకు ప్రభుత్వం కానీ, మేము కానీ భయపడటం జరుగదు. రాయలసీమ, ఉత్తరాంధ్ర కరువుపీడిత ప్రాంతాలు, ప్రకాశం వెలుగొండ వెనుకబడిన ప్రాంతం బాధలు, వెనుకబాటు తనం మాప్రభుత్వానికి తెలుసు. స్వయంగా నేను కూడా ఆ ప్రాంత రైతుగా 15 సంవత్సరాలు శాసనసభ్యుడిగా మెట్ట ప్రాంతంలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు పడే బాధలు వాళ్ల కళ్లలో కష్టాలు, కన్నీళ్లు, రక్తం కూడా చూశాను. ఆ ప్రాంతాల్లో గొంతెండిపోతున్న రైతుల బాధలు, కష్టాలు కూడా చూశాను. నేను సిద్దాపురం వెళ్లినపుడు అక్కడ మొక్కజొన్న తోట నాలుగు రోజుల క్రితమే ఎండిపోయిందని చెప్పారు. నేను వెళ్లాకేమో పెద్ద వర్షం పడింది. ఒక 20 కోట్లు ఖర్చుపెడితే లిఫ్టు అయిపోయి వుండేది.

ఉ.11.00

గౌరవసభ్యులు శ్రీ సి.రామచంద్రయ్యగారు చెప్పిన వాదనలన్నీ కూడా కావేరీ వాటర్ ట్రిబ్యునల్‌లో మరియు సుప్రీంకోర్టులో సమర్థులైన లాయర్లను నియమించి వినిపిస్తున్నాము. తప్పకుండా నీటి కేటాయింపుల్లోనూ, డ్రిప్ అండ్ స్ప్రింకిల్ ఇరిగేషన్‌ను పెద్దఎత్తున ప్రోత్సహించడంలోనూ, హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి మరియు వెలుగొండ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం, పెండింగ్‌లో ఉన్న కాలువలు, చెరువులు, ప్రాజెక్టుల వద్దకు మేము స్వయంగా వెళ్లి ప్రత్యేకమైన శ్రద్ధ వహించి గుత్తేదారుల ఆటలు కట్టిస్తాము. తప్పకుండా ఈ పనులన్నీ కూడా పూర్తయ్యే విధంగా అన్ని రకాల చర్యలూ తీసుకుంటామని తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను.

డా.ఎం. గేయానంద్: అధ్యక్షా, గాలేరు నగరి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో చెప్పమనండి సార్. దాని కింద ఉన్న గండికోట ప్రాజెక్టు పూర్తయి ఇప్పటికే మూడు సంవత్సరాలయింది. గాలేరు నగరి ప్రాజెక్టు పనులు పూర్తయితే అక్కడకి నీరు వస్తుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ఈ సంవత్సరం హంద్రీనీవా ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తిచేయాలని ఒక నిర్ణయం తీసుకున్నాము. రూ. 8,300 కోట్లు నేడు ఇరిగేషన్ శాఖకు బడ్జెట్‌ను కేటాయిస్తే, రూ. 4,600 కోట్లు వడ్డీలకే పోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర నిధులు కూడా ఎ.ఐ.బి.పి. ద్వారా పెద్ద ఎత్తున నిధులను తేవాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగారితో మన ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. తప్పకుండా నిధుల కేటాయింపును పెంచి ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాము.

శ్రీ ఎం.సుధాకర్ బాబు: అధ్యక్షా, మంత్రిగారు చాలా బాగా చెప్పారు. కానీ, బడ్జెట్‌లో నిధులే కేటాయించకుండా ఒట్టి మాటలతో రాయలసీమను రతనాలసీమను చేస్తాను, ఉత్తరాంధ్ర దాహార్తిని తీరుస్తానని అంటే ఎలా సర్?

MR.CHAIRMAN: That is not the general discussion. What is the experience you have gained? I am not contradicting what you have said. If there is anything, you come with a motion. ప్రశ్నోత్తరాల సమయంలో “నిధులను సరిగా కేటాయించలేదు, ఈ గణాంకాలు తప్పు చెప్పారు” అనే విషయాల గురించి మాట్లాడండి. You have got your own course of coming up with a Motion. In question hour, let us not go into that and waste the time. You raise that in a separate motion. సబ్జెక్టుపైన ఏదైనా different గా మాట్లాడదలచుకుంటే మాట్లాడండి. ఆ తర్వాత appropriation bill కూడా వస్తుంది. You question it during the discussion on Appropriation Bill. You have to gain more experience, not emotion.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, తేది. 01.09.2014 నాటికి శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 885 అడుగులకు 215.80 టి.ఎమ్.సి.ల నీటిసామర్థ్యం ఉంది. అదే విధంగా, జి.ఎన్.ఎస్.ఎస్. ప్యాకేజి పనులు పురోగతిలో ఉన్నందున ఆ ప్రాజెక్టుకు నీటి సరఫరా చేయలేదు. తెలుగుగంగ ప్రాజెక్టుకు కూడా తేది. 05.08.2014 నుంచి నీటిని సరఫరా చేయడమవుతుంది. చెన్నైకు నీటి సరఫరా కోసం మరియు ఏవైతే చెరువులు మార్గమధ్యంలో.....

శ్రీ సి. రామచంద్రయ్య: (మైకు లేకుండా) మద్రాసు సిటీ వరకూ ఇస్తున్నారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, ఎందుకంటే, according to rules నేను మాట్లాడాలి. అదే విధంగా, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా తేది. 09.08.2014 నుంచి తాగునీటి సరఫరా కూడా చేయడమవుతుంది.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Sir, in my Question, I have asked, whether Government has issued any guidelines? ఈ గైడ్‌లైన్ల కోసం మంత్రిగారు చెప్పవలసిందిగా తమరిద్వారా నేను కోరుతున్నాను.

MR. CHAIRMAN: Why don’t you come in some other form?

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Sir, it is a part of the question. The 3rd supplementary which I have asked in that question is, "whether any guidelines are issued by the Government in this regard?"

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, రాయలసీమలో ఉన్న చిత్తూరు, అనంతపురం, కడప మరియు కర్నూలు జిల్లాలవారు చెరువులకు మరియు మార్గమధ్యంలో కూడా మంచినీరు అడుగుతూ ఉన్నారు. అక్కడ ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆ నీటిని ఏ విధంగా తీసుకెళ్లాలో ఆ విధంగా గైడ్‌లైన్లను సంబంధిత అధికారులకు ఇచ్చాము. సాగునీరు మరియు తాగునీటి సరఫరా జరుగుతోంది.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ప్రస్తుతం అసెంబ్లీలో department-wise discussions లేవు. ఇరిగేషన్ చాలా ముఖ్యమైన అంశం. In the year, 1985-89, 40 percent of the time of the Assembly utilized for irrigation.

మిస్టర్ ఛైర్మన్: అందువల్లనే నేడు అరగంటకు పైగా చర్చ దానిపైననే జరిగింది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, 2014, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం క్రిష్ణానదీ నిర్వహణ మండలి ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రాజెక్టుల్లో నీటిని తీసుకోవడానికి మార్గదర్శకాలను జారీచేస్తోంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ ముఖ్యకార్యదర్శులు కూడా మూడు ప్రాంతాల అవసరాలను బట్టి నీటిని విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఏమిచేశారంటే, రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజనీర్స్-ఇన్-చీఫ్‌లు, రెండు రాష్ట్రాల ముఖ్యకార్యదర్శులు కలిసి సెంట్రల్ వాటర్ కమీషన్ ఛైర్మన్ అధ్యక్షతన ఎప్పటికప్పుడు సమీక్షించుకుని నీటిని విడుదల చేస్తారు. ఏదైనా సమస్య పరిష్కారం కానపుడు కేంద్ర జలవనరుల శాఖా మంత్రి ఎవరైతే ఉంటారో వారు ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండి సమీక్షించుకోవాలని పునర్విభజన చట్టంలో ఉంది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సంబంధిత మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ఎక్కడైతే సాగునీరు మరియు తాగునీరు అవసరాలు ఉన్నాయో ఆ విధంగా నీటిని పంపిస్తున్నాము.

## రాజోలిబండ మళ్లింపు పథకం

ప్రశ్న నెం.7497 (103)
శ్రీ పి.జె.చంద్రశేఖరరావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి, జల వనరులు నిర్వహణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కర్నాటక ప్రభుత్వం రాజోలిబండ మళ్లింపు పథకంలో డ్యాం ఎత్తును పెంచడానికి ప్రయత్నిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) డ్యాం ఎత్తును పెంచడంతో రాయలసీమకు లభించే నీరు 1500 క్యూసెక్కుల మేరకు తగ్గిపోతుందన్న విషయం కూడా వాస్తమేనా?
ఇ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి, జల వనరుల నిర్వహణాశాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు):

అ) అవునండీ.
ఆ) అవునండీ. నీటిని తీసుకోవడాన్ని తగ్గించడమవుతుంది.
ఇ) మన ప్రభుత్వం జోక్యంతో ప్రస్తుతం పనిని నిలిపివేయడమయింది. పని ప్రదేశంలో నిరంతర నిఘాను ఉంచడమయింది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, రాజోలిబండ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక అవగాహనకు వచ్చి కర్నాటక రాష్ట్ర ప్రభుత్వంతో వ్యవహరించి ఆ ప్రాజెక్టు ఎత్తును పెంచడానికి అన్ని పద్ధతుల్లో సంప్రదింపులద్వారా, న్యాయపరంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేస్తుందో చెప్పవలసిందిగా తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: (రాజోలిబండ పనులకు సంబంధించిన ఛాయాచిత్రాన్ని సభకు చూపిస్తూ) అధ్యక్షా, రాజోలిబండకు సంబంధించిన పనులు దాదాపు 15 సెంటీమీటర్లు పెంచే విధంగా, రాడ్ బెండింగ్ 15 సెంటీమీటర్లు ఈ విధంగా చేసి ఒక కాంక్రీట్ జాకెటింగ్ చేసి ఆ ఏజెన్సీలు దాని ఎత్తును పెంచే పరిస్థితి చేయడంవల్ల కె.సి.కెనాల్ ద్వారా కర్నూలు, కడప జిల్లాలకు సుమారు లక్షలాది ఎకరాల్లో సాగునీరు మరియు తాగునీరు కోసం ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది.

ఉ.11.10

మన ప్రభుత్వం నుండి ఆ ప్రభుత్వానికి లేఖను కూడా వ్రాశాము. ఆ ప్రభుత్వంతో చర్చించి ఈ పనులలో జరిగిన లోపాన్ని నష్టాన్ని తెలియచేస్తాము.

## బెల్టు షాపులు

ప్రశ్న నెం. 7271(104)
శ్రీ బి. చంగల్ రాయుడు,ఎమ్.ఎల్.సి.

గౌరవనీయులైన వెనుకబడిన తరగుతుల సంక్షేమం, ఆబ్కారీ, మద్యపాన నిషేధం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆబ్కారీ పాలసీ/చట్టం లోని బెల్టు షాపుల కోసం గల నిబంధనల వివరాలు ఏమిటి?
ఆ) ఆ) రాష్ట్రంలో బెల్టు షాపులను మూసివేసేందుకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా?
ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆబ్కారీ, మద్యపాన నిషేధం శాఖ మంత్రి గారు (శ్రీ కొల్లు రవీంద్ర ):

అ ) 1) ఆబ్కారీ పాలసీ/చట్టం లోని బెల్టు షాపుల కోసం ఎటువంటి నిబంధన లేదు.
2) 1968, ఆంధ్రప్రదేశ్ ఆబ్కరీ చట్టంలోని 15వ విభాగం, లైసెన్స్ లేకుండా ఉత్పాదన పన్ను విధింపు వస్తువుల విక్రయాన్ని లేదా కొనుగోలును నిషేధిస్తుంది.
3) అనధికారికంగా లైసెన్సు లేకుండా ఐఎంఎల్ మరియు బీరును విక్రయిస్తున్న అవుట్‌లెట్‌లను సాధారణంగా బెల్టు షాపులు అంటారు.

ఆ ) అవునండీ, అనధికార అవుట్‌లెట్‌లను (బెల్టు షాపులు) తొలగించేందుకు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది.

ఈ) 19-06-2014 తేదీ గల రెవెన్యూ (ఆబ్కారీ.II) శాఖ ప్రభుత్వ మెమో నెం.19485 ద్వారా బెల్టు షాపుల తొలగింపు కోసం ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది.

08-06-2014 తేదీ గల రెవెన్యూ (ఆబ్కారీ.II) శాఖ జి.ఓఎం .ఎస్. నెం 263 జారీ చేసిన మీదట, అమలు అంశాన్ని గణనీయంగా పెంచడమయింది 09-06-2014 నుండి 22-08-2014 మధ్య కాలంలో అనధికార అవుట్‌లెట్ల (బెల్టు షాపులు) పై 2300 కేసులను నమోదు చేసి, 2197 మంది వ్యక్తులను అరెస్టు చేసి, 8291.23 లీటర్ల ఐఎం ఎల్ మరియు 2009.96 లీటర్ల బీరును స్వాధీనం చేసుకోవడమయింది.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, మంత్రిగారు చాలా విపులంగా సమాధానం ఇచ్చినందుకు ధన్యవాదాలు. "There is no provision for belt shops in the Excise Policy or Act" అన్నారు. లేని దానికి ముఖ్యమంత్రిగారు రద్దు కొరకు ఆ రోజు సంతకం పెట్టారు. ఉంటే రద్దు చేస్తే పరవాలేదు కానీ.. అధ్యక్షా, ఇది సభ దృష్టికి రావాలనే చెపుతున్నాను. ఆ రోజు మా సభ్యులు శ్రీ సతీష్ రెడ్డి గారు, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, మంత్రి శ్రీమతి కిమిడి మృణాళిని గారు ఈ విషయమై చాలా బాధపడ్డారు. వారు ఇచ్చిన ప్రాంప్టింగ్‌తోనే నేను ఈ ప్రశ్న వేయడం జరిగింది. There is no provision for Belt Shops in the Act. లేని దానికి మీ సంతకం అవసరం లేదు అన్న దానికి దాదాపు 15 నిముషాలు మాట్లాడారు. దీనిపైన ఇప్పటికైనా వివరణ ఇచ్చినందుకు సంతోషం. ఎక్సైజ్ చట్టంలో ప్రొవిజన్ లేదు, లేదు లేదని ఖండించినందుకు మీకు ధన్యవాదాలు. దానికి సంతకం అవసరం లేదు, లేదు అని నేను చెప్పినదాన్ని బలపరుచుకుంటున్నాను. అధ్యక్షా, బెల్టు షాపులపైన ఇంతకు ముందున్న ప్రభుత్వంలో ఎన్ని కేసులు నమోదయ్యాయి, ప్రస్తుత ప్రభుత్వంలో ఎన్ని కేసులు నమోదయ్యానే చిన్న ప్రశ్నకు సమాధానం చెపితే సరిపోతుంది.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, గతంలో రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 2005-06లో వేలం పాట విధానంలో బెల్టు షాపులను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమయంలో పాత విధానం కన్నా వేలం పాట ద్వారా ఫీజులు ఇష్టారాజ్యంగా 2008-10 రెండు సంవత్సరాల కాలంలో 80 శాతం వరకు పెరిగింది. 2010–12లో 120 శాతం పెరిగింది. దాచేపల్లిలో వేలం పాటం నిర్వహించినప్పుడు ఏ4 షాపుకి రూ.5 కోట్లకి వెళ్లింది. ఈ సందర్భంలో వీరందరూ ఎక్కడికక్కడ వేలం పెట్టడం, షాపులను ఏర్పాటు చేయడం జరిగింది, వాటినే ముద్దుగా బెల్టు షాపులని పిలవడం జరిగింది. దాని వల్ల గ్రామాల్లో విచ్చవిడిగా మద్యం దొరకడం వల్ల శాంతిభద్రతలు క్షీణించి మహిళలపై దౌర్జన్యాలు పెరిగిపోయిన పరిస్థితుల్లో, ముఖ్యమంత్రిగారి పాదయాత్ర సందర్భంగా మహిళలందరూ ఈ విషయం చెప్పిన తరువాత ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత మూడవ సంతకాన్ని బెల్టుషాపుల రద్దుపై పెట్టడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో పూర్తి స్థాయిలో రద్దు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రసుత్తం స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌లు 29, స్టేట్ టాస్క్‌ఫోర్స్‌లు 5 టీములు నడుస్తున్నాయి. జెట్ పోస్టులు 39, మొబైల్ పార్టీలు 30 పనిచేస్తున్నాయి. ఇవి కాకుండా బెల్టుషాపులకు సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటూ, షోకాజ్ నోటీసులివ్వడం జరుగుతోంది, అలాగే కొనుగోలు దారులకు కూడా షోకాజ్ నోటీసులివ్వడం జరుగుతోంది. ప్రభుత్వం బెల్టుషాపులను పూర్తిస్థాయిలో అరికట్టి, ఆదాయమే ప్రధాన వనరుగా చూసుకోకుండా ప్రజల సంక్షేమాన్ని చూస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

## పరిశ్రమల్లో ఒప్పంద కూలీలు

ప్రశ్న నెం.7315 (105)
శ్రీమతి టి. రత్నాబాయి, ఎంఎల్‌సి

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మన రాష్ట్రంలో ప్రభుత్వ రంగాలతో పాటు ప్రయివేటు రంగంలోని అనేక పరిశ్రమలలో నియమితులైన కాంట్రాక్టు కార్మికుల సంఖ్య ఎంత?

ఆ) ధర పెరుగుదలతో పోల్చినట్లయితే కాంట్రాక్టు కార్మికులు, రోజువారీ కార్మికులు వారి యొక్క జీవనోపాధికి సంబంధించి అత్యల్ప వేతనాలను పొందుతున్నారని ప్రభుత్వానికి తెలుసా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి గారు (శ్రీ అచ్చెన్నాయుడు )

అ) 2,71,638

ఆ ) అవునండీ.

ఇ) 1. కాంట్రాక్టు కార్మికులకు మార్పు చెందే కరువు బత్యంతో పాటు వేతనాలను సవరిస్తూ 17-03-2012 తేదీగల కార్మిక, ఉపాధికల్పన శిక్షణ (కార్మిక.II) శాఖ జి.ఓ.ఎం.ఎస్ నెం . 11లో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది ఎప్రిల్ 1వ తేదీ మరియు అక్టోబరు 1వ తేదీ నుండి అమలులోకి వచ్చే విధంగా ప్రతి ఆరు నెలలకు మార్పు చెందే కరువు భత్యాన్ని సవరించడమయింది.

2. ప్రకటించిన వేతనాల కన్నా తక్కువ వేతనాల చెల్లింపును గమనించినపుడు, కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన వేతనాల చెల్లింపు చట్టం మరియు కనీస వేతనాల చట్టం క్రింద అధికార సంస్థ సమక్షంలో ఇన్ స్పెక్టర్లు క్లెయింలను దాఖలు చేసారు.

శ్రీమతి టి. రత్నాబాయి (నామినేటెడ్) : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలకు సంబంధించి, ఇతర ప్రాంతాలకు సంబంధించి చాలా చోట్ల కనీస వేతనాలు ఇవ్వడం లేదు. ముఖ్యంగా మేము ఎయిర్‌పోర్టులకు, ఇతర ప్రదేశాలకు వెళ్లినప్పుడు చాలా మంది కార్మికులు మాకు కనీస వేతనాలు దక్కడంలేదని. ప్రభుత్వం చెపుతున్నా, అది మా చేతికి అందడం లేదని చెపుతున్నారు. ఈ విషయమై ఆన్‌లైన్ ద్వారా చెల్లించే ఆలోచనేమైనా ప్రభుత్వానికి ఉందా? లేకపోతే మీరు ఏ విధంగా వీరికి న్యాయం చేస్తారు? రెండవదిగా, ఇన్‌స్పెక్టర్లు ఎన్ని క్లెయిములు చేశారు, ఏ ఏ కార్మికులకు చేశారనే వివరాలు తెలిపాలి. భవన నిర్మాణ కార్మికులకు మీరు ఒక డ్రైవ్ పెట్టి చేయాల్సిన అవసరం ఉంది. కార్మికులను రిజిస్ట్రేషన్ చేయించుకోమన్నారు కానీ, అలా ఎక్కడా జరగడం లేదు.

శ్రీ కె. అచ్చెన్నాయుడు : అధ్యక్షా, 13 జిల్లాల్లోని భవన నిర్మాణ కార్మికుల సంఖ్య మొత్తం మాకున్న గణాంకాలను బట్టి 5 లక్షలు పైబడి ఉన్నారు. అయితే రిజిస్టరు కాంట్రాక్టు దగ్గర రిజిస్టరు అయిన వారి సంఖ్యను బట్టి 2.17 లక్షల మంది ఉన్నారు. అయితే రిజిస్ట్రేషన్ చేసుకోడానికి రుసుము రూ.1400 ఉండడం వల్ల కార్మికులు ఇంత డబ్బు కట్టడానికి ఇబ్బంది పడుతున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది. కాబట్టి రూ.1400 ను రూ.500 లకు తగ్గిస్తే ప్రతి ఒక్క కార్మికుడు రిజిస్ట్రేషన్ పొందడానికి అనుకూలంగా ఉంటుందని, దీన్ని రూ.500 లకు తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. 2013-14లో 65 వేతన క్లెయిములు మా దగ్గరికి వచ్చాయి. వాటన్నిటినీ డిస్‌పోజ్ చేసి ఇంతవరకు 342 మంది కార్మికులకు రూ.20,58,283.00 లను చెల్లించామని ఈ సందర్భంగా

సభ్యులకు తెలియజేస్తున్నాను. నేను చాలా ప్రాంతాలకు వెళ్లినప్పుడు, చాలా మంది కార్మికులు మాకు కనీస వేతనం అందడం లేదని నా దృష్టికి తెచ్చారు. అందుకే మేము జిల్లాల వారిగా ఇటువంటి సమస్యలెక్కడ ఉన్నాయో తెలుసుకొని మా జెసిఆర్స్‌కు గాని, డిసిఆర్స్‌కు గానీ చెప్పి తప్పనిసరిగా వేతన చట్టాన్ని సవరణ చేసైనా, కార్మికుడికి కనీస వేతనం అందించడమే నా ప్రధాన కర్తవ్యం. అది తప్పనిసరిగా చేస్తానని సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒక వేళ ఏదైనా సంస్థలో వేతనాలు సరిగా ఇవ్వడంలేదని తెలిసినా సరే నా దృష్టిలో పెట్టండి. వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరించడానికి నేను ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను.

శ్రీమతి టి. రత్నాబాయి : అధ్యక్షా, ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరిగితేనే తప్ప అవి వారి దక్కవు. ఎందుకంటే వారు కాంట్రాక్టర్లను అడుగుతుంటే చాలా ఇబ్బందులు పెడుతున్నారని చాలా మంది కార్మికులు చెపుతున్నారు. ఆలిండియా లేబర్ కమిటీ సభ్యునిగా నేను ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లినప్పుడు చాలా మంది చెప్పడం జరిగింది. దయచేసి ఆ రకంగా అయితేనే వారికి న్యాయం జరుగుతుంది తప్ప మరొక విధంగా జరగదని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ 11.20

శ్రీ కె.అచ్చెన్నాయుడు : ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అన్నింటినీ ఆన్‌లైన్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. ప్రభుత్వం నుంచి కానీ, ప్రైవేటు రంగం నుంచి కానీ అందినటువంటి ప్రతీ విషయాన్ని కూడా ఆన్‌లైన్‌లో ఉంచే విధంగాను, అదే విధంగా మా కార్మికశాఖ కూడా వేతనాలు ఆన్‌లైన్‌లో ఇవ్వడానికి ఇప్పటికే మేము కమీషనర్‌గారికి ఆదేశాలిచ్చాము. ఆ కార్యక్రమం కూడా జరగుతుందని తెలియజేస్తున్నాను.

## ఆర్ పి హెచ్ కార్యక్రమము

ప్రశ్న నెం. 7332 (107)
శ్రీ బి.చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి & గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సిమెంటు, ఇసుక ధరలు పెరిగిన దృష్ట్యా ఆర్‌పిహెచ్ పథకం క్రింద ఒక గృహం యొక్క యూనిట్ వ్యయాన్ని పెంచడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా?
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని):

అ) అవునండీ.
ఆ) పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, నిరుపేదలైన ఎస్.సి, ఎస్.టిలకు రు.1.50 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం చేస్తామని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఆ పదాన్ని కూడా ఇక్కడ ఈ సమాధానంలో చేర్చి హామీ ఇచ్చి ఉంటే బాగుండేది. 26.3.2014 నుంచి 24.5.2014 వరకు దాదాపు రు.195 కోట్ల వరకు లబ్ధిదారులకు బాకీలున్నాయి. మే 26వ తేదీన మనకు, ఉద్యోగస్థులకు జీతాలు వచ్చేశాయి. అయితే గృహనిర్మాణసంస్థవారు సమైక్య రాష్ట్రంలో క్లెయిమ్ చేయాల్సిన డబ్బును క్లెయిం చేయకపోవడంవల్ల సుమారు రు.200 కోట్ల రూపాయల అదనపు భారం ఈ రాష్ట్ర ఖజానా మీద పడింది. ఆ పేమెంట్స్‌ను నిర్లక్ష్యం చేసినవారిమీద మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

మంత్రిగారికి మళ్ళీ ఒకసారి గుర్తుచేస్తున్నాను. 26.3.2014 నుంచి 24.5.2014 వరకు సమైక్య రాష్ట్ర బడ్జెట్. సమైక్య రాష్ట్రంలో క్లెయిమ్స్ ఉన్నాయి. 26, 27వ తేదీలలో ఉద్యోగస్థులకు ప్రజా ప్రతినిధులకు వేతనాలొచ్చాయి. అయినా కూడా సమైక్య రాష్ట్రంలో దానిని క్లెయిం చేయకపోవడంవల్ల ఇప్పుడు మన రాష్ట్రం మీద సుమారు రు.200 కోట్లు అదనపు భారం పడింది. అంటే M-book సబ్మిట్ చేసినాకూడా, గృహనిర్మాణశాఖ ద్వారా మన దగ్గరకు ఆన్‌లైన్‌లో వచ్చినా కూడా పేమెంట్ జరగలేదు. నిర్లక్ష్యం వహించినటువంటి ఆ అధికార యంత్రాంగం మీద, మన రాష్ట్ర ఖజానాకు రు.200 కోట్లు గండి వేసినటువంటి ఆ మహోన్నతులమీద ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, 26.3.2014 నుంచి 24.5.2014 వరకు రు.195.30 కోట్లు పెండింగ్ బిల్స్ ఉన్నాయి. అయితే రాష్ట్రంలో ఈ గృహనిర్మాణ పథకం మీద అనేకమైనటువంటి ఆరోపణలున్న దృష్ట్యా ఈ పేమెంట్స్ అన్నీ కూడా ఇన్ డీటైల్డ్‌గా ఆధార్ సీడింగ్, జియో ట్యాగింగ్ జరిపి పూర్తి చేసిన తరువాత ఈ బిల్స్ అన్నీ పేమెంట్ చేయాలనే విధానంలో ప్రభుత్వం ఆలోచిస్తోంది. అందుకని డిసెంబర్ 31, 2014 నాటికి జియోట్యాగింగ్ కార్యక్రమాన్ని పూర్తిచేసి, గృహనిర్మాణ సంస్థ మీద ఉన్న ఆరోపణలకు సంబంధించిన అవకతవకలను బయటకి తీసుకువచ్చి నిజమైన లబ్ధిదారులకు ఈ బిల్స్ పేమెంట్ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR CHAIRMAN : Question No. 7393 (108) is postponed at the request of the Member.

## అన్ని జిల్లాల్లో చేనేతపార్కుల ఏర్పాటు

ప్రశ్న నెం. 7395 (109)
డా. ఎం.గేయానంద్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రతి జిల్లాలో ఒక చేనేత పార్కును ఏర్పాటు చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

అ) లేవండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డాక్టర్ ఎం.గేయానంద్ : సార్, అయామ్ వెరీ సారీ. మా అనంతపురంలోని ధర్మవరంలో ఈ ఆరు, ఏడు నెలల కాలంలో సుమారు 30 మంది చేనేత కార్మికుల వరకు ఆత్మహత్యలు చేసుకున్నారు. చేనేత సంక్షేమం గురించి ప్రభుత్వం నిజంగా ఆలోచిస్తున్నదా? లేదా? తెలుగుదేశంపార్టీవారి మేనిఫెస్టోలో చేనేతవర్గాలకు సంబంధించి 25 రకాల హామీలిచ్చారు. "జిల్లాకు ఒక చేనేతపార్కును ఏర్పాటుచేసి కార్మికులకు శిక్షణ అవకాశాలు కల్పిస్తాము" అనేది వాళ్ళిచ్చిన హామీల్లో ఒక హామీ. చేనేత పార్కుల ప్రతిపాదన ఉందా లేదా? ఈ హామీల గురించి ఆలోచించట్లేదా? ఆలోచిస్తుంటే ఆ ప్రతిపాదన ఉన్నట్లే కదా? చేనేత రుణమాఫీ అనేది ఒక ప్రధానమైన, కీలకమైన అంశంగా చెప్పారు. బడ్జెట్‌లో చేనేత రుణమాఫీకి కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించారు. అనంతపురంలో వ్యవసాయం తరువాత ముఖ్యమైన ఉపాధి కల్పించే రంగం చేనేత రంగం. ధర్మవరం ప్రాంతంలో నేస్తున్న పట్టుచీరల మీద ఇంకొంచెం ప్రావీణ్యత సంపాదించుకొని, జీవనోపాధి పెరగడానికి వేసిన ప్రశ్న సార్ ఇది. లేదంటే ఎలా? సమాధానం చెప్పాలి కదా?

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, అన్ని జిల్లాలలో చేనేత పార్కులు ఏర్పాటు చేయడం లాభదాయకం కాదు. ఆయా ప్రదేశాలలో సామర్థ్యాన్ని బట్టి చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. చేనేత క్లస్టర్లు పాతవి 32 వరకు ఉన్నాయి. అవికాకుండా అదనంగా 11 చేనేత క్లస్టర్లను ప్రారంభించడం జరుగుతుంది. వాటితోపాటు చీరాలలో రెండు పెద్ద క్లస్టర్లను, ప్రకాశం, గుంటూరు కలిపి ఒక మెగా క్లస్టర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. చేనేత కార్మికులు, చేనేత వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రిగారు మేనిఫెస్టోలో చెప్పింది ఏదైతే ఉందో దానిని ఖచ్చితంగా అమలుచేస్తారు. ఈరోజు రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారు. రు.500 కోట్ల చేనేత రుణాలకు సంబంధించి కానీ, మిగతా వర్గాలకు చెందిన రుణాల మాఫీ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం జరుగుతుంది. చేనేత కార్మికుల కోసం ఉన్న అవకాశాలన్నింటినీ తప్పకుండా చేస్తామనీ, ఎక్కడా ఒక్క చేనేత కార్మికుడు కూడా ఆత్మహత్య చేసుకోకుండా చూస్తామని తెలియజేస్తున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్ : సార్, ఇది ఊహించని సమాధానం. చేనేత పార్కులు ఏర్పాటు చేస్తారా? లేదా? అన్నది నా ప్రశ్న. అది లాభదాయకం కాదని మంత్రిగారు అంటున్నారు. ఎలా సార్? అనంతపురంలో చేనేత పార్కుయొక్క అవసరముంది. కేరళ రాష్ట్రంలో పెట్టినట్లు చేనేత సంక్షేమబోర్డు పెట్టండి. మీరిచ్చిన 25 రకాల హామీలను అమలుచేయడానికి ఈ చేనేత సంక్షేమబోర్డు ఉపయోగపడుతుంది. దయచేసి మానవత్వంతో ఆలోచించి చేయండి.

శ్రీ కొల్లు రవీంద్ర : గౌరవ సభ్యులిచ్చినటువంటి సూచనలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాము.

## బి.సి.లకు ప్రత్యేక బడ్జెట్

ప్రశ్న నెం. 7329 (110)
సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, శ్రీ పి.జె.చంద్రశేఖర రావు, డా. ఎం.గేయానంద్, ఎం.ఎల్.సిలు,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి? దానిని ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత, చేనేత & ఆబ్కారీ శాఖమంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

అ) గౌరవ ఆర్థికమంత్రిగారు 20-8-2014న సభా సమక్షంలో చేసిన బడ్జెట్ ప్రసంగంలో వెనుకబడిన తరగతుల కోసం ఉప ప్రణాళిక పరిశీలనలో ఉందని తెలియజేశారు. ఇంకా ఎటువంటి ప్రతిపాదనను రూపొందించలేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, బడ్జెట్ ప్రసంగంలో బి.సిల ఉపప్రణాళిక పరిశీలనలో ఉంది, ఇంకా ఎటువంటి ప్రతిపాదన రూపొందించలేదని చెప్పడం జరిగింది. అయితే మీరు ఎన్నికల మేనిఫెస్టోలో ఏం చెప్పారు? బి.సిల సంక్షేమం కోసం ప్రతీ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రణాళికా వ్యయంలో 25 శాతం నిధుల్ని బి.సి ఉప ప్రణాళిక కొరకు రూపొందిస్తామని మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : 5 సంవత్సరాలుంది సార్ మాకు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : మీరు మాట్లాడకండి మధ్యలో. మాకు సమయం లేదు. ప్రతీదానికి మీరు తయారైపోతున్నారు. ప్రతిదానికి మీరు తయారైపోతుంటే మీరే మాట్లాడుకోండి. 2014-15 బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయంలో రు.3130 కోట్లు మాత్రమే బి.సిల సంక్షేమం కోసం పెట్టడం జరిగింది.

ఉ. 11.30

అయితే తమ ద్వారా మంత్రివర్యులను కోరేదేమిటంటే మీ మానిఫెస్టోలో బి.సి ల సంక్షేమం కోసం ఏమి హామీ ఇచ్చారు? ప్రతీ సంవత్సరం కూడా 25 శాతం మీరు బడ్జెట్ లో పెడతామని చెప్పారు. ఈ రోజు మీరు భావించినట్లుగా బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయంలో 25 శాతం నిధులు సరిపోతాయా లేదా? దానికి మీద్వారా సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. అలాగే రూ. 10,000 కోట్లతో బి.సి.ల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ పెడతామని హామీ ఇచ్చారు. ఆ హామీలను నెరవేర్చాలనుకుంటే ఖచ్చితంగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో 9-10 వేల కోట్లు ఉంటే తప్ప అవి తీర్చే పరిస్థితి లేదు. అయితే మీ ద్వారా మేము కోరేదేమిటంటే బి.సి.ల సంక్షేమం కోసం పెద్దపీట వేశామని చెప్పిన మీరు మీ మానిఫెస్టోలోని మాటను నిలబెట్టుకుంటారా లేదా అని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పి. జె. చంద్రశేఖరరావు : అధ్యక్షా, బి.సి.ల వివిధ వృత్తులకు సంబధించినవి పదకొండు సంక్షేమ బోర్డులు ఉన్నాయి. ఈ బోర్డులను గత ప్రభుత్వం కూడా అక్కడ అంటిపెట్టేసింది. బోర్డులు కానిస్టిట్యూట్ చేయడం జరగలేదు. గత ప్రభుత్వం కేటాయించిన నిధులు కూడా వినియోగించబడలేదు. ఇప్పటి ప్రభుత్వం బడ్జెట్ లో ఎన్ని నిధులు కేటాయించిందనే విషయం ప్రక్కన పెడితే, అలా ఇచ్చిన నిధులను కూడా పదకొండు సంక్షేమ బోర్డులకు కేటాయించి, బోర్డుల ద్వారా వాటిని నిర్వహించేందుకు తక్షణమే ఏమి చర్యలు చేపడుతున్నారో గౌరవ మంత్రివర్యులు తెలియపరచవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎమ్. గేయానంద్ : అధ్యక్షా, బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తున్నారు కానీ వాటిని ఖర్చు పెట్టడం లేదు. క్రిందిస్థాయిలో ప్రధాన సమస్య ఏమి వస్తుందంటే బ్యాంకు లింకేజెస్ అడుగుతున్నారు. బ్యాంకు లింకేజస్ అడిగినప్పుడు వారు ష్యూరిటీ అడుగుతారు. కానీ ఆ ష్యూరిటీ వీళ్లు ఇవ్వలేరు. నిధులు ఖర్చు కావడం లేదు. నేను అడగదలచుకున్నది ఏమిటంటే ప్రభుత్వం చేతి వృత్తులవారికోసం ప్రత్యేకంగా ఒక బ్యాంకును రూ. 500 కోట్లతో ఏర్పాటు చేసి, బ్యాంకు లింకేజీ సమస్య లేకుండా, మిగతా డ్వాక్రా గ్రూప్స్ వాళ్లకు ఏవిధంగా లోన్లు ఇస్తున్నారో వీళ్లకు కూడా అదేవిధంగా చేయడానికి ప్రత్యేకంగా ఒక ప్రణాళికతో ముందుకు రావాలని వారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ప్రస్తుతం ప్రశ్న నెంబరు 110 on the basis of Special Budget జరుగుతున్నది. కానీ మీరు మరలా వెనక ప్రశ్నకు వెళ్లారు.

డా. ఎమ్. గేయానంద్ : నేను బడ్జెట్ గురించి కూడా మాట్లాడాలి సార్. రూ. 10,000 కోట్లు వారు ఇవ్వాలిసార్. ఇచ్చిన డబ్బులకైనా బ్యాంకు లింకేజీ లేకుండా చూడండి అని చెబుతున్నాను సార్.

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టర్ గారు మీరు కేవలం బి.సి.ల ప్రత్యేక బడ్జెట్ గురించే సమాధానం ఇవ్వండి. ఒకసారి దాని గురించి చర్చ జరిగింది కదా? ఈ ప్రశ్నలో మీపేరు ఉందని అడిగాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, ఎన్నికల మానిఫెస్టోలో ఏదైతే ప్రకటించామో అవన్నీ అమలు జరిగేలా చూస్తాము. అయితే ఈ ప్రభుత్వం ఏర్పడి కేవలం రెండు నెలల కాలమే అయ్యింది. ఇంకా చాలా కాలం ఉంది. త్వరలోనే పూర్తి స్థాయిలో ముఖ్యమంత్రిగారు దీని గురించి ఆలోచన చేస్తారు. తరువాత ఫెడరేషన్స్ గురించి కూడా అడిగారు. పది ఫెడరేషన్స్‌కి గత బడ్జెట్‌లో రూ.330కోట్లు ఇవ్వడం జరిగింది. కానీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టని పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 652 కోట్లు కేటాయించడం జరిగింది. తప్పకుండా ఫెడరేషన్స్‌ని ఏర్పాటు చేసి నిధులు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. జె. చంద్రశేఖరరావు : టైమ్ లిమిట్ చెప్పండి సార్.

శ్రీ కొల్లు రవీంద్ర : అతి త్వరలోనే అమలు పరుస్తాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : మీరు ఇచ్చిన హామీలో 50శాతం కూడా ఈ బడ్జెట్‌లో కేటాయించలేదు.

శ్రీ కొల్లు రవీంద్ర : సబ్ ప్లాన్ గురించి పూర్తి స్థాయిలో నివేదిక తయారు చేసుకోవలసి ఉంది. మీ అందరి సలహాలు తీసుకుంటాము, మీ సలహాలు తీసుకున్న తరువాతే మేము చేస్తాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : బడ్జెట్‌లో 25 శాతం అంటే ప్రణాళికా వ్యయంలో రూ. 6,600 కోట్లు కేటాయించాల్సి ఉంది. కానీ మీరు రూ. 3,130 కోట్ల నిధులు మాత్రమే కేటాయించారు. అంటే ఆ నిధులను ఏవిధంగా సర్దుబాటు చేయగలరు? బి.సి.ల సహకారంతోనే మీరు అధికారంలోకి వచ్చారు. ఆ విషయం మరచిపోవద్దు. ఈ బడ్జెట్ కేటాయింపులలో బి.సి లకు అన్యాయం జరిగింది.

శ్రీ కొల్లు రవీంద్ర : ఉమ్మడి రాష్ట్రంలో బి.సి.ల సంక్షేమం కోసం కేవలం రూ. 4.28 కోట్లు మాత్రమే కేటాయించారు. కానీ 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ కు రూ. 3,130 కోట్లు కేటాయించింది. తెలుగుదేశం ప్రభుత్వం బి.సి.ల పక్షాన ఎప్పుడూ నిలబడి ఉన్నది అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : గత బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయం మొత్తం 34 శాతం ఉంటే ఈ బడ్జెట్‌లో మొత్తం ప్రణాళికా వ్యయం కేవలం 23 శాతం చూపించారు. ఈ ప్రణాళికా వ్యయంలో 25 శాతం కేటాయిస్తామని కేవలం 12 శాతం మాత్రమే కేటాయించారు. బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయం తక్కువ పెట్టారు. ఆ తక్కువలోనే బి.సి లకు కేవలం 11 నుండి 12 శాతం మాత్రమే కేటాయించారు.

డా. ఎమ్. గేయానంద్ : అధ్యక్షా, బ్యాంకు లింకేజెస్ చాలా కీలకమైన అంశం. ఫెడరేషన్స్‌కి ఇచ్చే నిధులు ఖర్చు కావడం లేదు సార్. మినిస్టర్ గారు ఆ విషయం గురించి ప్రస్తావన చేయలేదు. దాని గురించి చెప్పమనండి సార్.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు ఈ రాష్ట్రంలో బి.సి.లు అన్ని రకాలుగా వెనకబడి ఉన్నారు. అటు రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ప్రతీ జవాబు పొలిటికల్ లైన్స్‌లో వెళుతోంది. గత ప్రభుత్వం అంటున్నారు. దండకం మార్చండి. ఆంజనేయ దండకం లాగా ప్రతీసారీ అదేమాట అంటున్నారు. బి.సి. ల గురించి అడిగాము, దానికి సమాధానం చెప్పండి.

(అంతరాయం)

శ్రీ కొల్లు రవీంద్ర ః  అధ్యక్షా, బి.సిలకు ముఖ్యమంత్రి గారు ఏదైతే ప్రకటించారో  వంద సీట్లు కేటాయిస్తామని చెప్పారు అదే విధంగా ఇచ్చారు.  బి.సిలు అంటేనే తెలుగుదేశం పార్టీ సార్.

శ్రీ ఎమ్. వి.ఎస్ శర్మ ః తెలుగుదేశం పార్టీలో బి.సి.లు ఉన్నారా లేదా అనేది ఇక్కడ ప్రశ్న కాదు సార్. అడిగిన దానికి చెప్పమనండి.

MR. CHARIAMAN:  Now, the House is adjourned for Tea Break for 15 minutes.

(Then, the House, adjourned for Tea Break at 11-38 a.m.)

* * *

మ.12.20

(తేనీటి విరామానంతరం సభ మ.12.29 ని.లకు పునః ప్రారంభమయ్యింది.)
(గౌరవ ప్యానెల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి పి. శమంతకమణి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

---

## ప్రత్యేక ప్రస్తావన

ప్యానెల్ ఛైర్‌పర్సన్: ముందుగా స్పెషల్ మెన్షన్స్ టేకప్ చేద్దాము. శర్మ గారు మాట్లాడండి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం): అధ్యక్షా, తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి ఒక ముఖ్యమైన విషయాన్ని తీసుకువస్తున్నాను. ఇది విద్యకు సంబంధించిన అంశం. గిరిజన ప్రాంతాల్లో స్థానిక భాష నుండి తెలుగు భాషతో వాళ్ల సంబంధం ఏర్పాటు చేసుకునేందుకు గాను, ప్రత్యేకంగా బ్రిడ్జి కోర్స్ అనేది ఉంటుంది. మన శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల్లో సవర భాష మాట్లాడే పిల్లలు ఎక్కువ మంది ఉన్నారు. కాబట్టి, సవర భాషలో బోధిస్తూ, తెలుగులోకి అనుసంధానం చేసే ఉపాధ్యాయులు ఈ రెండు జిల్లాల్లో సుమారు 300 మంది ఉన్నారు.

మ.12.30

ఈ 300 మందికి ప్రతి సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ ద్వారా ఉద్యోగాలు, జీతాలు ఉండేవి. ఈ సంవత్సరం సవర భాషలో బోధించే ఉపాధ్యాయులందరినీ ఆపివేయమని ఆదేశాలిచ్చారు. వారంతా ఆందోళనలో ఉన్నారు. ఇది కరక్ట్ కాదు. గిరిజనులకు చదువు నేర్పాలి అనుకున్నప్పుడు లింక్ లాంగ్వేజి బోధించే ఉపాధ్యాయులను కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. వారి భాషలోనే ప్రత్యేకంగా పుస్తకాలు ప్రింట్ చేయించి వారికి ట్రైనింగ్ ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అధ్యక్షా, తమ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదేమంటే – సవర భాష బోధించే ఉపాధ్యాయులను కొనసాగించాలి, గత సంవత్సరం జీతాల బకాయిలు కూడా చెల్లించలేదు. అవి చెల్లించేట్లు గిరిజన సంక్షేమ శాఖను ఆదేశించాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : గిడుగు రామమూర్తిగారి శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా వారు ప్రత్యేకించి సవర భాషకు, తెలుగు భాషకు చేసిన కృషి మనం మరువలేనిది. వారు సవర భాషలకు లిపిని ఏర్పాటు చేశారు. సవర భాషకు, తెలుగు భాషకు అనుసంధానంగా ఉంటూ బోధించే ఉపాధ్యాయులను తొలగించేందుకు ఆదేశాలు ఇవ్వడమనేది గిడుగు రామమూర్తిగారు చేసిన సేవలకు సరైన గుర్తింపు కాకపోగా, వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరి సరైనది కాదని మనవిచేస్తున్నాను. ఈ ఉపాధ్యాయులను కొనసాగిస్తూ, సవర భాషకు శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు చేసిన కృషిని కొనసాగించే దిశగా, గిరిజన భాషలను ఉద్ధరించే దిశగా ఉపాధ్యాయుల సర్వీసులను కొనసాగించడానికి, ఇంకా extend చేయడానికి ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం ఉందని అందుకు తగు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

PANEL CHAIRPERSON: All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

**PAPER LAID ON THE TABLE**:

A copy of the 38TH Annual report of the Andhra Pradesh Forest Development Corporation Limited for the year 2012-2013, as required under Section 619-A of the Companies Act, 1956.

Now, I will take up Item No.III Short Discussion on Primary Education.

## ప్రాథమిక విద్యపై లఘు చర్చ

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు): అధ్యక్షా, చాలా కీలకమైన రంగం విద్యారంగం. చాలా గందరగోళంగా ఉన్న రంగం కూడా విద్యారంగమే. మాకైతే ప్రాథమిక పాఠశాలలు చూసినప్పుడు, అధికారులతో మాట్లాడినప్పుడు, మన అధికారులు ఢిల్లీ వెళ్లి సమావేశాలలో పాల్గొన్నప్పుడు గానీ, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలు అత్యంత దయనీయంగా ఉన్నాయనేది అవగతమవుతున్నది. ఏంచేస్తే ఇవి బాగుపడతాయో కూడా అర్థంకానంత బాధాకరమైన పరిస్థితులలో ఉన్నామనేది వాస్తవం.

ప్రాథమిక విద్యాశాఖ వారు మాకొక నోట్ ఇచ్చారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకూ చదివితే అది ప్రాథమిక విద్య కిందకు వస్తుంది. ఈ స్టేట్‌మెంట్ ప్రకారం అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో ఒకటవ తరగతి చదివిన వాళ్లు ప్రాథమిక విద్య కిందకు రారు. ఈ విషయం నాకర్థం కాలేదు. ఇటువంటి స్టేట్‌మెంట్ ఇచ్చేటప్పుడు అధికారులు కొంచెమైనా జాగ్రత్తగా చూడవలసిన అవసరం లేదా? 1-5వ తరగతి చదువుతున్న పిల్లలందరి గురించి మనం మాట్లాడుతున్నాము. ప్రైమరీ స్కూల్లో చదివే 1నుండి 5వ తరగతి చదివే పిల్లలు మాత్రమే లెక్కలోకి వస్తారు, 1నుండి 5 వరకూ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో చదివేవారు మాత్రం లెక్కలోకి రారు. ఇటువంటి స్టాటిస్టిక్స్ ఇస్తే డిపార్ట్‌మెంట్‌కు ఏం సీరియస్‌నెస్ ఉన్నదని బాధ కలుగుతోంది. సరే పోనీ, అలాగే లెక్క రాసుకుందాం. రాష్ట్రంలో 6 నుండి 10 సంవత్సరాలలోపు పిల్లలు 41 లక్షలమంది ఉన్నారనేది డిపార్ట్‌మెంట్ ఇచ్చిన ప్రాథమిక అంచనా. వీళ్లలో 38.51 లక్షలమంది పిల్లలు పాఠశాలల్లో ఉన్నారు. అంటే 2.50 లక్షల మంది పిల్లలు బడి బయటే ఉన్నారు. ఆ లెక్కలు నేను చేసుకున్నదే తప్ప స్టేట్‌మెంట్‌లో లేదు. అలాగే, ప్రతి 80 మంది పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేటు కలిపి చూస్తే, ఒక పాఠశాల ఉన్నది. ప్రతి 23 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. దీనిని బట్టి చూస్తే, మనకేమీ పాఠశాలలు తక్కువగా లేవు, ఉపాధ్యాయులు తక్కువ లేరు. కానీ, ఘోరమైన విషయమేమిటంటే, 2003-04 నుండి ఈ పది సంవత్సరాలలో 23 లక్షల 83 వేల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. అంటే సంవత్సరానికి 2.48 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. అదే ప్రైవేటు పాఠశాలలో సంవత్సరానికి 1 నుండి 10వ తరగతి వరకూ 2.47 లక్షలమంది పిల్లలు పెరుగుతూ ఉన్నారు. దీనిని బట్టి చూస్తే, ప్రభుత్వ పాఠశాలల నుండి పిల్లలు పెద్ద ఎత్తున ప్రైవేటు పాఠశాలలకు తరలిపోతున్నారు.

రెండవ విషయం చాలా ముఖ్యమైనది. ఒక మంచి ప్రాథమిక పాఠశాల అంటే ఏమిటి అనేదానిపై NUEPA – National University for Education, Planning and Administration ఒక ప్రమాణాన్ని నిర్దేశించింది. 150 మంది పిల్లలుండి మినిమమ్ 5గురు టీచర్లు ఉండి, 5 రూములున్నట్లైతే, అది న్యాయమైన ప్రాథమిక పాఠశాల. మన రాష్ట్రంలోని మొత్తం 32,729 ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 1224 పాఠశాలలు మాత్రమే 5 మంది ఉపాధ్యాయులుండే పాఠశాలలు. 5 క్లాసులకు 5 మంది టీచర్లుండే పాఠశాలలు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కో జిల్లాకు ఒక వందకు మించి లేవు. ఇదే కేరళలో అయితే 99.06 శాతం 5 మంది టీచర్లు ఉన్న పాఠశాలలు ఉన్నాయి. తమిళనాడు 88.72 శాతం, ఉత్తర ప్రదేశ్ 72 శాతం, బీహార్ 58 శాతం ఉన్నది. ఒక పాఠశాల అంటే క్లాసుకు ఒక టీచరు, తరగతికి ఒక గది, 30 మంది పిల్లలు ప్రతి పాఠశాలలో ఉండాలి ఇది ఒక మంచి పాఠశాలకు ఉండవలసిన నమూనా. ఆంధ్రప్రదేశ్‌లో ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే, పిల్లల సంఖ్యతో పాఠశాలలు పోల్చి చూసినా, జన సాంద్రతతో పాఠశాలలు చూసినా పాఠశాలలు తక్కువేమీ లేవు, అలాగే ఉపాధ్యాయులు కూడా తక్కువగా ఏమీ లేరు. ప్రభుత్వ పాఠశాలలైతే ప్రతి 22 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. అంటే ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి 1 ః 22 నిష్పత్తి ఉన్నదన్న మాట. ఇలా ఉన్నప్పటికీ ఎందుకీ దయనీయ పరిస్థితి ఉన్నదో అర్థం కావడం లేదు. ఇంకా అనేక లెక్కలు ఉన్నప్పటికీ వాటి జోలికి నేను పోవడం లేదు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకూ ఎడ్యుకేషన్ ఇండెక్స్ ఒకటి ఉన్నది. తాజాగా అందులో మనం 17వ స్థానంలో ఉన్నాము. అలాగే, ఎన్‌రోల్‌మెంట్ విషయానికి వస్తే, భారతదేశంలో మన రాష్ట్రం 12వ స్థానంలో ఉన్నది. మన రాష్ట్రంలో 5వ తరగతి పిల్లలు 3వ తరగతి పుస్తకాన్ని చదవగలిగిన వారు కేవలం 41 శాతం మాత్రమే ఉన్నారు. 2వ తరగతి పిల్లలు 1వ తరగతి పుస్తకం చదవగలిగిన వారు సగానికి సగం మంది కూడా లేరు. తాజాగా ఒక చిన్న పరిశీలన కూడా జరిగింది. ప్రాథమిక పాఠశాలల్లోని 5వ తరగతి చదివిన పిల్లలకు 3 వాక్యాలు ఇచ్చి చదివి అర్థం చేసుకున్నవారు ఎంతమంది అని అడిగితే కేవలం 41 శాతం మంది మాత్రమే ఆ పని చేయగలిగిన వారు ఉన్నారు. బడ్జెట్ లో మాత్రం చూస్తే 16.5 శాతం ఇస్తున్నారు.

12.40

ప్రభుత్వం ఒక బిడ్డకి రూ. 15,150/- లు ప్రాథమిక విద్య మీద ఖర్చుపెడుతుందని ఒక కొత్త అంచన. నేషనల్ యావరేజ్ కంటే ఇది చాలా ఎక్కువ. నేషనల్ యావరేజ్ రూ.11,509/- మాత్రమే. దీనిని ఒక దృష్ట్యా చూసినట్లయితే చాలా బాగుంది. కానీ, ఫలితాలు చూస్తే బాధాకరంగా, గందరగోళంగా ఉంది. ప్రతి సంవత్సరం పదిలోపల పిల్లలుండే ఒక పాఠశాల కనబడడం , దానిని మూసివేయడం జరుగుతుంది. వాటన్నింటికి బ్రహ్మాండమైన భవనాలు కట్టుకొని వుండడం, అవి మూతపడే పరిస్థితులు కనబడడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం పిల్లల సంఖ్య తగ్గడం, పాఠశాలలను నేషనలైజేషన్ చేయడం వల్ల 15,000 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన దగ్గర పని లేక వేరొక దగ్గరకి పోవడం జరుగుతుంది. ఈ పిల్లల్లో 30 దాటితే రెండో అయ్యవారు, 60 దాటితే మూడో అయ్యవారు వుంటారు, కానీ వారిని ఎలాగోలా బోర్డరు దాటించాలి. దానికోసం రకరకాల మానిప్యులేషన్‌లు చేయవలసిన దౌర్భాగ్యం ఏర్పడుతుంది. నాసిరకం విద్య వుంది. టీచర్ల గైర్హాజరుకు non-formal centers కంటే ఘోరంగా వుండే పాఠశాలలు, చూసుకునేందుకు ఎవరూ లేని unmanageable పాఠశాలలు ప్రధాన కారణం. గతంలో మేము చదువుకునేప్పుడు అన్ని కులాల్ల వాళ్లము ఊర్లో వున్న బడిలోకి వెళ్లి చదువుకునేవాళ్లము. కానీ ఇప్పుడు మాత్రం సమాజం అభివృద్ధి చెందినా కూడా, ఏ కులానికి ఆ కులం పాఠశాలలు వుండడం, పంచాయితీల్లో ఏ వాడకి ఆ

వాడ ఒక బడి పెట్టడం, వున్న పిల్లల్ని ఆబడుల మధ్య పంచడం జరుగుతుంది. అక్కడ వున్న ఆ సమాజం దళితులు కానీ, మరొకరు కానీ వాళ్లను వాళ్లు మానేజ్ చేసుకోలేరు. అక్కడ ఒక social pressure కానీ, పేద ప్రజలు కానీ లేరు. అది ఒక బడి కింద లెక్కలోకి రావడం లేదు. కొప్పనికి సంబంధించి ఒక స్పష్టమైన చిత్రం వుందని, దానిని రెగ్యులర్‌గా చూస్తున్నానని ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేయక ముందే నేను వెళ్లి వారితో మాట్లాడాను. ఇబ్బడిముబ్బడి స్కూళ్లు, ఎక్కువ పాఠశాలలు ఇద్దరు ఉపాధ్యాయులతో నడవడం నాకు చాలా బాధాకరంగా వుంది. 60% పాఠశాలలు ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయి. 32 వేల స్కూళ్లలో 15,626 స్కూళ్లు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులతోను, 566 పాఠశాలలు కేవలం ఒక్క ఉపాధ్యాయుడుతోను నడుస్తున్నాయి. ఇదీ పరిస్థితి. ఇద్దరు ఉపాధ్యాయులుండే పాఠశాలలో చెరొక 22 రోజులు సెలవు పెట్టినా కూడా, 44 రోజులు అది సింగిల్ టీచర్ స్కూల్ కిందనే వుంటుంది. ఇక ప్రభుత్వం వారిచ్చే ట్రైనింగ్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు వంటి వాటిని చూసి ప్రైమరీ స్కూళ్లల్లో ఉపాధ్యాయుడు రాకపోతే ట్రైనింగ్‌కి వెళ్లి వుంటారనే ఒక అంచన ఏర్పడిపోయింది. ఇప్పుడు మళ్లీ టైనింగ్ ఇస్తున్నారు. మొన్న నేను ట్రైనింగ్‌కి వెళ్లి ఏమి చెబుతున్నారా అని చూస్తే అక్కడ ఒకటో తరగతి వాళ్లకి ఎలా తెలుగు చెప్పాలి అనేదాని గురించి నేర్పిస్తున్నారు. సర్వశిక్షా అభయాన్ వచ్చిన పదేళ్లు నిండిన తరువాత కూడా మనం ఇంకా ఒకటో తరగతికి చదువు చెప్పడం దగ్గరే వున్నాము. ఇది కూడా ఒక తెలియని వ్యవహారం. కేవలం 1,224 పాఠశాలలు మాత్రమే ఐదుగురు టీచర్లతో నడుస్తున్నాయి. ఇది మారకుండా ఈ పాఠశాల వ్యవస్థని మార్చలేము. దీని గురించి నేను చాలా మందితో మాట్లాడాను. నేపాల్ వున్న ప్రొఫెసర్‌లతో మాట్లాడాను. ఢిల్లీకి ఒక సందర్భంలో అదేపనిగా వెళ్లి, ఆ తరువాత అనేక దేశాల statistics చూశాను. అనేక రాష్ట్రాల statistics ని పరిశీలించి, చూశాను. ముఖ్యంగా తమిళనాడు, కేరళ, హిమాచల్‌ప్రదేశ్‌లు విద్యాభ్యాసంలో గొప్ప స్థానంలో వున్నాయి. ఈ మూడు రాష్ట్రాలకు వెళ్లాను. బీహార్‌కి విద్యారంగానికి సంబంధించి సలహాదారుడుగా నేను రెండేళ్లపాటు పనిచేశాను. అక్కడ నుంచి వచ్చిన తరువాత ప్రాథమిక విద్యాకేంద్రాలను పెద్ద ఎత్తున ఆధునీకరించాలని, ఒక టీం వేసినప్పుడు దానిలో కూడా పని చేశాను. మన ప్రాథమిక పాఠశాలలు ఒకరిద్దరు టీచర్లతో కాలక్షేపం చేసే పాఠశాలలుగా వున్నాయి , అంతేకాక చిన్నచిన్న గూడాల్లో చిన్నచిన్న పాఠశాలలుగా వున్నాయి కాబట్టి, ప్రజలకు వాటి మీద నమ్మకం లెకుండా పోయింది. దీనికి భిన్నంగా కేరళ, తమిళనాడులలో సర్వశిక్ష అభయాన్ నుంచి మరియు ఇతర ప్రాజెక్టుల నుంచి వచ్చిన నిధులను మంచి పాఠశాలల నిర్మాణానికి ఉపయోగించడం జరుగుతుంది. ఈరోజు అక్కడ పల్లెల్లో వుండే ప్రతి ప్రైమరీ పాఠశాలలోను కంప్యూటర్ సౌకర్యం వుంది. వారికి పదవ తరగతిలో కంప్యూటర్ పరీక్ష కూడా వుంది. ఆ విధంగా వారు మార్చుకున్నారు. తమిళనాడులో కూడా మంచి సౌకర్యాలు వున్న పాఠశాలలుగా మార్చుకోవడానికి ప్రయత్నం చేశారు. మనం మాత్రం హెలికాప్టర్‌లోనుంచి విత్తనాలు పడేస్తే మొలకెత్తుతాయనే విధంగా విసిరేశాము. ఈ రోజు దాని గురించి బాధపడుతున్నాము. దయచేసి మీరందరూ మీకు నచ్చిన ఒక పది ఎలిమెంటరీ స్కూళ్లను వారానికి ఒకసారి వేళ్లి చూసి రండి, అలా చేస్తే ఈ పాఠశాలలింక మనుగడ సాధించలేవనే విషయం మీకు అర్ధమవుతుంది. ఈ రోజు తల్లిదండ్రులు, పేదలు, దిగువ వర్గానికి చెందిన ప్రజలు మా పిల్లలకు మంచి చదువు కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయం . గతంలో మాత్రం మేము వెళ్లి "మీ పిల్లల్ని బడికి పంపిస్తారా అని అడిగితే, మా బర్రెల్ని నువ్వు చూసుకుంటావా " అని అడిగేవారు. కానీ ఇప్పుడు మాత్రం "మీ పిల్లల్ని బర్రెలు చూసుకుంటానికి పంపించమని అడిగితే, మీ పిల్లల్ని కూడా పంపిస్తారా" అని అడుగుతున్నారు. ఇలా మార్పు రావడం చాలా గొప్ప విషయం. వేల సంఖ్యలో తల్లిదండ్రుల్లో మా పిల్లలకు మంచి పాఠశాలలు కావాలనే

డిమాండ్ వచ్చినపుడు, మనం ఏదో ఒక పాఠశాల ఇంటి ముందర పెట్టామని చెప్తే వారు పంపించడానికి సిద్ధంగా లేరు. కాబట్టి ఆధునికమైన పాఠశాలలు, పెద్దపెద్ద పాఠశాలలు, ఇంగ్లీషు బోధించగలిగే పాఠశాలలు లేకుండా ప్రాథమిక పాఠశాలల మనుగడ అసాధ్యం. ఇది ఎవరికైనా తెలిసిన విషయం. అట్లాగే పెద్ద ఎత్తున జననాల రేటు తగ్గింది. గ్రామాలలో వుండే జనాభా కూడా తగ్గిపోయారు. 2011 statistics చూస్తే ఇది చాలా స్పష్టంగా అర్థమవుతుంది. ఇప్పుడు ప్రభుత్వం అక్కడ, ఇక్కడ అంటూ పాఠశాలలు పెట్టాల్సిన అవసరం లేదని సర్వే చేసి నేను స్పష్టంగా చెబుతున్నాను. అందువల్ల నేను నాలుగైదు పరిష్కారాలు చెప్పదలచుకున్నాను. ఒకటి consolidation చేయండి, విస్తరణను ఆపేయండి. ప్రతి మండలంలో మీరు జాగ్రత్తగా ప్లాన్ చేసి మొదటి దశలో ఒకపది ఎలిమెంటరీ స్కూళ్లను అన్ని హంగులు వున్న ఎలిమెంటరీ స్కూళ్లుగా మార్చండి. అప్పుడు పిల్లలు ఎందుకురారో చూద్దాము. దీనిని నెల్లూరు జిల్లాలోని ఉదయగిరిలో,వరికుంటపాడు, ఇందుకూరి పేటలో, చిత్తూరు జిల్లాలోని కుప్పంలోని పాఠశాలల్లో మేము ప్రయోగం చేశాము. 16 మంది వుండే కాపల్లివారిపల్లి పాఠశాలలకి 178 మంది పిల్లలు వస్తున్నారు. కేవలం 18 మంది వుండే పాఠశాలలకి, ఈ రోజు 274 మంది పిల్లలు వస్తున్నారు. ఆ ఊరిలో వారిని కూడా కొంచెం ప్రోత్సహించి అక్కడ వున్న రెండు మూడు స్కూళ్లను కలిపివేసి, విద్యావాలంటీర్లను పెట్టి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు వుండేలా, ఇంగ్లీషు చెప్పేలా చర్యలు తీసుకోవడం వల్ల పిల్లలు ప్రైవేటు పాఠశాలల నుంచి కూడా రావడం నేను ప్రయోగాత్మకంగా చేసి గమనించిన తరువాత ఇది మా అభిప్రాయం. ఈ రోజు ఉపాధ్యాయులు కూడా దీనిని అంగీకరిస్తారు. నూటికి నూరు పాళ్లు ఉపాధ్యాయులు ఈ ప్రైమరీ స్కూళ్లల్లో మనకు ఉద్యోగం వుండదు, మనం ఉన్న చోట కూడా వుండము, ఖచ్చితంగా ప్రతి ఏడాది 15,000 నుంచి 20,000 మంది స్థానభ్రంశం చెందుతారు. నిలకడ అనేది ఎవ్వరికి లేదని అభిప్రాయానికి వచ్చారు. గిరిజన పిల్లలు మన పాఠశాలల్లో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోల్చినపుడు కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన ఉపాధ్యాయ పదవుల నియామకాలు ఆంధ్రప్రదేశ్‌కి అతితక్కువగా వున్నాయి. హాస్టల్‌లోనే మీ దగ్గర పిల్లలు లేరు, ఇంక పాఠశాలల్లో ఎక్కడున్నారని కేంద్రప్రభుత్వం అడిగిందని శ్రీ పూనం మాలకొండయ్య గారు చెప్పారు. ఒక సందర్భంలో శ్రీమతి పురందరేశ్వరి గారితో నేను మాట్లాడినప్పుడు ఏ రివ్యూ జరిగినా ప్రాథమిక పాఠశాలలకి సంబంధించి నా వరకు నేను వంచిన తల ఎత్తకుండా వుంటాను, ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఎందుకిలా అయ్యిందో నాకే అర్థం కావడంలేదని ఆవిడ కూడా అనడం జరిగింది. అందువల్ల మీరో ప్లాన్ వేయండి. మండలం యొక్క పదో, పదిహేనో పాఠశాలలు ఆ మండలం యొక్క జియోగ్రాఫికల్ , పాపులేషన్, అక్కడ పిల్లల సంఖ్యని ప్రాతిపదికగా తీసుకుని మంచి కేంద్రాలుగా వుండేటువంటివి లస్కరైజేషన్ చేయాలనేది కూడా ఈ ప్రభుత్వం దగ్గర వుంది. దాని వివరాలను తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం జరిగింది. మీరు ఆవిధంగా చేయండి. ఒక పాఠశాల అంటే ఇలా వుండాలనే నమూనాగా చేయండి. రాష్ట్ర మంతటా చేయలేమనుకుంటే, కొన్నిమండలాలలో చేయండి.

12.50 PM

మీరు చేసినపుడు సమస్యలేదయినా ఎదురైతే మాకు కొంచెం అవకాశం ఇవ్వండి. మేము ఏదో ఒక మండలానికి వెళ్లి దీనిని ప్రయోగాత్మకంగా చేసి మీకు ఫలితాలు చూపించడమనేది జరుగుతుంది. రాష్ట్రంలో మండలానికి పది పాఠశాలలు పెట్టినా 664 మండలాలకు సుమారు 6 వేల పాఠశాలలు వస్తాయి. అర్బన్ ఏరియాను తీసుకున్నా కూడా సుమారు 8 వేల నుంచి 10 వేల పాఠశాలలు అవుతాయి. ఒక ప్రాథమిక పాఠశాలకు రూ. 1 కోటి ఖర్చుచేద్దామని నేను అడుగుతున్నాను. నేను బడ్జెట్‌పై మాట్లాడినపుడు మీరేమీ కలలు కనరట కదా! అని మావాళ్లు

నన్ను అడిగారు. నేను కలలు కంటున్నా, రూ. 1 కోటితో కేరళలో ఉండే విధంగా ఒక మంచి ప్రాథమిక పాఠశాలను, ప్రయివేటు పాఠశాలల మాదిరిగా పిల్లలు టై కట్టుకుని ప్రభుత్వ పాఠశాలలకు కూడా వెళ్లే విధంగా, అత్యంత సాధారణ దళితుల పిల్లలు కూడా ప్రభుత్వపాఠశాలలకు వెళ్లేటటువంటి ఒక మంచి పాఠశాలను తయారుచేద్దాము.

ఒక రచయిత ఈ విధంగా అంటారు, ఒకవేళ భూలోకానికి ఇతర గ్రహాంతరవాసులు ఎవరైనా వచ్చి ఇక్కడ ఏమి చూడాలని అడిగితే, “చూడడానికి ఏముంది, మంచి ప్రాథమిక పాఠశాల మరియు అక్కడుండే పిల్లలు ఆ రకంగా ఆడుకుంటూ ఉండడం కంటే గొప్ప దృశ్యం ఏమి ఉంటుందని” కలిమెల భాస్కర్ అనే రచయిత అంటారు.

శ్రీ చుక్కారామయ్యగారు చైనా దేశానికి వెళ్లి వచ్చారు. మేము ఆయనను చైనాలో ఏమి చూసి వచ్చారని అడిగాము. అక్కడున్న గ్రామాలకు వెళ్లి వచ్చానని ఆయన ఒక్కటే మాట చెప్పారు. నాకు చాలా ఆశ్చర్యం అనిపించింది. చైనాలో ఏ గ్రామానికి వెళ్లినా ఆగ్రామంలో ఉన్న అన్నింటికంటే మంచి భవనం ఏది అంటే ప్రాథమిక పాఠశాల అయి ఉంటుందని ఆయన చెప్పినపుడు, నిజంగా నేను చాలా ఆశ్చర్యపోయాను. ఎందుకని, నేడు చైనా ఆ రకమైన అభివృద్ధిని సాధించిందంటే అక్కడే ఉంది దానికి సంబంధించిన పునాది. జపాన్ దేశ పరిస్థితి కూడా అంతే. ప్రాథమిక విద్య అనేది అత్యంత ప్రధానమైనది. మంత్రి శ్రీ నారాయణగారు ఇక్కడే ఉన్నారు. 8వ తరగతి లోపు పునాది లేకుండా ఆ తరువాత ఏ కుర్రవాడినైనా ఏమి చేయగలరు? పునాది లేకుండా పైకి వెళ్లడం ఎలా సాధ్యమవుతుంది? అందువల్ల, ఏడాదికి రూ. 2 వేల కోట్లు ఖర్చుచేసే విధంగా ఐదు సంవత్సరాలలో రూ. 10 వేల కోట్లు ప్రాథమికవిద్యకు కేటాయించి, సర్వశిక్షా అభియాన్ సంస్థను అనవసరమైన వాటన్నింటికీ నిధులను ఖర్చు చేయకుండా, అస్తమానం ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం, గాలిపటాలు ఎగురవేయడం కోసం నిధులను ఖర్చు చేయకుండా మంచి ప్రాథమిక పాఠశాలల కోసం కేరళ రాష్ట్రం నమూనానో, తమిళనాడు రాష్ట్రం నమూనానో, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రం నమూనానో తీసుకుని పాఠశాలలను నిర్మించే ప్రయత్నం ప్రభుత్వం చేయాలి. అన్ని సౌకర్యాలనూ ఆ పాఠశాలల్లో కల్పించండి. ఒకరో లేక ఇద్దరు ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులను కూడా నియమించండి. అవసరమైతే ఒక ఇంగ్లీషు సెక్షన్‌ను కూడా ఓపెన్ చేయడానికి పూనుకోండి. కేవలం 20 మంది పిల్లలున్నచోట ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం ఏమి పెడతారు? పది మంది అటు పదిమంది ఇటుగా ఉండి ఎవరికీ ఏదీ రాదు. సోషల్ ప్రెజర్ అనేది లేకుండా పాఠశాలలు ఏవిధంగా నడుస్తాయి? అందువల్ల ప్రభుత్వం ఖచ్చితంగా అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని నేను అడుగుతున్నాను. దానికి కావలసిన బ్లూప్రింట్‌ను కూడా తయారుచేసి ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను. రెండవది, అసలు పాఠశాలలను ఎవరు పర్యవేక్షిస్తారు? ఎవరు వాటిని నడిపించుకునేవారు? నాకు తెలిసినంతవరకూ ప్రపంచంలో అమెరికా, బ్రిటన్, జపాన్‌లాంటి దేశాల్లో ప్రభుత్వ పాఠశాలలు మేజర్ రోల్‌ను పోషిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలంటే ప్రభుత్వం నిధులిచ్చి, భవనాలను నిర్మించి, ఉపాధ్యాయులను నియమించేవరకే తప్ప స్థానిక యాజమాన్యమే, స్థానిక కమ్యూనిటీయే, స్థానికంగా ఉన్న తల్లిదండ్రుల కమిటీలే పాఠశాలలను నడుపుకోవడం అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనుభవం. నేను అది ఒక ఉపాధ్యాయ శాసనపరిషత్ సభ్యునిగా కూడా చెబుతున్నాను. కాబట్టి ఏ విధంగా స్థానికంగా ఉన్న కమిటీలతో ఈ పాఠశాలలను ప్రజల భాగస్వామ్యంతో నడపగలరనేది కీలకమైన అంశం. ఉదాహరణకు, తమిళనాడు రాష్ట్రంలో పాఠశాలలు బాగున్నాయంటే, ఆ రాష్ట్రంలో చాలా పాతకాలం

నుంచి ఒక వ్యవస్థ ఉంది. అదేమిటంటే, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో కూడిన నమోదు చేయబడిన కమిటీలు. వాటికి ఎన్నికలు కూడా జరుగుతాయి. అవి బ్రహ్మాండమైన కమిటీలు. వాటిని 'Teacher Pupil Association' టి.పి.ఏ. అని పిలుస్తారు. కేరళ రాష్ట్రంలో పాఠశాలలు బాగా నడుస్తున్నాయని అంటే కారణం అక్కడ పంచాయితీలు పాఠశాలల బాధ్యతను తీసుకుంటాయి. అద్భుతమైన పంచాయితీ వ్యవస్థ కేరళ రాష్ట్రంలో ఉంది. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో మంచి పాఠశాలలున్నాయంటే, తల్లులు ప్రధానమైన బాధ్యతను ఆ పాఠశాలలకు సంబంధించి తీసుకునేటటువంటి వ్యవస్థ అక్కడ ఉంది. ఆ విధంగా కాకుండా, ఒక మండల విద్యాధికారి 150 పాఠశాలలను సందర్శించి, ఆయన ద్వారా అంతా నడవాలంటే నాకు తెలిసి ప్రపంచంలో ఎక్కడా ఇటువంటి వ్యవస్థ లేదు. అందువల్ల ప్రజల భాగస్వామ్యం, ఇంకా తెలుగులో మాట్లాడాలంటే ప్రజల పెత్తనం కలిగిన పాఠశాలల వ్యవస్థ ఉండాలనేది కీలకమైనటువంటి అంశం.

అదే విధంగా, పబ్లిక్ సపోర్ట్ కూడా ఉండాలి. నేను కొన్ని చోట్లకు వెళ్లినపుడు తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు, ఎన్.ఆర్.ఐ.లు, డబ్బు గడించినవారు ఊరిలో బడికి కావాలంటే డబ్బులు ఇవ్వడానికి చాలామంది సిద్ధంగా ఉన్నారు. నేను ఇంతకుముందు చెప్పిన 8 వేలు లేక 10 వేల పాఠశాలలు పెట్టబోతున్నామని ముందుకువచ్చి, "ఓ దాతలారా, బయటకు వెళ్లి నాలుగు రూపాయలు సంపాదించుకున్న ధనవంతులారా, ఊరిలో ఉన్న పెద్దలారా! రండి, పాఠశాలలను ఆ రకంగా నిర్మించుకోవడానికి మేము పూనుకున్నాము, పాఠశాల వ్యవస్థను సరిచేయాలని అనుకున్నామని" తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా పిలుపునివ్వండి. అవసరమైతే, దేవస్థానాలను, వాటిని, వీటిని కూడా దీనిలోనికి తీసుకురావడానికి ప్రయత్నించండి. ఒక పెద్ద public campaign కింద దీనిని మార్చండి. సమాజం దానిని వారి స్వంత పనిగా భావించి తీరుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఇటువంటి ఉదాహరణలను మేము అనేకం చూసిన తర్వాతనే నేను ఈ మాట చెబుతున్నాను కాబట్టి దీనిని పరిశీలించాలని నేను కోరుతున్నాను.

ప్రాథమిక పాఠశాలల్లో చదువుకు సంబంధించి అదొక అద్భుతమైన అవకాశం. ఆంగ్ల భాషను జాన్‌కు నేర్పాలంటే, ఉపాధ్యాయునికి ఏమి వచ్చి ఉండాలంటే, ఆంగ్లం భాష వచ్చి ఉండాలి, జాన్ అంటే ఏమిటో కూడా తెలిసి ఉండాలి. పిల్లలకు చదువు చెప్పాలంటే, టీచర్‌కు చదువు మాత్రమే కాదు, పిల్లలు ఏ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చారు, ఏ రకంగా ఉంటారు, వారి వాతావరణం, వారి భాష, వారి కులం, వారి నేపథ్యం, వారి ప్రవర్తన, ఇంకొకటి, మరొకటి, మొదలైన వాటిపై అపారమైన సానుభూతి, ప్రేమ కూడా ఉండాలి. అదే విధంగా ప్రాథమిక పాఠశాలల్లో ఏ విధంగా చదువు నేర్పాలి, ఏ విధంగా వారితో వ్యవహరించాలనేది అదొక పెద్ద creative world. "పిల్లల ప్రపంచంలోకి మీరు పోకుండా వారికి చదువేమీ చెప్పలేరు." అని చెప్పే శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ గారి కవిత్వంతో దానిని చెబుతారు. "అసలు నా దృష్టిలో మంచి ఉపాధ్యాయుడు ఎవరంటే, 50 కథలు అందంగా చెప్పగలిగిన వారు చాలా మంచి ఉపాధ్యాయుడు" అని శ్రీ కృష్ణకుమార్ అంటారు. అది కూడా పాఠశాలల్లో కనపడడం లేదని ఎస్.సి.ఈ.ఆర్.టి. పూర్వ సంచాలకులు అన్నారు. కాబట్టి, నేను కోరేది ఏమిటంటే, మన డైట్ వ్యవస్థ అద్భుతమైన వ్యవస్థ. కానీ నేడు అది దివాలా తీసింది. కార్వేటినగరంలో ఉన్న డైట్ వ్యవస్థ ఒకప్పుడు చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలన్నింటికి కావలసిన inputs ఇచ్చింది. మీరు తమిళనాడులోని డైట్స్‌ను చూడండి. ఒక్కొక్క డైట్ ఒక్కొక్క అంశం మీద అథారిటీ. ఒక డైట్ డ్రాపవుట్స్ ఎందుకు జరుగుతున్నాయని, మరొక డైట్ తమిళంలో నేర్పాలని, ఇంకొక డైట్ గణితానికి సంబంధించి అథారిటీగా ఉండే డైట్స్‌ని వారు

పెట్టుకోగలిగారు. వాటికోసం కేంద్రప్రభుత్వం నిధులిస్తోంది. అవి మన నిధులతో నడిపేవి కావు. కాబట్టి, డైట్ లెక్చరర్లకు జీతాన్ని కేంద్రప్రభుత్వం ఇస్తోంది. కానీ, మనకు ఈనాడు పది శాతం డైట్ లెక్చరర్లు కూడా లేరు. ఉమ్మడి సర్వీసు రూల్సు పేరుతో మొత్తం డైట్ వ్యవస్థను నాశనం చేయడం జరిగింది. ఎస్.సి.ఈ.ఆర్.టి. ని బలోపేతం చేసి, అకడమిక్ వ్యవహారాలన్నింటినీ డైట్ వ్యవస్థకు ఇవ్వడం ద్వారా చేయవచ్చనేది నా అభిప్రాయం. మంత్రిగారు కూడా తమిళనాడు రాష్ట్రానికి వెళతాను అని అంటున్నారు కాబట్టి, ఆయనను తమిళనాడు డైట్ వ్యవస్థను కూడా చూడమనండి. మాటిమాటికీ శిక్షణలు, ఎవరో నలుగురు కూర్చుని నిర్ణయం చేయడం, IAS ఆఫీసర్లు బదిలీ అయినపుడల్లా సిద్ధాంతాలు మారిపోవడం అనేవి కావు. శాశ్వతంగా ఉండేటటువంటి ఒక అకడమిక్ వ్యవస్థ కావాలంటే, మంచి ఎస్.సి.ఈ.ఆర్.టి. ఉండాలి, దానికి అనుబంధంగా డైట్ వ్యవస్థ ఉండాలి.

ఇన్ని రకాలుగా చేసినా ఇద్దరు మాత్రం మనకు దూరంగానే ఉంటారు. గిరిజనులకు సంబంధించి ప్రత్యేక వ్యూహం ఉండాలి. ఇంతకుముందు నేను చెప్పింది ఇక్కడ కుదిరే వ్యవహారం కాదు. ఎందుకంటే, పాఠశాలలు వారి గూడెంలకు దగ్గరగా ఉండాలి, చిన్నచిన్న పాఠశాలలుండాలి, సెమీ రెసిడెన్షియల్ సిస్టమ్‌లో ఉండడం అవసరం. దానికి ఒక వ్యూహాన్ని ప్రత్యేకంగా తీసుకోవలసి ఉంటుంది. ప్రభుత్వం మొన్ననే 'బడి పిలుస్తోంది' అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఆ సమయంలో ఇంకా బడికి రానివారు ఎవరు అనే ఒక లెక్కను తీస్తే, వారు ఎవరంటే, సంచార జాతులకు సంబంధించినవారు, వలసలు వచ్చినవారు. శ్రీకాకుళం వారంతా రాష్ట్రమంతా అక్కడా, ఇక్కడా రకరకాల పనులు చేసుకుంటూ ఉంటారు. ఇలాంటి most marginalized sections గా ఉండేవారు ప్రతి మండలంలో ఉన్నారు. మీ లెక్కకు, మా లెక్కకు చాలా తేడా ఉంది. అందరినీ చేర్చేశామని లెక్క చెబుతున్నారు. మీ ప్రొజెక్షన్‌కి, మీ పాఠశాలల్లో ఉన్న గణాంకాలు రెండింటినీ పోల్చుకుని చూసినా కూడా నావద్ద 2.5 లక్షల మంది పిల్లలు పది సంవత్సరాలలోపు ఉన్నవారు బడికి పోకుండా ఉన్న పిల్లలున్నారు. 13 జిల్లాలకు ఎంతమంది పిల్లలో మీరు లెక్క వేయండి. మండలానికి సుమారు 600 నుంచి 800 మంది పిల్లలవరకూ అటువంటి పిల్లలు ఉండి తీరతారు. వారికోసం సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పాఠశాలలు మినహా మరో మార్గం ఏమీ లేదు. వాటిని నిర్వహించడానికి ఇప్పుడున్న రెగ్యులర్ ప్రభుత్వం, రెగ్యులర్ ఉపాధ్యాయులు చేయలేరనేది నా అభిప్రాయం. బడికి వచ్చిన పిల్లలకే చదువు చెప్పడం అంతంత మాత్రంగా ఉంటే, బడికి రాని వారిని పోయి పట్టుకురావడం ఏమి ఉంటుంది? మాడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ అద్భుతమైన కృషిని ఈ రంగంలో చేసింది. అలాంటి సంస్థలను మీరు ప్రోత్సహించండి. ఒంటరిగా అంతా మనమే చేయగలం అని అనుకోవద్దు. ఆ రకమైన అనేక సామాజిక వ్యవస్థలను, ఉద్యమాలను నడుపుతున్న వారు, కార్యకర్తలు, అపారమైన అనుభవం గడించిన వారు మన సమాజంలో ఉన్నారు. మన రాష్ట్రంలో ఉన్నటువంటి డా.శాంతా సిన్హా జాతీయ బాలల హక్కుల కమీషన్‌కు అధ్యక్షురాలిగా వ్యవహరించారు.

మ.1.00, 1.10

అలాగే అనేకానేక దళిత సంఘాల ఏమేమో చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి, కానీ పిల్లల చదువుపైన ఏమీ చేయటంలేదు. నేను ఒక మాటను నేను బాధతోనే చెపుతున్నాను. ఈ విషయమ్మై ఒక పూర్తి నివేదిక ఇస్తాను. మైరన్ వైనర్ అనే సామాజిక శాస్త్రవేత్త భారతదేశంలోని పిల్లల చదువు

విషయమై ఒక పరిశోధన చేశారు. ఒక పెద్ద పరిశోధన చేసి the State and Child in India అని ఒక పుస్తకం ఆవిష్కరించారు. ఆందులో ఆయన ఒక ఆరోపణ చేశారు. భారతీయ సమాజం బడి ఈడు పిల్లలందరు బడిలో ఉండాలనే ఒక తాత్విక సూత్రాన్ని అంగీకరించలేదు. Indian Society as a whole రాజకీయపార్టీలు, మేధావులు, ట్రేడ్‌యూనియన్లు, సామాజిక ఉద్యమాలు, అధికారులు, ఉపాధ్యాయులతో సహా ఒక మానవ హక్కుగా పిల్లలందరికీ ప్రాథమిక ఉండాలని కానీ, ఒక ఆధునిక ప్రజాస్వామ్య యుగ లక్షణంగా లేకపోతే అవసరంగా అందరికీ చదువు ఉండాలి అని కానీ, అభివృద్ధికి సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సోషల్ క్యాపిటల్ కావాలంటే ప్రాథమిక ఉంటేనే కానీ సాధ్యం కాదని కానీ, అసమానతలన్నిటినీ రూపు మాపాలన్నా, కొన్ని విలువలతో కూడిన సమాజాన్ని ప్రాథమిక విద్యస్థాయి నుండే నిర్మించుకోవలసిన అవసరం ఉందని, ప్రపంచ సమాజమంతా అంగీకరించింది. కానీ, అదృష్ట వశాత్తో, దురదృష్ట వశాత్తో భారతదేశం అందుకు మినహాయింపుగా ఉండిపోయిందని కొన్ని వేల వర్గాలతో, ఆర్థిక మేధావులతో మాట్లాడిన తరువాత వారు ఈ విధంగా అభిప్రాయపడ్డారు. భారతదేశపు ఎకానమీలో పిల్లల భాగస్వామ్యం ఉంటేనే అభివృద్ధి జరుగదని, కాశ్మీరులో కంబళ్లను చిన్నపిల్లతో నేయించకపోతే, అవి అందంగా రావని, తక్కువ రేటుకు రావని, వారి భాగస్వాయ్యం లేకపోతే కష్టమని, కనుక వారందిరికి చదువు చెప్పించాలంటే సాధ్యపడదని, భారతీయ ఆర్థిక వేత్తలే చెప్పినట్లుగా ఆయన ఆ పుస్తకంలో కోట్ చేశారు. పిల్లలు పని చేయటం, పని ద్వారా కొంత సంసాదించడం అనేది భారతీయ సమాజంలో ఒక ఆనవాయితీగా ఉందని చెప్పారు. ఈ విషయంలో ఏ ప్రభుత్వాన్ని ఎవరు నిందించినా పాపం లేదు. అది ఇప్పుడిప్పుడే అది సడలుతున్న సందర్భంలో ఇది మంచి అవకాశం. కనుక తెలుగుదేశం ప్రభుత్వాన్ని నేను కోరేదేమిటంటే, విపరీతంగా స్కూళ్లు పెట్టి వాటిని ఎవరూ పట్టించుకోని దిక్కుమాలిన వ్యవస్థ క్రింద మార్చివేసిన తరువాత పిల్లలు తగ్గిపోవడం, బయటికి వెళ్లిపోవడం, వారు ఎక్కడికి పోతున్నారో, ఏమైపోతున్నారో తెలియని పరిస్థితుల్లో, ప్రతి ఒక్కరూ బడి పెట్టే వీరుడైపోవడం, గుర్తింపు లేని ప్రాథమిక పాఠశాలలు విపరీతంగా పెరిగిపోవడం, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం కంటే ప్రభుత్వం పాఠశాలలకు వెళ్లడమే నయమనే పరిస్థితుల్లో మీరు ఒక ప్రణాళికను రచించండి, మీ వెంట మేముంటాం, మేము ఎవరమైనా ఒప్పుకోమేమో అనే పరిస్థితులుంటే వారిని ఒప్పించే ప్రయత్నం కూడా మేము చేస్తాం. మీరు పాఠశాలలను మూసివేయడానికి ముందు మంచి పాఠశాలలను పెట్టడానికి ప్రయత్నం చెయ్యండి. అలా చేసిన తరువాత పిల్లలందరు పరిగెత్తుకుంటూ ప్రభుత్వ పాఠశాలలకు రావడం జరుతుంది. దానికి సమాజం మొత్తాన్ని కదిలించండి, ఎంత మంది మీ వెంట వస్తే అంతమందినీ మీరు కలుపుకునే ప్రయత్నం చెయ్యండి. ఈ ఐదు సంవత్సరాల్లో విద్యారంగంలో కొన్ని విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తే, మీరు చెప్పినట్లు 2022 నాటికి మొదట అభివృద్ధి చెందిన మూడు రాష్ట్రాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజలో ఉంటుందని అని మీరు చెప్పిన మాట ప్రాథమిక విద్య స్థాయినుంచి ప్రారంభిస్తే మాత్రమే అది సాధ్యమవుతుందని నేను తెలియజేస్తున్నాను.

నేను ఇక్కడ విపులంగా మాట్లాడే అవకాశం లేదు కాబట్టి, బ్రాడ్‌గా కొన్ని సూచనలు చేస్తున్నాను. ఆ విధంగానే ఒక నివేదికను మా అనుభవంతో స్పష్టమైన పరిష్కారాలతో మీకు అందిస్తాను. నా మనవి ఏమిటంటే, మరలా ప్రపంచంలో భారతదేశం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మినహాయింపు అనే సమస్య రాకుండా చూడాలి. ప్రాథమిక విద్య విషయంలో రాష్ట్రంలో చాలా బాధాకరమైన పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ఈ పరిస్థతుల నుంచి రాష్ట్రాన్ని బయట పడవేయడానికి మనసారా పూనుకోవాలని నేను కోరుతున్నాను. ఆ మేరకు సహాయ సహకారాలనే కాదు, అవసరమైతే ఎంతదూరమైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నా. ఈ విషయమై నన్ను మీరు ఎం.ఎల్.సి

పదవి వదిలేసి బయటకు రమ్మన్నా, నేను ఈ సాయంత్రమైనా బయటకు రావడానికి సిద్ధంగా ఉన్నా. నేను ఈ విషయంలో అంత భావోద్వేగంతో ఉన్నాను. సర్వవేళల్లో శక్తికి మించి మీతో నిలబడతామని తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

( ఆ సందర్భంలో కొంతమంది సభ్యులు బల్లలు చరచి అభినందించారు. )

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ప్రాథమిక విద్యపై చర్చకు అహ్వానించి ఈ సభద్వారా వచ్చిన సూచనల ద్వారా ప్రభుత్వం కొన్ని మార్పులు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతదేశంలో అక్షరాస్యతా శాతం 74 శాతంగా ఉంది. అందులో బాలురు 82.2, బాలికల అక్షరాస్యతా శాతం 65.5 శాతంగా ఉంది. దాన్ని 100 శాతం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. ఆపరేషన్ బ్లాక్ బోర్డునుంచి సర్వశిక్షా అభియాన్ వంటి అనేక కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం కొంత రాష్ట్ర ప్రభుత్వాల కాంట్రిబూషన్‌తో వేలాది, లక్షలాది కోట్లు ఖర్చు పెట్టింది. కానీ అనుకున్న ఫలితాలను మనం ఎందుకు చేరుకోలేకపోయానే విషయమై ఎటువంటి శాస్త్రీయమైన పరిశోధన లేదు. ప్రతిసారి మనం విద్యకు బడ్జెట్ కేటాయిస్తున్నాం. ఈ సారి బడ్జెట్‌లో విద్యకు ఎక్కువగా కేటాయించారు. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు. విద్య ద్వారా మానవ వనరులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా మనం ఏదైనా సాధించొచ్చు అని నమ్మిన ప్రభుత్వాలు విద్యపై ఖర్చు చేస్తున్నాయి. కానీ అది సరైన విధానంలో క్రింది స్థాయికి వెళ్లకపోవడం వల్ల, విద్యా విధానంలో కాలానుగుణమైన మార్పులు రాకపోవడం వల్ల అనుకున్న ఫలితాలను మనం సాధించలేక పోతున్నాం. ఉదాహరణకు ప్రాథమిక విద్యలో ఎన్‌రోల్‌మెంట్ చూసినట్లయితే, అది 93 శాతంగా ప్రారంభమైతే, ఉన్నత విద్య స్థాయికి చేరే సరికి అది 69 శాతం అవుతుంది. అది మరలా ఇంటర్మీయడియట్ స్థాయికి చేరే సరికి 25శాతంగా ఉంటుంది. అంటే 93 శాతంగా ప్రారంభమైన ఒక పిల్లాడి చదువు ఉన్నత ప్రాథమిక పాఠశాల స్థాయికి చేరే సరికి డ్రాపవుట్స్ శాతం 25గా, ఇంటర్మీడియట్ స్థాయికి చేరే సరికి డ్రాపవుట్స్ శాతం 45గా ఉంటున్నాయి. ప్రభుత్వ పరంగా మనం ఉచితంగా విద్యను అందిస్తున్నాం, బట్టలు ఇస్తున్నాం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం, ఉపాధ్యాయులనూ ఏర్పాటు చేస్తున్నాం, ప్రతి గ్రామానికి అందుబాటులో ఉండే విధంగా పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాం. అయినా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు రావడంలేదని పరిశీలిస్తే, ఇందులో చాలా మార్పులు అవసరం. ఆ మార్పులను చేయకుండా, ఉపాధ్యాయులను టార్గెట్ చేసుకుంటూ పోతే పాఠశాలలను మూసివేయడం తప్ప మరొక మార్గం ఉండదు. ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శప్రాయమైన వారు. వారు అనేక రకాలుగా చదివి జ్ఞానం సముపార్జించి నేను ఈ సమాజానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో, అంకిత భావంతో ఉద్యోగంలోకి వస్తారు. కానీ వారి శక్తి సామర్థ్యాలను సరిగా ఉపయోగించుకోవడం లేదేమోననే భాద ఒక ఉపాధ్యాయునిగా నాకు కలుగుతుంది. కాబట్టి ఉపాధ్యాయుని ఉపయోగించుకునే ఏర్పాట్లు మనం చేయాలి. ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు ఉంటాయి, అందులో 20 మంది విద్యారులకు కలిసి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కానీ అక్కడ అన్ని తరగతులకూ కలిసి 20 మంది విద్యార్థులుంటున్నారు. ఉండే ఒకరిద్దరు ఉపాధ్యాయులు ఏక కాలంలో అన్ని తరగతుల విద్యార్థులకు కలిపి 25 పాఠ్యాంశాలను బోధించాలంటే అది శాస్త్రీయంగా సాధ్యం కాని పరిస్థితి. అటువంటప్పుడు కమిటీలు వెళ్లి పిల్లలని ప్రశ్నించినప్పుడు వారు బాగా రాస్తారు, చదువుతారు అని ఊహించడం కూడా తప్పే. కాబట్టి మనం పంచాయితీకి ఒక మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేసుకొని

ప్రస్తుతం తల్లిదండ్రులు ఏరకమైన వసతులతో విద్యను కోరుకుంటున్నారో అటువంటి పరిస్థితులు ఆ పాఠశాలలో కల్పించాలి. తలిదండ్రులు కోరుకునే అన్ని రకాల కార్యకలాపాలు అందులో జరగాలి. ఆ విధంగా చేయగలిగితే ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సవినయంగా ఈ సభ ద్వారా మీకు తెలియజేసుకుంటున్నాను.

ఉదాహరణకు 2003-04లో ప్రైవేటు పాఠశాలల్లోని ప్రాథమిక ఎన్‌రోల్‌మెంట్ 29శాతంగా, ప్రభత్వ పాఠశాలల్లో 71 శాతంగా ఉంది. కానీ ప్రస్తుతం ఆ శాతం ప్రైవేటు పాఠశాలల్లో 74గా, ప్రభుత్వం పాఠశాలల్లో 26 శాతంగా ఉంది. నేను చెప్పిన గణాంకాలో కొంత వ్యత్యాసం ఉండొచ్చు. కానీ ప్రభుత్వం పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ శాతంలో ప్రతి సంవత్సరమూ తగ్గుదల కనిపిస్తుండగా, ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి సంవత్సరమూ పెరుగుతూ ఉంది. ప్రభుత్వం ఇన్ని వేలు ఖర్చు పెట్టినా, ఇంత వ్యవస్థ పనిచేస్తున్నా ఎందుకు మనం ఎందుకు అనుకున్న గమ్యాన్ని చేరుకోలేక పోతున్నాం, ప్రైవేటు పాఠశాలలు ఎలా చేరుకోగలుగుతున్నాయనే చిన్న విషయం మనం పరిశీలించినట్లయితే, ప్రాథమిక విద్య పురోగమిస్తుంది. ప్రైమరీ పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులూ పాస్ ఐతేనే ఫర్‌దర్ క్లాసులకు వెళ్లడానికి విద్యార్థి కార్యోన్ముఖుడవుతాడు. కానీ అతనికి ప్రాథమిక విద్యలో ఏవైనా సందేహాలుంటే, భయము, బెరుకు ఉంటే, ఆ విద్యార్థి పై చదవులకు వెళ్లకుండా మధ్యలోనే ఆగిపోతాడు. కాంట్రాక్టు లేబరుగానో, మరొక విధంగా చిన్న, చిన్న పనులు చేసుకుంటూ సమాజానికి అరాచక శక్తులుగా తయారయ్యే పరిస్థితి కూడా వస్తుంది. కాబట్టి మానవ వనరులను మనం వినియోగించడానికి సిద్ధాంతపరంగా వెళ్లాలని మీ ద్వారా నేను కోరుకుంటున్నాను. 2006 ఎన్‌రోల్‌మెంట్ శాతం 70.6 ఉంటే, అది 2011 సంవత్సరానికి 3.8కి తగ్గిపోయింది. కనుక తగ్గుదలకి, పెరుగుదలకి ఒక సర్వే చేయాల్సిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను. ఇందులో సమాజానికి కూడా భాధ్యత అప్పజెప్పాలి.

ఉదాహరణకి మధ్యాహ్న భోజన పథకం ఆమలుకు సంబంధించి ఏజెన్సీని తీసుకున్నట్లయితే అందులో కూడా రాజకీయాలు చొచ్చుకుపోతున్నాయి. పాఠశాలలను, దేవాలయాలను మనం ఎటువంటి రాజకీయ ప్రభావం లేని విధంగా తీర్చిదిద్దాలి. పాఠశాలల్లో రాజకీయాల ప్రమేయం ఉండడం వల్ల ఉపాధ్యాయులను టార్గెట్ చేసుకొని కార్యక్రమాలు నడుస్తున్నాయి. మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ బాధ్యతను ఏజెన్సీకి అప్పజెప్పినప్పుడు, దాన్ని పంచాయితీలు, ఎండిఓ సంబంధిత వ్యక్తులు దాన్ని పర్యవేక్షణ చేస్తారు. కానీ పాఠాలు చెప్పుకునే ఉపాధ్యాయులకు, ఏ కూరలను వండుతున్నారు, అది నాణ్యత ప్రకారం ఉందా లేదా, అక్కడ తప్పు జరుగుతుందా, లేదా అని చూసే అవకాశం ఉండదు. ఉపాధ్యాయులు మెనూ ప్రకారం భోజనం పెట్టించడానికి సహకరించగలుగుతాడు. కానీ ఏ చిన్న తప్పు జరిగినా వారిని సస్పెండ్ చేయడం, తిరిగి రీయిన్‌స్టేట్ చేసేప్పుడు వారిని ఎక్కడో 200 కి.మీ. ఉండే మారుమూల గ్రామాలకు బదిలే చేయడం ఎంతవరకు న్యాయమని ఈ సందర్భంగా మిమ్ములను ప్రశ్నిస్తున్నాను. విజయనగరం జిల్లా పార్వతీపురం మండలం, కృష్ణపల్లి అనే గ్రామంలోని పాఠశాలలోని హెడ్ మాస్టర్ శెలవులో ఉన్నారు. టి.విలో పిల్లలు మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు అస్వస్థలకు గురయ్యారని ఒక స్క్రోలింగ్ వచ్చింది, దాన్ని చూసి అధికారులు సదరు ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేశారు. ఆ విషయం ఒక అర్థగంటలో సద్దుమణిగింది, కానీ సస్పెన్షన్ రెండు నెలలు అమలైంది. మరలా రీవోక్ చేసినప్పుడు ఆ ఉపాధ్యాయుడిని పనిష్‌మెంట్ క్రింద పార్వతీపురం నుంచి 200 కి.మీ ఉండే ప్రాంతానికి బదిలీ చేశారు. ఇది ఏమి న్యాయం? అందులో ఆ ఉపాధ్యాయుని పాత్ర ఎంత అని

నేనడుగుతున్నాను. మధ్యాహ్న భోజనానికి, ఉపాధ్యాయుడికి సంబంధం ఏమిటని అడుగుతున్నాను. ఉపాధ్యాయులను చదువుకే పరిమితం చేయండని విద్యార్థి చట్టాలు చెపుతున్నాయి. అటువంటప్పుడు మమ్ములను ఇతర పనులకు వినియోగిస్తున్నారు. ఇటువంటి వన్నీ ఉపాధ్యాయులలో నమ్మకాన్ని, ఆత్మ స్థైర్యాన్ని, ఉత్సాహాన్ని తగ్గించే చర్యలుగా ఉంటున్నాయి. వాటిపైన ఒక పద్ధతిలో నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను. డ్రాపవుట్స్ జరుగుతున్నాయి, ఎందుకు ఇలా జరుగుతున్నాయని సర్వేలు జరుగుతున్నాయి, కానీ ఆ సర్వేల ద్వారా వచ్చిన ఫలితాలకు అనుగుణంగా మనం ఎలాంటి చర్యలు తీసుకున్నాం అనేది లేదు. కాబట్టి ఆ రకంగా కూడా చర్యలు తీసుకోవాలని కోరతున్నాను. పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలకు గ్రాంట్స్ ఇస్తున్నాం. టాయ్‌లెట్స్ కడుతున్నా, వాటిలోని కొన్ని లోపాల వల్ల అవి వాడకుండా నిరుపయోగంగా ఉంటున్నాయి. దానికి ఉపాధ్యాయునికి ఏమి సంబంధం ఉంది? సమాజం చేయూతనిస్తే ఏమైనా చేయగులుతాం కానీ, శానిటేషన్‌కు సంబంధించి పంచాయితీలు బాధ్యత తీసుకోవాలి. అదే విధంగా మున్సిపాలిటీ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు బాధ్యత తీసుకోవాలి. అప్పుడు ఉపాధ్యాలు తమకున్న జ్ఞానాన్ని వినియోగించి పిల్లలకు బాగా చదువు చెప్పి మంచి విద్యార్థులను సమాజానికి అందించగలుగుతారు. వారిని అన్నింటికీ బాధ్యులను చేయడం వల్ల మానసికంగా కలత చెందుతూ, వారు అనుకున్న రీతిలో పిల్లలకు సరిగా విద్యను అందించలేకపోతున్నారని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

విద్యలో క్వాలీటి రావాలంటున్నారు. క్వాలిటీ రావాలంటే, విద్యార్థి యొక్క బ్యాక్ గ్రౌండ్ పరిస్థితులు, తలిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజము, మనం కల్పించే సౌకర్యాలూ అన్నీ కలిపితేనే నాణ్యమైన విద్య వస్తుందని తెలియజేస్తున్నాను. కాబట్టి నాణ్యత రావడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి ఒక సైక్లిక్ ప్రాసెస్ కాబట్టి, ప్రభుత్వానికి మా మంతు సహకారం మేము అందిస్తాం. దయచేసి మేము ఇచ్చే సలహాలను, సూచనలను ఇన్‌పుట్ చేసుకొని మంచి విద్యను అందించడం కోసం, మంచి నవ్యాంధ్రప్రదేశ్ నిర్మించడం కోసం, మంచి కార్యక్రమాలను అందించడం కోసం మనందరం కలిసి పనిచేద్దామని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

చంద్రబాబునాయుడు గారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత ఇటీవల కొన్ని మిషన్స్‌ను ఏర్పాటు చేశారు. అందులో ప్రత్యేకంగా స్కిల్ అప్‌డేట్ కోసం ఒక మిషన్‌ను ఏర్పాటు చేశారు, దాన్ని మేము మనస్పూర్తిగా స్వాగతిస్తున్నాం. కానీ స్కిల్ అప్‌డేషన్ అనేది డిగ్రీ నుంచి కాకుండా ప్రాథమిక విద్యనుండే ప్రారంభం కావాలి. అది జరగాలంటే, పూర్వం వైండప్ అయిన పోస్టులైన క్రాఫ్ట్, డ్రాయింగ్ వంటి పోస్టులను భర్తీ చేయాలి. ట్రైనింగ్ అయిన గ్రాడ్యుయేట్‌లు చాలా మంది బయట ఉన్నారు, వారందరినీ మనం ఉపయోగించుకున్నట్లయితే మంచి ఫలితాలొస్తాయి. ఆ పోస్టులను డిఎస్సీ ద్వారా కానీ, ఇతర మార్గాల ద్వారా కానీ భర్తీ చేసుకున్నట్లయితే, స్కిల్ అప్‌డేషన్‌లో వారిని కూడా భాగస్వాములను చేసినట్లైతే మంచి ఫలితాలు వస్తాయని తెలియజేస్తున్నాను. విద్యార్థులకు మంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ-లెర్నింగ్ కానీ, కంప్యూటరు విద్య కానీ, అదే విధంగా బయోమెట్రిక్ పద్ధతి ద్వారా మధ్యాహ్న భోజన పథకంలో జరుగుతున్న లోపాలని సవరించడానికి ఉపయోగించడం వంటి వినూత్న కార్యక్రమాలను తీసుకొస్తున్నారు. వాటన్నింటినీ మేము స్వాగతిస్తున్నాం. కానీ మీరు ఆ కార్యక్రమాలను ప్రారంభించే ముందే ఉపాధ్యాయ సంఘాలను, శాసన మండలి సభ్యులను కలుపుకుంటే, మీరు ఇంటిగ్రేట్ కార్యక్రమాలల్లో ఏవైనా

లోపాలుంటే చర్చించి, వాటిని సవరించుకుని ఆ దిశగా ముందుగు వెలితే మంచి ఫలితాలొచ్చి ఆ పథకాలన్నీ విజయవంతం అయ్యే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

ప్రస్తుతం విద్యార్థుల యొక్క మెంటల్ మెచ్యూరిటి పెరిగింది. మనం పూర్వం ఉన్న పద్ధతుల్లోనే ఐదు సంవత్సరాలకు అడ్మిషన్ ఇవ్వడం వల్ల, మూడు సంవత్సరాలు రాగానే ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కెజిలు పెట్టడం వల్ల వారు ప్రైవేటు పాఠశాలల్లోని బస్సుల్లో తిరిగి అలవాటు కావడం వల్ల వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేరలేకపోతున్నారు. కాబట్టి దయచేసి మనం కూడా మూడు సంవత్సరాలకే అడ్మిషన్ ఇచ్చి ప్రి-ఎడ్యుకేషన్ పద్ధతిని అడాప్ట్‌చేసుకుని, తలిదండ్రులు కోరుకుంటున్న విధంగా ఆంగ్ల మాధ్యమాన్ని కూడా మన పాఠశాలలో ఇన్‌పుట్ చేసుకున్నట్లయితే మంచి ఫలితాలొస్తాయని మీ ద్వారా నేను మనవి చేసుకుంటున్నాను. అదేవిధంగా 1 నుంచి 8వ తరగతి వరకు పిల్లవాడికి 14 సంవత్సరాలు వచ్చేవరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలనే నిబంధన తీసుకువచ్చినట్లయితే, తప్పనిసరిగా ఈ సమాజం తమ పిల్లవాళ్లను తమ పాఠశాలల్లో చదివిస్తుందనే విధంగా పాఠశాలలు బాధ్యత వహిస్తాయని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రస్తుతం మోడల్ ఎలిమెంటరీ స్కూల్స్ కూడా మనకు అవసరమని పెద్దలు చెప్పారు, వాటి అవసరం చాలా ఉంది. కొత్త విధానాన్ని అనుసరిస్తూ, విద్యను రక్షించుకుంటూ నేటి బాలలనే రేపటి పౌరులుగా, సమాజానికి ప్రయోజనం చేకూర్చే వారిగా కృషి చేద్దామని మనవి చేస్తున్నాను. అన్నీ ప్రభుత్వ పాఠశాలలే అయినా, జెడ్పీ పాఠశాలలు, మున్సిపాలిటీ, పంచాయితీ పాఠశాలలకు వేరు వేరు మేనేజ్‌ంటులు ఉన్నాయి. యూనిఫార్ములను అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నాం. ఎయిడెడ్ పాఠశాలలకు ఇవ్వడం లేదు. వారు, వీరూ విద్యార్థులే. దయచేసి అటువంటి వ్యత్యాసాలు లేకుండా చేసి ప్రభుత్వం కల్పించే ప్రతి సౌకర్యాన్నీ అన్ని విద్యార్థులకు అందించినట్లయితే, ఆ విద్యార్థి మంచి పాఠశాలలో చదువుకునే అవకాశం కలుగుతుంది. ఇటీవల పాఠశాలల పని వేళలు మార్పు చేశారు. ఇతర రాష్ట్రాలు మార్పు చేయలేదు, కానీ వారు మనల్ని చూసి మార్పు చేయాల్సి వచ్చింది. కానీ మనం వాస్తవంగా ఆలోచించినట్లయితే, ఒక గ్రామంలోని విద్యార్థి పాఠశాలకు రావాలంటే, అతను ఎన్ని గంటలకు లేవాలి, ఎన్ని గంటలకు బయలుదేరాలి, ఎన్ని గంటల పాటు పాఠశాలలో ఉండాలి అనేది కూడా మనం ప్రాక్టికల్‌గా ఆలోచన చేయాలి. కాబట్టి పూర్వం పనివేలనే పాఠశాలలను కొనసాగించాలని, తిరిగి దానికి సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయమై ఒకసారి పునరాలోంచుకోవాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

ప్రతిసారి రేషనలైజేషన్ పద్ధతిని అమలు చేస్తున్నారు. దాని వల్ల కూడా ఉపాధ్యాయులు బాగా ఇబ్బందులు పడడం వల్ల అనుకున్న ఫలితాలు రావడంలేదు. రేషనలైజేయషన్ చెయ్యండి, కానీ 1 నుంచి 5వ తరగతి వరకు ప్రతి క్లాసుకు ఒక ఉపాధ్యాయుడు ఉండేట్టుగా చూసి, ఆరవ ఉపాధ్యాయుడు ఉన్నట్లయితేనే చెయ్యండి. కానీ ఉన్న ఇద్దరిలో కూడా రేషనలైజేషన్ చెయ్యడమనేది సరికాదని మనవి చేస్తున్నాను. విద్యార్థులు లేరని ఉపాధ్యాయులను తగ్గించొద్దు. ముందుగా ఉపాధ్యాయులను ఇస్తే విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉంటుంది, కనుక ఏది ముందు అనుసరించాలి అనే మీమాంశలో ఏదో విధంగా ముందడుగు వేస్తే తప్ప మనకు ఫలితాలు రావని ఈ సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

కొత్త సిలబస్‌ను పెట్టేప్పుడు కొంత విద్యాసంవత్సర అనుబంధంగా విద్యార్థి నేర్చుకునే విధంగా పెట్టగలిగినట్లయితే దాన్ని తప్పనిసరిగా స్వాగతించి ముందుకెళ్లే అవకాశం ఉంటుంది. బాలల హక్కుల కోసం, కేంద్ర ప్రభుత్వం, మానవహక్కుల సంఘాలు అనేక రకాల కార్యక్రమాలని సూచిస్తున్నారు. కానీ పాఠశాలల ద్వారా బాలల హక్కులను రక్షించగలుగుతున్నామని ఆలోచన చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పౌష్టికాహారం అందించడం, విద్య, రక్షణ వంటి అంశాలు బాలల హక్కులలో ఉన్నా మనం కొన్ని అంశాలనే వారికి అందించగలుగుతున్నాం. క్రీడారంగంలో వారి సామర్థ్యాలు మెరుగుపడడానికి మనం ఎటువంటి సహకారం అందించలేకపోతున్నాం. దాన్ని కూడా అలోచన చేయాలి. దండన లేని విద్యను అందించడం కోసం తలిదండ్రులు తమ సహకారం అందిస్తేనే ఆ కార్యక్రమం విజవంతం అవుతుంది. అన్ని చోట్ల దండన లేని విద్య అమలవుతోంది, కానీ మనం మానవతా విలువలు, ఉన్నత విలువలు పెరగాలంటే, మరికొన్ని అంశాలని మన పాఠ్యాంశాలల్లో చేర్చుకోవాలి. వేస్తున్న కమిటీలకు పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ, రాజకీయాలకు అతీతంగా పాఠశాలల బాధ్యత అంతా ఆ కమిటీలే నిర్వహించుకునే విధంగా, మధ్యాహ్నం భోజన పథకాన్ని ఉపాధ్యాలకు సంబంధం లేకుండా, ఎం.ఆర్.ఓ, ఎం.డి.ఓ, పాఠశాల కమిటీ వారు నిర్వహించేట్టుగా చేసినట్లయితే తప్పనిసరిగా మంచి ఫలితాలు వస్తాయని మీ ద్వారా నేను తెలియజేస్తున్నాను.

మ 1.20

మన ప్రాథమిక విద్యకు సంబంధించి ఈ రకమైన కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది. ఆరు నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెడుతూ 6500 సక్సెస్ పాఠశాలలను ప్రారంభించాము. వాటిలో మంచి ఫలితాలొచ్చాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక బాగా పెరిగింది. కానీ ప్రాథమిక స్థాయిలో సరైన పునాది లేకపోవడంవల్ల ఈ పిల్లలందరూ సరిగా ఫాలో కాలేకపోతున్నారు. కాబట్టి ప్రాథమిక విద్యలో మార్పులు తీసుకురావాలి. ఏదైనా కార్యక్రమం చేసినప్పుడు మా ఆలోచనలు, సూచనలు, సలహాలను మా మంత్రిగారు ఎప్పుడూ కూడా కనుక్కుంటున్నారు. అదే రకమైన సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా మా అయిదుగురు ఉపాధ్యాయ ఎం.ఎల్.సిలకు తల్లిదండ్రులు చెప్పిన విషయాలను పనికివస్తాయనే ఆలోచనతో సూచనలు, సలహాలుగా ఇస్తుంటాము. దయచేసి అందులో నుండి మీరు మంచి అనుకున్నది తప్పనిసరిగా అమలుచేసి నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో మంచి కార్యక్రమాలు చెయ్యడం కోసం, మా అందర్నీ భాగస్వాములుగా చెయ్యాల్సిందిగా కోరుకుంటున్నాను.

అలాగే కేంద్రం ప్రతిపాదించిన 24 గంటల విద్యుత్ సరఫరా అంశంలో మన రాష్ట్రం కూడా ఎంపికైంది. అయితే ఈ 70, 80 రోజులూ కూడా కోత లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే రాబోయే రోజులలో 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసే కార్యక్రమంలో మనకు విద్యుత్ కూడా మిగులుతుందని స్టాటిస్టిక్స్ చెప్తున్నాయి. కనుక అప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు, హైస్కూల్స్‌కు, కళాశాలలకు ఉచితంగా విద్యుత్‌ను సరఫరాచేస్తే మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను మరింత మెరుగ్గా తయారు చేయడానికి అవకాశముంటుంది కాబట్టి ఆ రకంగా చేయాలని మనవి చేస్తున్నాను.

ఉపాధ్యాయులు ఒకే ప్రాంతంలో, ఒకే స్థానంలో, ఒకే కేడర్‌లో పనిచేస్తే నిరాశా, నిస్పృహ వస్తుంది కాబట్టి వారి విద్యార్హతలకు తగినవిధంగా పదోన్నతులు రావాలంటే సర్వీసు రూల్స్ చాలా కీలకమైనవి. సర్వీసురూల్స్‌పై సుప్రీంకోర్టులో కేసుండడమేగాక, ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించకపోవడంవల్ల ఎం.ఇ.ఓలు, డిప్యూటీ డి.ఇ.ఓలు, డైట్ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్ స్థాయిలోనే పదోన్నతులు లేకుండా ఎక్కడిక్కడ ఉండిపోతున్నారు. కాబట్టి ఆ సర్వీసు రూల్స్‌ను తీసుకురావడానికి మీరు చేసే ప్రయత్నాలలో మేము కూడా కలిసి ఉంటామని తెలియజేస్తున్నాను. ఆ రూల్స్ తీసుకువచ్చి నిరాశ, నిస్పృహలతో ఉన్న ఉపాధ్యాయుడికి నూతనోత్సాహం ఇవ్వడం కోసం కృషి చెయ్యాలనీ, అలాగే పురపాలక సంఘాలలో కూడా సర్వీసు రూల్స్‌ను పొందుపరచాలని కోరుకుంటూ, ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు : అధ్యక్షా, ముందుగా నిన్న రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు పదవీ విరమణ వయసును 60 సంవత్సరాలకు పెంచడానికి ప్రయత్నించిన మానవవనరులశాఖామంత్రి గంటా శ్రీనివాసరావుగారికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఈరోజు సమాజంలో విద్యయొక్క ప్రాధాన్యత ఎంత పెరిగిందో మనకు తెలుసు. ఇటీవల తాలిబన్ల దాడికి గురైన పాకిస్తాన్ బాలిక 'మలాల' ఐక్యరాజ్యసమితిలో జరిగిన 193 దేశాల సమావేశంలో గంటసేపు మాట్లాడింది. ఆ అమ్మాయి మాట్లాడుతూ "A Teacher, a Book, a Pen, a Pencil can change the whole world" అని చెప్పింది. "ఒక ఉపాధ్యాయుడు, ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక పెన్సిల్ ద్వారా ఈ ప్రపంచాన్నే మార్చవచ్చు" అని అద్భుతమైన ఉపన్యాసాన్ని చేసింది. ఆర్థికశాస్త్రవేత్త అమర్త్యసేన్ ఇటీవల వ్రాసిన పుస్తకంలో ఒక మాట వాడారు. "Education is a great equalizer" సమాజంలో మనుష్యులను సమానం చేసే శక్తి విద్యకు మాత్రమే ఉన్నదని వారు చెప్పారు. ఈరోజు ప్రాథమిక విద్యకు సంబంధించి 17 పేజీల నోట్ మాకు పంపిణీ చేశారు. ఆ 17 పేజీల నోట్‌లో 14 పేజీలు మధ్యాహ్న భోజన పథకం ఎలా అందచేస్తున్నది వ్రాశారు. కేవలం మధ్యాహ్న భోజన పథకం ఒక్కటే ప్రాథమిక విద్యకాదు. మొత్తం ప్రాథమిక విద్యలో మధ్యాహ్న భోజనమనేది ఒక అంశం. అందుకని సూటిగా ఆరు అంశాలు మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మొదటిది, 2000 సంవత్సరంలో సర్వశిక్షా అభియాన్ ప్రారంభించారు. సర్వశిక్షా అభియాన్‌యొక్క ముఖ్య లక్ష్యం యాక్సిస్. పాఠశాలలను అందుబాటులో ఉంచడం. ఐదు కిలోమీటర్లలోపు హైస్కూలు, మూడు కిలోమీటర్లలోపు అప్పర్‌ప్రైమరీ పాఠశాల, ఒక కిలోమీటర్‌లోపు ఎలిమెంటరీ పాఠశాల ఉండాలని అందులో ప్రతిపాదించారు. బహుశా ఆరోజుకి అది కరెక్టు అయి ఉండవచ్చు. దీని ఫలితంగా ఎలిమెంటరీ పాఠశాల విస్తారంగా పెట్టేశారు. ఉదాహరణకి మా చిన్నతనంలో ఒకే పాఠశాల ఉండి, అందులో 150 మంది పిల్లలు చదువుకునేవారు. ఇవాళ ఆ గ్రామం వెళ్ళిచూస్తే ఒకే పాఠశాల అయిదు పాఠశాలలైంది. ఒకోచోట 20, 30 మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. కానీ 2014 సంవత్సరంలో తల్లిదండ్రులు కోరుతుంది

యాక్సెస్ కాదు, నాణ్యతను కోరుతున్నారు. అలాగే బస్సు, ఆటో ఎక్కించి అయినా నాణ్యమైన బడికి తమ పిల్లల్ని పంపించాలని తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఇందాక బాలసుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లుగా మండలంలో కనీసం ఒక పది నుంచి, పదిహేను స్కూల్స్‌ను మోడల్‌స్కూల్స్‌లా పెట్టి ఒక్కొక్క పాఠశాలకు అయిదు తరగతి గదులు, దానిచుట్టూ ప్రహరీగోడ, ఒక ఆంగ్ల ఉపాధ్యాయుడితోపాటు మొత్తం ఆరుగురు ఉపాధ్యాయులు, 150 మంది పిల్లలు ఉండే విధంగా కానీ చేసినట్లయితే ఖచ్చితంగా ఎలిమెంటరీ స్కూలు కూడా డెవలప్ అవుతుంది. 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 6000 హైస్కూల్స్ ఉంటే ఈరోజున 4000 హైస్కూల్స్‌లో పిల్లలు పెరిగారు. హైస్కూల్స్‌లో పిల్లలు పెరిగి ఎలిమెంటరీలో తగ్గిపోతున్నారు. మా పరిశీలనలో అర్థమైనవి ఏంటంటే హైస్కూళ్ళలో సుమారు 400 మంది పిల్లలు, 20 మంది ఉపాధ్యాయులు, ఒక హెడ్‌మాస్టర్, కంప్యూటర్ విద్య, ఆంగ్లభాషా భోదన ఉండడం, IIIT సీట్లు రావడం ఇలాంటి కారణాలతో హైస్కూల్స్‌లో పిల్లల సంఖ్య పెరుగుతోంది. కానీ ఎలిమెంటరీలో ఆకర్షణ కనబడడంలేదు. అందుకని తల్లిదండ్రులకు ఆ పాఠశాల విశ్వాసం కలిగించాలంటే ఒక 100 నుంచి 150 మంది పిల్లలుండే విధంగా, మండలానికి కనీసం 10 నుండి 15 పాఠశాలలు ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇది మొదటి సూచన.

రెండవ సూచన. 2010 సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీన 'జాతీయ విద్యాహక్కు చట్టం' అమలులోకి వచ్చింది. జాతీయ విద్యాహక్కు చట్టంలోనే లోపముందని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. 6 నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలు బడిలోనే ఉండాలని జాతీయ విద్యాహక్కు చట్టంలో చెప్పారు. అంటే ఆరు సంవత్సరాలదాకా బడిలో చేర్చవద్దని దాని అర్థమా? ఇవాళ తల్లిదండ్రులు రెండు సంవత్సరాల వయసు నుండే తమ పిల్లల్ని బడికి పంపుతున్నారు. అందుకే జాతీయ విద్యాహక్కు చట్టంలో 3 నుంచి 17 సంవత్సరాలలోపు పిల్లలు బడిలోనే ఉండే విధంగా మార్చడానికి మనం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావల్సిందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. విశాఖపట్నంలో టింఫనీ అనే స్కూలుంది. తల్లి గర్భిణీ అవగానే పుట్టబోయే పిల్లవాడికోసం అక్కడ అడ్మిషన్ వ్రాయించేవారు. 30 సంవత్సరాల క్రితం సంగతి నేను చెప్తున్నాను. ఇప్పుడు కూడా అలాగే ఉంది. ఎందుకంటే ఇవాళ పిల్లవాడు రెండున్నర, మూడు సంవత్సరాలు వచ్చేటప్పటికి ఎల్.కె.జి, యు.కె.జిలో చేర్చాలని తల్లిదండ్రులు వర్రీ అవుతుంటారు. కనుక విద్యాహక్కు చట్టంలో 3 నుంచి 17 సంవత్సరాలలోపు అని చేర్చేలా మంత్రిగారి ద్వారా కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి. అలాగే మన పాఠశాలల్లో కూడా ఎల్.కె.జి, యు.కె.జి అనేటటువంటి ప్రాసెస్‌ను ప్రారంభించాల్సిన అవసరముంది. మహిళా శిశు సంక్షేమ శాఖతో సమన్వయం చేసుకుని, అంగన్‌వాడీల ద్వారా ఎల్.కె.జి, యు.కె.జిలు కూడా పెట్టి ఆ చట్టాన్ని సవరణ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇక మూడో అంశం 'సర్వశిక్షా అభియాన్'. ఇది కొన్ని రంగాల్లో మంచి చేసింది. సర్వశిక్షా అభియాన్ ద్వారా సంవత్సరానికి రు.2500 కోట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు పెట్టాము. గత 15, 20 సంవత్సరాలలో రు.25, రు.30కోట్ల వరకు ఖర్చుపెట్టాము. పాతిక కోట్లు ఖర్చు పెట్టాక 59 శాతం ప్రభుత్వ రంగంలో, 41 శాతం ప్రైవేటు రంగంలో పిల్లలు మిగిలారు. అంటే ప్రైవేటు రంగానికి ఎక్కువ వెళ్ళిపోతున్నారు. అందుకే సర్వశిక్షా అభియాన్ ఎలా పనిచేయాలి? శిక్షణలకు సంబంధించి ఆలోచనలు చేయాల్సిన అవసరముంది. బడి తెరవగానే శిక్షణలు మొదలుపెడ్తున్నారు. అలాగాకుండా శిక్షణలేమైనా ఇవ్వాల్సి ఉంటే బడి జరిగే సమయంలో ఇవ్వకుండా సెలవులలోనే ఇచ్చే విధంగా మనం చూసుకోవాల్సిన అవసరముంది. అదీగాక సర్వశిక్షా అభియాన్‌యొక్క పనితీరు మొత్తాన్ని కూడా

సమీక్షించి, అది ఎలా పనిచేయాలి? ప్రాథమిక పాఠశాలల అభ్యున్నతికి, అవి అభివృద్ధి చెందడానికి ఏ విధమైన కృషిచేయాలి? వంటి ఆలోచన చేయాలని కూడా మీద్వారా  మంత్రిగారిని కోరుతున్నాను. ఇది మూడో అంశం.

మ. 01.30.

నాల్గవ అంశం State Council for Educational Research and Training (SCERT) (రాష్ట్రస్థాయి విద్యా పరిశోధన మరియు శిక్షణా మండలి) పాఠ్య పుస్తకాల తయారి గాని, కరిక్యులం తయారి గాని, శిక్షణలు గాని అది ఇవ్వాల్సి ఉంటుంది. కాని, అందులో సరైన ప్రొఫెసర్లు లేకపోవడం వల్ల అది పూర్తిగా బలహీనపడిపోయింది. రాష్ట్రస్థాయి విద్యా పరిశోధన మరియు శిక్షణా మండలిని బలోపేతం చేసి పాఠశాలకు కావాల్సినటువంటి ఇన్ పుట్స్ ఏవైతే ఉన్నాయో వాటిని ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎం.ఈ.ఓ.లకు సంబంధించి ఐదవ అంశం.  ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలకు సంబంధించి సుమారు ఆరు వందలకు పైగా మండలాలు ఉన్నాయి.  అందులో గత 15 ఏళ్లుగా ఐదు వందలకు పైగా ఎం.ఈ.ఓ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి.  దీనికి సంబంధించి ఉమ్మడి సర్వీసు రూల్స్ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది.  అక్కడ పెద్దగా పరిష్కారం వస్తుందని మేము భావించడం లేదు. అందుగురించి మంత్రిగారికి మా విజ్ఞప్తి ఏమిటంటే,  జిల్లా పరిషత్ ఉపాధ్యాయ సంఘాలను, ప్రభుత్వ పాఠశాలల సంఘాలను, మున్సిపల్ ఉపాధ్యాయ సంఘాలను కూర్చోబెట్టి ఎవరికి ఎంత శాతం ఇవ్వాలనే దానిమీద గౌరవ మంత్రి వర్యులు గనుక చొరవ తీసుకొని సుప్రీంకోర్టు అనుమతితో ఆ వివాదాన్ని పరిష్కరించగలిగితే ఎం.ఈ.ఓ. పోస్టులను అడ్‌హాక్ పద్ధతిలోనైనా భర్తీ చేయడానికి అవకాశం ఉంది.  గౌరవ మంత్రివర్యులు ఈమేలు చేసినట్లయితే, ఆయన విద్యార్థులకు గొప్ప మేలు చేసినట్లు అవుతుంది.  గ్రామ స్థాయిలో ఉన్నటువంటి పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, దుస్తుల పంపిణీ గాని ఎం.ఈ.ఓ.ల బాధ్యతనే ఉంటుంది.  దాదాపు ఐదు వందల చోట్ల పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు ఎం.ఈ.ఓ.లుగా అదనపు బాధ్యతలు చూస్తున్నారు.  అందుకని అడ్‌హాక్ పద్ధతిలోనైనా ఎం.ఈ.ఓ. పోస్టులను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.  అలాగే డైట్‌లను కూడా పటిష్టం చేయాలని కోరుతున్నాను.

పాఠశాల విద్యను ఎలా పటిష్టం చేయాలనేది గత ఐదారేళ్లుగా కోరుతున్న అంశం. కొంతమంది మేధావులు, విద్యా రంగంలో నిష్ణాతులైనటువంటి వారితో పాఠశాల విద్యను పటిష్టం చేయడానికి కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణను నివారించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిమీద కూడా ఒక కమీషన్‌ను నియమించి దానికి ఒక సమయాన్ని నిర్ణయించి ఆ రిపోర్టు తీసుకొని ఆ రిపోర్టు ఆధారంగా కూడా కొన్ని మార్పులు చేయడానికి అవకాశం ఉంటుంది.  అది కూడా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంత అవ్యవస్థలో కూడా బాగా, క్రియేటివ్‌గా పనిచేసే ఉపాధ్యాయులను గుర్తించి వారిని కూడా పాఠ్యపుస్తకాలు వ్రాయించడంలో ఎలా ప్రోత్సహించాలనే దానిమీద కూడా ప్రభుత్వం ఆలోచించాలని గౌరవ మంత్రి వర్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ అంగర రామమోహన్ (స్థానిక సంస్థలు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, ఈరోజు ప్రాథమిక విద్య మీద మాట్లాడేందుకు చర్చలో భాగస్వామ్యం కల్పించిందుకు మీకు నమస్కారాలు తెలియజేస్తూ, సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థి మీద సంవత్సరానికి పదిహేను వేలు ఖర్చు పెడుతున్నప్పటికీ సరైన విద్య రావడం లేదన్నారు అది వాస్తవం. ఎవరేమి చెప్పినను కొన్ని చోట్ల ఒక్కొక్క విద్యార్థికి ఇరవై వేలు కూడా ఖర్చవుతుంది. అయినా కూడా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. అందుకని ప్రాథమిక విద్యలో చాలా మార్పులు రావాల్సిన అవసరముందని కోరుతున్నాను. ప్రధానంగా ఇంగ్లీష్ మీడియం అవసరం రోజు రోజుకు పెరుగుతోంది. ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్య లేకపోవడం వల్ల కూడా చాలా వరకు విద్యార్థులు తగ్గిపోతున్నారని నేను నమ్ముతున్నాను. ఈరోజుల్లో ఇంగ్లీష్ భాషా అవసరం అన్ని రంగాల్లో కీలకంగా మారింది. ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి డిగ్రీ స్థాయి వరకు గ్రామాల్లో చదివాను కాని ఇంగ్లీష్ భాష మీద పట్టు లేదు. ఈరోజు ఎంతోమంది తోటి సోదరులు శ్రీ జూపూడి ప్రభాకర్ రావు గారి గాని, మిగతా సోదరులు చాలా మంది చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతుంటారు. నేను కూడా చిన్నప్పుడు కాన్వెంట్‌లో చదివి ఉంటే బాగుండేదేమో అని అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది. అందుకని ఇంగ్లీష్ మీడియం అనేది తప్పనిసరి అని నా సలహా.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 50 మంది ఉన్న చోట అమలు పరిస్తే బాగుంటుందని భావించాము. కానీ మా జిల్లాలో 50 మంది విద్యార్థులు ఉన్న స్కూళ్ల సంఖ్య పదిశాతం కూడా లేదు. ఈమధ్య కాలంలో మా జిల్లాలో చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యా తక్కువగా ఉందని చాలా పాఠశాలలు మూసివేయడం జరిగింది. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రాథమిక విద్యలో చాలా మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వాటిని ఆదర్శంగా తీసుకొని మన రాష్ట్రంలో విద్యార్థులకు చక్కటి విద్యనందించాలని కోరుతున్నాను. గ్రామాల్లో చిన్న, చిన్న పేటలో హరిజన వాడల్లో పాఠశాలలు పెట్టడం వల్ల కులాల్లో వైశమ్యాలు పెరిపోతున్నాయి. దీనిని కూడా పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రాథమిక పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల తల్లిదండ్రులకి ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రాథమిక పాఠశాలల్ని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. మారుమూల ప్రాంతాల్లో కూడా ఉపాధ్యాయులు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రతి ఇరవై మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కానీ ఉపాధ్యాయుల కొరత చాలా ఉంది. రెగ్యులర్‌గా డి.ఎస్.సి. వేసి ఉపాధ్యాయుల కొరత లేకుండా చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ మున్సిపల్ పాఠశాలల విద్యా ప్రమాణాల మీద కూడా తల్లిదండ్రులకు నమ్మకం కలుగడం లేదు. కాబట్టి అటువంటి పాఠశాలల మీద దృష్టి సారించాలని కోరుతున్నాను. ఎప్పుడు ప్రమాదం వస్తుందేమో అనే విధంగా కొన్ని చోట్ల పెంకుటిండ్లల్లో కూడా పాఠశాలలు నడుస్తున్నాయి. అటువంటి వాటిలో మౌలిక వసతులు పెంచుతూ వీటన్నింటి మీద ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకొని ప్రాథమిక విద్యను పెంపొందించే విధంగా కృషి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటు ముగిస్తున్నాను.

01.40 PM

డా. బచల పుల్లయ్య: అధ్యక్షా, ఈ రోజు జరిగిన చర్చ మీద ఒక నోట్‌ని, బంచ్ ఆఫ్ పేపర్స్‌ని ఇవ్వడం జరిగింది. ఈ పేపర్లు ఇప్పుడు ఇచ్చేదాని కన్నా, ఉదయం ఇచ్చి ఉంటే, లేదా నిన్న

సాయంకాలమే అజెండాతోబాటు ఇచ్చివుంటే బాగుండేదని ముందుగా మంత్రి గారికి నేను తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా విద్యను, వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాల మీద ఉంటుంది. ముఖ్యంగా రేపటి సమాజం బాగుండాలంటే, ఈనాటి విద్యార్థి యొక్క ప్రాథమిక విద్య చాలా బాగుండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అటువంటి సమాజాన్ని మనమందరం కోరుకుంటున్నాం. కాబట్టి, ప్రాథమిక విద్య మీద, ప్రాథమిక విద్య ఉన్నటువంటి విద్యాలయాల మీద ఎక్కువ దృష్టి సారించాల్సిన అవసరముందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా మనం ఒక్కసారి 2014-2015 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు పరిశీలించినట్లయితే దాదాపుగా రూ.12,000 కోట్ల పైచిలుకు ప్రాథమిక విద్యకు కేటాయించడం జరిగింది. ఇది చాలా సంతోషించదగ్గ విషయం. అయితే, డబ్బును ఎక్కువ పరిమాణంలో అలాట్ చేశాము గానీ, అందులో సమస్యలేమన్నా ఉన్నాయా, సాధకబాధకాలేంటి అనేది కూడా ఆలోచించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, విద్యకు సంబంధించి పలు స్కూళ్ల పరిస్థితులను గురించి చాలా మంది మిత్రులు చెప్పడం జరిగింది. ఏ తల్లిదండ్రి అయినా కూడా పిల్లవాణ్ణి ఏ స్కూల్లో చేర్పిస్తాడంటే, ఏ స్కూల్లో క్రమశిక్షణ ఉంటుందో, ఏ స్కూల్లో విద్య బాగుంటుందో ఆ స్కూలునే ఎంపిక చేసుకుంటారనేది సాధారణమైన విషయం. మనం కూడా అంతే. పిల్లల్ని ఎక్కడ చేర్పిస్తామంటే ఎక్కడైతే విద్య బాగుంటుందో, ఎక్కడైతే క్రమశిక్షణ బాగుంటుందో అది ఆలోచించి, అక్కడ చేర్పించినట్లయితే మన పిల్ల వాడు హ్యాపీగా బయటకు రాగలుగుతాడు అని చాలా మంది తల్లిదండ్రులు ఆలోచిస్తారు. అది సహజం.

అధ్యక్షా, నేను కడప జిల్లాలోని దువ్వూరు మండలంలో ఒక స్కూలుకి వెళ్లాను. అక్కడ ముదిళ్లపల్లి అనే గ్రామంలో ఉన్న స్కూలును గమనించినట్లయితే – సహజంగా పిల్లవాడిని స్కూలుకి పంపించే క్రమంలో తల్లి ఉంటే, పిల్ల వాడు నేను స్కూలుకు వెళ్లను, ఇంట్లోనే ఉంటాను అని ఏడుస్తాడు. అయితే, ఆ ఊర్లో నేను గమనించిన విషయమేమంటే – పిల్లవాణ్ణి నువ్వు ఇంట్లో ఉండు, స్కూలుకు వద్దు అని తల్లి అంటే, పిల్లవాడు మాత్రం ఏడుస్తూ నేను ఖచ్చితంగా స్కూలుకు పోతాను అనేటటువంటి అభిప్రాయాన్ని ఆ పిల్లవాడు చెప్పినప్పుడు, నిజంగా మాకు చాలా సంతోషం వేసింది. అంటే ఇంట్లో పరిస్థితుల కన్నా, పరిసర ప్రాంతాల కన్నా స్కూల్లో ఉన్న ఆప్యాయత బాగున్నట్లయితే పిల్లవాడు ఇంటికన్నా స్కూలునే ప్రిఫర్ చేస్తాడనేది సుస్పష్టంగా మాకు అర్థమయ్యింది. మరొక్కసారి పెద్దలు ప్రైమరీ విద్యలో ఉన్న సమస్యలను చెప్పడం జరిగింది. కొన్ని పాఠశాలలను మనం గమనించినట్లయితే, చాలా చోట్ల సింగిల్ టీచర్లుండే సమస్య ఉంది. ఒకవేళ ఏదైనా గవర్నమెంట్ రూల్స్ ప్రకారంగా అక్కడ పనిచేసే టీచరు సెలవు పెడితే, స్కూలుకు తాళం వేసి ఇంటికి వెళ్లాల్సిన అవసరమేర్పడుతోంది. ముఖ్యంగా మీ ద్వారా నేను మంత్రి గారికి తెలియజేసేదేమంటే – 5 వ తరగతి వరకు క్లాసులు ఉన్న చోట్ల, ఒకే టీచర్ అన్ని సబ్జెక్టులు చెప్పాలంటే చాలా కష్టమౌతోంది. కాబట్టి, కనీసం సబ్జెక్టుకు ఒక్కరి చొప్పున గానీ, లేదా కనీసం ముగ్గురు టీచర్లనైనా అక్కడ నియమించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఈ మధ్యకాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియాన్ని ఇంట్రడ్యూస్ చేశారు. ఆ ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం పిల్లల్ని కలిపి కూర్చోబెడితే, మరి టీచర్లు ఇంగ్లీషులో చెప్పాలా, తెలుగులో చెప్పాలా అన్నది కొంత ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి ఉంది. కాబట్టి,

తప్పనిసరిగా ఇంగ్లీషు మీడియం విద్యార్థులుంటే, వారికి ఇంగ్లీషులోనూ, తెలుగు మీడియం విద్యార్థులుంటే, వారికి తెలుగులోనూ బోధించేలా చూడాల్సిన బాధ్యత మన మీద ఉందని నేను మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇందాకే చాలా మంది పెద్దలు చెప్పారు. రేషనలైజేషన్ పేరుతో ఎక్కడైతే స్ట్రెంగ్త్ తక్కువగా ఉంటుందో, ఆ స్కూళ్లని మూతవేయండని ప్రభుత్వం చెప్పడం జరుగుతోంది. నేను మంత్రి గారిని కోరేదేమంటే – అయ్యా, వేలికి దెబ్బ తగిలితే, ఆ చెయ్యంతా కట్ చేయండనే పద్ధతిలో కాకుండా, ఆ స్కూల్లో స్ట్రెంగ్త్ ఎందుకు తక్కువగా ఉంది? ఏ పద్ధతులు మనం పాటించినట్లయితే ఆ స్కూల్లో స్ట్రెంగ్త్‌ని పెంచగలుగుతామనే విషయాన్ని ఆలోచన చేసి, ఇమ్మీడియట్‌గా ఇప్పటికిప్పుడు ఆ స్కూళ్లను మూతవేయడం కాకుండా, కనీసం ఒక్క సంవత్సరంపాటైనా టీచర్లకి ట్రైనింగ్ ఇచ్చి, ఆ స్కూళ్లలో స్ట్రెంగ్త్‌ని ఇంప్రూవ్ చేయడానికి అవకాశమిచ్చి, ఆ తరువాత కూడా ఆశించిన ఫలితాలు రాకుంటే క్లోజ్ చేసినా బాగుంటుంది. కాబట్టి, ఇప్పటికైతే ఒక సంవత్సరం పాటు కంటిన్యూ చేయమని మంత్రి గారిని కోరుతున్నాను.

అదేవిధంగా ఒక్కసారి వాస్తవాలను గమనించినట్లయితే చాలా మంది చెప్పారు. అన్ని స్కూళ్లలో ప్రభుత్వ నియమాల ప్రకారం వాటర్ సప్లై ఖచ్చితంగా ఉండాలి. ఇప్పటికీ కూడా చాలా స్కూళ్లలో త్రాగునీటి సరఫరా లేదనే నిజాన్ని గ్రహించాలని నేను మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మీరొక్కసారి గమనించినట్లయితే, అనంతపురం జిల్లాలో ముదిగుబ్బ అనే ఒక ప్రదేశం ఉంది. అక్కడ స్కూలుకు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో వాటర్ సప్లై బాగుంది గానీ, స్కూలుకు మాత్రం వాటర్ సప్లై లేదు. నేను ఆ స్కూలుకు పోయినప్పుడు అడిగాను. మరి మధ్యాహ్న భోజన పథకం ఇక్కడ అమలౌతోంది కదా, నీళ్లు లేకుండా పథకాన్ని ఎట్లా అమలు చేస్తున్నారని అడిగాను. ఎలాగోలా, అటెండర్లతోగానీ, వాచ్‌మెన్‌తో గానీ దూరం నుండి నీళ్లు తెప్పించే పరిస్థితి ఈ రోజుక్కూడా అక్కడ ఉంది. నేను హెడ్మాస్టరుతో, లోకల్ సర్పంచ్‌తో కూడా మాట్లాడటం జరిగింది. వారం రోజుల్లో మంచినీటి సదుపాయం కల్పిస్తామని వారు చెప్పడం జరిగింది. ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే – వాటర్ సప్లై లేకుండా ఉన్న స్కూళ్లు ఇంకా చాలా ఉన్నాయనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా కడప జిల్లాలో బద్వేలు అనే ప్రాంతముంది. అక్కడ హరిజనవాడ ఉంది. దాని పేరు లక్ష్మీపురం. అక్కడ ఒక స్కూలుంది. ఆ స్కూలుకు వాటర్ సప్లై లేదు. వాటర్ కావాలనంటే దాదాపు 2 కిలో మీటర్లు దూరం నుండి వాటర్ తీసుకువచ్చే పరిస్థితి ఏర్పడింది. రెండు, మూడు రోజులు వాటర్ అక్కడ నిల్వ వుంచి, అవి అయిపోయాక మళ్లీ తీసుకువచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి, ఇటువంటి సమస్యలు చాలా ఉన్నాయి కాబట్టి, మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేసేదేమంటే – తప్పనిసరిగా అన్ని స్కూళ్లలో ఇప్పటికైనా ఒక ప్రోగ్రాం తీసుకువచ్చి, ఖచ్చితంగా ప్రతి స్కూల్లోనూ వాటర్ సప్లై ఉండే విధంగా చూడాలని కోరుతున్నాను.

అదేవిధంగా అధ్యక్షా, చాలా స్కూళ్లలో మౌలిక వసతులు చాలా తక్కువగా ఉన్నాయి. అటెండర్లు లేరు, నైట్ వాచ్‌మెన్లు లేరు. వాచ్‌మెన్ పరిస్థితులను గమనించినట్లయితే, అనంతపురం జిల్లాలో ఒక సంఘటన జరిగింది. ఆ జిల్లాలో రాయదుర్గం ఏరియాలో పల్లేపల్లి అనే ఒక ఊరుంది. ఆ గ్రామంలో ఉన్న స్కూల్లో టీచర్లు గానీ, హెడ్మాస్టరు గానీ సాయంత్రం ఆరు, ఆరున్నర వరకూ ఉండి బీగాలు వేసి ఇళ్లకు వెళ్లిపోతారు. అక్కడున్న పరిస్థితి ఏమంటే – టీచర్లు బీగం వేసి ఇంటికి పోయిన తరువాత, ఆ స్కూల్లో ఉన్నటువంటి కంప్యూటర్లని అర్థరాత్రి పూట ఒక దొంగ ఎంత

హ్యాపీగా దొంగిలించుకుపోయాడంటే, అక్కడికొక బండిని తీసుకొచ్చి, ఉన్న కంప్యూటర్లని బండిలో వేసుకుని వెళ్లిపోయాడు. అంటే దొంగ ఎంత హ్యాపీగా దొంగతనం చేశాడంటే, ఈ నైట్‌వాచ్‌మెన్ లేకపోవడం వల్ల ఈ దొంగతనాలు జరుగుతున్నాయనే అంశాన్ని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అంటే కనీసం ఒక వాచ్‌మెన్ ఉండాలి. అతను కుంటోడో, గుడ్డోడో ఎవడన్నా గానీ ఒక వాచ్‌మెన్ ఉన్నట్లయితే తప్పనిసరిగా దొంగ ఫ్రీగా దొంగతనాలు చేయడానికి అవకాశముండదనే విషయాన్ని గ్రహించాల్సిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా స్వీపర్లు గానీ, టాయ్‌లెట్ సౌకర్యం గానీ ఇవన్నీ కూడా స్కూళ్లలో కల్పించాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా సూపర్‌విజన్ విషయాన్ని చూస్తే, ఈ మధ్యకాలంలో ఈ స్కూళ్లలోని వసతుల్ని గానీ, విద్యాబోధన వంటి విషయాలపై పర్యవేక్షణ బాధ్యతలు ఎంఇఓలకు అప్పగించారు. దాదాపుగా మనకు తెలిసిన సమాచారం మేరకు 80 నుండి 85 శాతం వరకు ఎంఇఓలు లేరు. అంగన్‌వాడీలు ఇంచార్జులుగా ఉన్నారు. ఈ మధ్యకాలంలో ఒక మెమోనో, సర్క్యులరో ప్రభుత్వం వారు జారీ చేశారు. అంటే ఆ మండలంలో ఎవరైతే సీనియర్ హెడ్మాస్టరు ఉంటారో, వాళ్లకి ఖచ్చితంగా ఎంఇఓ ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించండని ఒక సర్క్యులర్ జారీ చేశారు. కొంతమంది, అయ్యా! మాకిది ఇష్టం లేదు మొర్రో అని అంటున్నా, ఒప్పుకోవడం లేదు. మీరు ఖచ్చితంగా ఇంచార్జ్ బాధ్యతలు తీసుకోవాల్సిందే అని చెబుతున్నారు. కాబట్టి, నేను మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే – ఇష్టం లేకుండా పని అప్పగించడం కంటే, ఇష్టమున్న వ్యక్తికి పని అప్పగించడం జరిగితే ఆ పని విధానం కూడా మెరుగ్గా ఉంటుందని చెప్పదల్చుకున్నాను.

అధ్యక్షా, నేను నిన్ననే సెక్రటేరియట్‌కు వెళ్లాను. అక్కడ దాదాపు 20, 25 మంది కాబోయే టీచర్లు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు దగ్గర బయట నిలబడి ఉన్నారు. ఏమయ్యా, మీరు ఈ విధంగా ఇక్కడికొచ్చారేంటి, పరిస్థితేమిటని అడిగాను. అందుకు వాళ్లు, సార్ మేం మోడల్ స్కూళ్లలో సెకండ్ టైం అపాయింట్ అయ్యే టీచర్లం, మా పరిస్థితేంటో మాకు అర్థం కావడం లేదు. మాకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఎప్పుడిస్తారనేది కూడా తెలియడం లేదని, ఆ 20, 25 మంది టీచర్లు అక్కడ వేచి ఉండే పరిస్థితి ఉందనేది నేను మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.1.50

అధ్యక్షా, మోడల్ స్కూల్స్‌లో రెండవసారి అపాయింట్ అయిన వాళ్లకు మనం ఆర్డర్స్ ఇస్తామా? లేదా? ఈనాడు మనం గమనించినట్లయితే, తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వారికి సెకండ్ టైం అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇప్పటికే ఇచ్చేశారు. ఎవరికైతే అర్హతలున్నాయో వాళ్లందరిని మన చుట్టూ తిప్పుకోకుండా, మన కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వాళ్లకు ఆర్డర్స్ ఇచ్చినట్లయితే లక్షణంగా వెళ్లి పని చేసుకుంటారని ఈ సందర్భంగా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది కాని చాలా ఆదర్శ పాఠశాలలకు ఉపాధ్యాయులు లేరనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ఆదర్శ పాఠశాలల్లో పనిచేయడానికి వచ్చిన వాళ్లకు కూడా సర్వీస్ రూల్స్ లేకపోవడంతో వాళ్లకు రావలసిన బెనిఫిట్స్ రాకపోవడంతో చాలామంది బాధ పడుతున్నారు కాబట్టి, మోడల్ స్కూల్స్‌లో పని చేసే

వారికైతేనేమి, మున్సిపల్ స్కూల్స్‌లో పనిచేసే వారికైతేనేమి సర్వీస్ రూల్సును ఫ్రేమ్ చేసినట్లయితే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా, ఏయిడెడ్ స్కూల్స్‌ల్లో, కాలేజీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గాని, అధ్యాపకులకు గాని పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచుతామనే సమాచారాన్ని ఇదే సభలో ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు చెప్పిన దాని ప్రకారం అన్న మాటను నిలబెట్టుకున్నందుకు ఉపాధ్యాయ, అధ్యాపక లోకమంతా కృతజ్ఞత తెలియజేస్తున్నది. అయితే, నిన్న రాత్రి ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సును పెంచుతున్నట్లు టీవీలో స్క్రోలింగ్‌లో వచ్చేసరికి అధ్యాపకులకు రాదా అని మాకు ఫోన్లు చేస్తున్నారు. జూనియర్ కాలేజీల్లోనూ, డిగ్రీ కాలేజీల్లోనూ పని చేసేవారికి అవకాశం ఉందా? లేదా? అని ఫోన్లు చేస్తున్నారు. స్కూల్స్‌లో కాని, జూనియర్ కాలేజీలలో కాని, డిగ్రీ కాలేజీల్లో కాని పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకులందరికీ వర్తింప చేస్తామని మంత్రి గారు చెప్పిన మాటనే మేము వాళ్లకు తెలియజేస్తున్నాము.

ఏయిడెడ్ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు కూడా రెగ్యులర్ వాళ్ల మాదిరిగానే అర్హతలున్నాయి. టీచర్లుగా రెగ్యులర్‌గా వాళ్లు పని చేస్తున్నారు కాబట్టి ఏయిడెడ్ పాఠశాలలను కూడా '010' కింద తీసుకువచ్చినట్లయితే వారందరికి కూడా ఫస్ట్ తారీఖునే జీతాలు వచ్చి కచ్చితంగా వారు కూడా సంతోషంగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి దానికి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతూ, మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటూ, విరమించుకుంటున్నాను.

శ్రీమతి బలశాలి ఇందిర (నామినేటెడ్) : అధ్యక్షా, ఈరోజు ప్రాథమిక విద్య మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

అధ్యక్షా, ప్రతి బిడ్డా తల్లి ఒడిలో ఉండి బయట ప్రపంచాన్ని చూసేది కొంత అయితే, తల్లి ఒడిలో నుంచి ప్రాథమిక విద్య ద్వారా పాఠశాలకు వచ్చి చాలా పెద్ద ప్రపంచాన్నే చూస్తారు. మన ప్రభుత్వాలు పిల్లల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దాలి, వాళ్ల యొక్క ఆరోగ్యాలను మెరుగ్గా ఉంచాలనే ఉద్దేశ్యంతో అంగన్‌వాడీ అనే కార్యక్రమాన్ని పెట్టి వాటి ద్వారా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా మంచి క్రమశిక్షణను కూడా అలవాటు చేసే విధంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. అయితే ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అంగన్‌వాడీ సెంటర్లలో చదువుతున్న పిల్లలను ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు హైజాక్ చేసి తమ పాఠశాలలవైపు మళ్లించడం జరుగుతోంది. తద్వారా ఆ పిల్లల తల్లిదండ్రులు కొంత వరకు అంటే మూడవ తరగతి వరకు తమ పిల్లలకు బూట్లు కట్టి, టై కట్టి, యూనిఫార్మ్ వేసి ప్రైవేటు పాఠశాలలకు పంపించగలుగుతున్నారు. కాని, ఐదు, ఆరు తరగతుల దగ్గరకు వచ్చేసరికి ప్రైవేటు స్కూళ్ల యొక్క ఫీజులను భరించలేక మరల ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడంతో పిల్లల యొక్క మైండ్ సెట్ పాడైపోయి విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి కాబట్టి, మనం ప్రాథమిక స్థాయిలోనే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించే విధంగా కొన్ని మార్పులు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను.

అధ్యక్షా, పిల్లలకు ఒక్క చదువు మాత్రమే ముఖ్యం కాదు. వాళ్ల మానసిక వికాసానికి అవసరమైన అనేకమైన కార్యక్రమాలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. మా చిన్నతనంలో డ్రిల్ టీచర్లు ప్రత్యేకంగా ప్రతి పాఠశాలలో ఉండేవారు. అలాగే, క్రాఫ్ట్

టీచర్స్ ఉండేవారు. వాళ్లు పిల్లలకు ఏది ఇష్టమైతే ఆ కార్యక్రమాలలో ఇన్‌వాల్వ్ చేయడానికి ఒక ప్రయత్నం చేసేవాళ్లు. పిల్లల చేత పాటలు పాడించడం, లేదా చిన్న, చిన్న వేషాలు వేయించడం లేదా క్రాఫ్ట్ అంటే తోట పని చేయించడం, కుట్లు, అల్లికలు నేర్పించడం ద్వారా ఎవరికిష్టమైన రంగంలో వాళ్లు ముందుకు వెళ్లడానికి, దానిని వృద్ధి చేసుకోవడానికి చిన్నతనం నుండే ఒక రకమైన ఉత్సుకతను పెంపొందించవలసిన అవసరం ఉంది. ఈ రకమైన ఎక్స్‌ట్రా కల్చరల్ యాక్టివిటీస్‌ను ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు చేస్తున్నందువల్ల తల్లిదండ్రులను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. ఎందుకంటే.. చిన్న, చిన్న వాళ్లు కూడా చిన్నగా ఒక స్కూల్‌ను పెట్టడం, తద్వారా వార్షికోత్సవం అని చెప్పి పిల్లల చేత డాన్సులు వేయించడం, రకరకాల కార్యక్రమాలు చేయించడం వంటి వాటిని పిల్లల తల్లిదండ్రులు చూసి మురిసిపోవడం జరుగుతోంది. మా పిల్లలు డాన్సులు వేస్తున్నారు, బాగా నేర్పుతున్నారు అని అనుకుంటున్నారు తప్ప విద్య ఎంత వరకు అందుతుందనేది తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి, డిఎస్సీ, టెట్ ద్వారా ఫిల్టర్ చేసి అర్హత కలిగిన మేధావులైనవంటి వాళ్లను టీచర్లుగా ఎంపిక చేసి ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తుంది. వీరు ఇచ్చే విద్య ముందు ప్రైవేటు స్కూల్స్‌లో నేర్పే విద్య ఎందుకూ పనికిరాదు. ప్రైవేటు పాఠశాలల్లో 10 తరగతి కూడా పాస్ కాని వాళ్లు, ఇంటర్ పాస్ కాని వారు వచ్చి అక్కడ ఏవో రెండు ఇంగ్లీషు ముక్కలు చెబుతుంటే అది చూసి తల్లిదండ్రులు ఆకర్షితులై వారి పిల్లలను తీసుకెళ్లి అక్కడ జాయిన్ చేసి కొంత కాలం తరువాత వాళ్లు అడిగే ఫీజులు భరించలేక మరల ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడం వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుంది కాబట్టి ఈ రకమైన మార్పును మనం ప్రాథమిక స్థాయి నుండే తీసుకుంటే బాగుంటుందనేది నా ఉద్దేశ్యం. ఎందుకంటే.. నేను ఒక ఉపాధ్యాయుడి కూతిరిని. మా నాన్న గారు టీచర్‌గా చేశారు. అయన ఎక్కడ పనిచేసినా ఏకోపాధ్యాయుడిగానే వెళ్లేవారు. అయితే, ఆయన వెళ్లిన ప్రతిచోట కూడా ఒక పది మంది టీచర్లను ప్రభుత్వం అపాయింట్ చేసే విధంగా అవసరాన్ని అక్కడ సృష్టించేవారు. ఎలా అంటే.. పిల్లల చేత రకరకాల నాటకాలు వేయించడం, బుర్రకథలు చెప్పించడం, అక్కడున్నటువంటి యూత్‌ను పోగుచేసి వాళ్లందరికి సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పించడం ద్వారా పిల్లలను ఆకర్షించేవారు. టీచర్‌గా ఉన్నా ఆయన ఎప్పుడూ పిల్లలకు దగ్గరగా ఉండే వారు. పిల్లలు కూడా ఆయన చుట్టూ మూగి మా మాస్టారు, మా మాస్టారు అంటూ ఆయన చుట్టూ తిరుగుతుండే వారు. ఇది అందరికీ సాధ్యమవుతుందని కాదు. కాని, అలాంటి యాక్టివిటీస్‌ను పెట్టడం వల్ల పిల్లలు కూడా స్కూల్ అంటే భయం లేకుండా, టీచరంటే భయం లేకుండా స్కూల్‌కు వెళ్లాలి, స్కూలుకు వెళితే చక్కగా ఆడుకోవచ్చనే ఒక వాతావరణాన్ని అక్కడ సృష్టించడం వల్ల పిల్లలు కూడా స్కూల్‌కు సక్రమంగా వచ్చేవారు. అక్కడ నూరు శాతం ఫలితాలు కూడా వచ్చేవి.

అధ్యక్షా, ఇంకా ముఖ్యంగా చెప్పవలసిన విషయం ఏమిటంటే.. ఏయిడెడ్ స్కూల్స్‌లో కూడా ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారి పిల్లలే చదువుతుంటారు. ఈ ఏయిడెడ్ స్కూల్స్‌కు ప్రభుత్వం అరకొరగా టీచర్లనైతే ఇవ్వగలుగుతుంది కాని అంతకుమించి ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి సహకారాన్ని అందించలేకపోవడమనేది శోచనీయమైన విషయం. నేను కూడా ఒక ఏయిడెడ్ పాఠశాలలోనే చదువుకున్నాను. మా నాన్న గారు ఎక్కడో పని చేసేవారు కాబట్టి వేరే వాళ్ల ఇంట్లో ఉంటూ ఏయిడెడ్ స్కూల్లో చదువుకునే దాన్ని. స్కూల్ డ్రస్ లేదని ప్రతిరోజూ ఒక దెబ్బ తినేదాన్ని ఆ రోజుల్లో. టీచర్లు స్కూల్ డ్రస్ వేసుకురమ్మనేవారు. నేను ఉండేది వేరే వాళ్ల ఇంట్లో అయినందున వాళ్లను స్కూల్ డ్రస్‌ను కూడా ఎలా అడుగుతాను? అటువంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు ఆ పసి పిల్లల

మనస్సుల్లో ఒక విధమైన ఘాతం ఏర్పడుతుంది. న్యూనతకు లోనవుతారు. ఏయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్నంత మాత్రానా వారు ఎవరి బిడ్డలో కాదు. వారు కూడా మన బిడ్డలే కాబట్టి వారికి కూడా ప్రభుత్వం తరఫున ఉచిత పుస్తకాలు, స్కూల్ డ్రస్‌లను పంపిణీ చేసి వారికి కొంత సదుపాయాన్ని కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, టీచర్లు కూడా మేము ఉద్యోగస్థులం కాబట్టి గడచిపోతుందనే విధంగా కాకుండా, ఏదో ఉదర పోషణార్థం ఉద్యోగం అన్నట్లుగా కాకుండా ఒక సామాజిక కార్యకర్తగా తన చుట్టూ ఉన్న సమాజం పట్ల ఒక స్పృహతో పనిచేసినప్పుడు కచ్చితంగా ఆయన దగ్గర చదివినటువంటి విద్యార్థులు కాని, ఆయన చుట్టూ ఉన్న సమాజం కాని అభివృద్ధికి నోచుకుంటుంది. అటువంటి మానసికమైనటువంటి దృఢత్వాన్ని, ఆర్ద్రతను కలిగి ఉండాలని నా ఉద్దేశ్యం. కచ్చితంగా టీచర్లు అలాంటి భావంతోనే ఉంటారు అధ్యక్షా.

మ.2.00

ఖచ్చితంగా ఉపాధ్యాయులనేసరికి ఆ రకమైన భావనతో ఉంటారు. ఎయిడెడ్ స్కూల్స్‌లో చదివిన వారికి ఫీజు రీయంబర్సుమెంట్ గానీ, కార్పొరేట్ కాలేజీలలో సీట్లు కానీ వినియోగించుకోలేకపోతున్నాము. దానిని కూడా ఆలోచించి తగు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఎంతోకొంత ఉన్నత స్థితిలో ఉన్నవారి పిల్లలు కార్పొరేట్ స్కూల్సులో చదవగలుగుతారు గానీ, అన్ని విధాలుగా వెనకబడిన వారు మాత్రమే ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతారు. మనకున్న ఆస్తి, వనరులు బిడ్డలే కాబట్టి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటి ప్రాథమిక విద్య అనే అంశం మీద చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇంతవరకూ పెద్దలు చాలామంది అనేక అమూల్యమైన సూచనలు చేశారు. వాటితో నేను ఏకీభవిస్తూ, కొన్ని విషయాలను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకురాదల్చుకున్నాను. ఇప్పుడున్న విద్యావ్యవస్థలోని బలహీనతలు, లోపాలను మెరుగుపరచవలసిన అంశాలను గురించి మనం వ్యాఖ్యానించడమే కాకుండా విద్యావ్యవస్థను ఎలా మార్చాలనేదానిపై మన ఆలోచన, ప్రభుత్వ విధానంగానూ ఉండాలని కోరుతున్నాను. మంత్రిగారు ఇచ్చినటువంటి నోట్‌లో యూనివర్సల్ ఎక్సెస్ టు స్కూల్ ఎడ్యుకేషన్, ఎన్‌రోల్‌మెంట్, డ్రాపౌట్స్, ఉపాధ్యాయుల విద్యార్థుల నిష్పత్తి, పరీక్షలు, ఫలితాలు, సంస్కరణలు, మధ్యాహ్న భోజన పథకం, ఎస్‌ఎస్‌ఏ వంటివన్నీ హెచ్‌ఆర్‌డి కిందకు వస్తాయి. విద్యను కొనుక్కోగలిగినటువంటి వారు ఎక్కడికైనా వెళ్లి విలువైన విద్యను కొనుక్కోగలుగుతున్నారు. విద్యను కొనుక్కునే శక్తి లేని వారు కనీసం మధ్యాహ్నం భోజనమైనా దొరుకుతుందని ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారు. ఈ పరిస్థితులలో మనం విద్యను సమాజంలో అత్యంత కీలకమైన సబ్జెక్ట్‌ను తీసుకోవాలనుకున్నప్పుడు ప్రభుత్వం వైపు నుండి ఏ చర్యలు చేపట్టాలనేదానిపై నిష్పక్షికంగా ఆలోచించి, సామాజిక అభివృద్ధివైపు సరైన దిశలో ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మనమందరం విద్యార్థి దశ నుండి వచ్చినవాళ్లమే కాబట్టి మనకు అనుభవాలుంటాయి. చదువు చెబుతున్న ఉపాధ్యాయులు, విద్యారంగం గురించి చాలా గొప్పగా మాట్లాడుతున్న మనం, సివిల్ సొసైటీలో పేరున్న వ్యక్తులు

ఎవరూ కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం లేదు. ఇది అత్యంత ప్రాథమికమైన అంశం. గ్రామంలో ఉన్న సర్పంచ్, ఉప సర్పంచ్, ఆ పాఠశాలల్లో పనిచేసున్న ఉపాధ్యాయులు గానీ లేదా ఇంకెవరైనా ఉద్యోగస్తుల పిల్లలు ఎవరూ కూడా ఆ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం లేదు. వీరెవరూ వెళ్లనప్పుడు అటువంటి పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సరిగ్గా దొరుకుతున్నదా, ఉపాధ్యాయులు బడికి వస్తున్నారా, చదువు చెబుతున్నారా, పిల్లలు క్రమశిక్షణతో ఉన్నారా, పిల్లలకు కనీస మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని పరిశీలించే సామాజిక బాధ్యతను నిర్వర్తించే శక్తులు ఎవరు? ఎక్కడైనా పొలిటికల్ ఫోర్స్ ఉన్నదా, ఒక సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ ఉన్నదా? లేక ఇంకెవరైనా ఉన్నారా అంటే ఎవరూ ఉండడం లేదు. ఎమ్ఈఓ గారు ఉన్నారంటే ఆయన ఒక ఎంప్లాయి మాత్రమే. ఒక కర్మాగారంలో కార్మికుడికి, సూపర్‌వైజర్‌కు ఉండే పద్ధతిని విద్యాశాఖలో ఉండే ఉపాధ్యాయుడికి, విద్యార్థికి విద్యకి మధ్య అప్లయ్ చేయాలి. ఆ విధంగా మన మైండ్‌సెట్‌లో మార్పు గనక రాకపోయినట్లయితే, ప్రభుత్వం ఎన్ని వేల కోట్లు పెట్టినా నిరుపయోగమయ్యే పరిస్థితి ఉన్నదని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. ఈ గొంగట్లోనే శుభ్రమైన భోజనం ఎలా చేయాలో మిత్రులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంగారు, కె.యస్. లక్ష్మణరావు గారు చెప్పారు. మంచి విద్యనందించే ప్రాంతాలు, దేశాలు చాలా చూశాము. ఎక్కడైనా సరే, ప్రాథమిక విద్య మాత్రం ప్రధానంగా ప్రభుత్వాధీనంలోనే ఉన్నది. కామన్ స్కూల్ సిస్టమ్ ఉన్నది. ధనికుడైనా, పేదవాడైనా వాళ్ల పిల్లలందరినీ అదే స్కూలుకు పంపే విధానాన్ని మనం ఆలోచించకుండా మిగతావి ఏం చేసినా ప్రయోజనం ఉండదు. ఒకేసారి కాకపోయినా దశలవారీగానైనా సరే ఆ వైపుగా మన ఆలోచనలను పురిగొల్పవలసిన అవసరం ఉన్నది. ఇంతకుముందు సభ్యులు మాట్లాడుతూ ఇప్పుడే 74 నుండి 26 శాతం పడిపోయింది అంటున్నారు. 2019 సంవత్సరంలో అసలు ప్రభుత్వం పాఠశాలలకు నిధులు గ్రాంట్ చేయవలసిన అవసరం లేని పరిస్థితి కూడా వస్తుంది. ఎందుకంటే, ప్రతిసారీ రేషనలైజేషన్ పేరు మీద కొన్ని వేల స్కూళ్లు రద్దయిపోతున్నాయి. ఈ క్రమంలో విద్య అనేది కొనుక్కునే వస్తువుగా, మార్కెట్‌లో డిమాండ్, సప్లై పద్ధతిలో – పిల్లలు ఉంటే స్కూల్ పెడతాము, లేకపోతే స్కూలు పెట్టము అనే టెక్నికల్ అంశానికి ప్రభుత్వాలు పరిమితమైపోతున్నాయి. ఇది విద్యను మార్కెటైజ్ చేయడం, విద్యను అమ్మకపు సరుకుగా గుర్తించడం క్రిందకి వస్తుంది. Any Government is at default if they consider the education as a commodity. విద్య అనేది సామాజిక అభివృద్ధికి అత్యంత ప్రాథమిక అవసరమైన ప్రభుత్వ foremost responsibility అనే పద్ధతిలో ఉండాలి కానీ, మార్కెట్‌లో లాభనష్టాలవలే అనుకోకూడదు. ఒక కార్మికుడు టైం ప్రకారం డ్యూటీకి వెళ్లి, ఎంత లాభం, ఎంత నష్టం వచ్చింది అనుకునే పద్ధతిలో గత 30 సంవత్సరాలనుండి ప్రభుత్వాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో విద్య ప్రైవేటుపరమైపోతున్నది.

మ.2.10

మన స్కూల్‌లో టీచర్లు బి.ఇడి పాసై, ట్రైనింగై, చదువుకున్న వాళ్లు. ప్రైవేటు స్కూల్‌లో బి.ఇడి వాళ్లెవరూ వుండరు. టీచర్ ట్రైనింగ్ వుండదు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి భవనాలు వున్నాయి. కానీ, ప్రైవేటు పాఠశాలలో ఇవేమీ వుండవు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఆటస్థలాలు కూడా వున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఇవి మచ్చుకకు కూడా కనపడవు. అయినా ప్రభుత్వ పాఠశాలలకి రాకుండా, ప్రైవేటు పాఠశాలలకి పిల్లలు వెళుతున్నారు. విద్యను ఒక ఆకర్షణీయమైన సరుకుగా చేసి ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను వారివైపుకు తీసుకుళ్లాలని అనుకుంటారో వారు అదేవిధంగా చేస్తారు. ప్రభుత్వ పాఠశాలలు మాత్రం ఆ కాంపిటేషన్ని

తట్టుకోలేవు. ప్రైవేటు పాఠశాలలు అనుసరించే విధానాలను ఎదుర్కొనడానికి, సైద్ధాంతికపరమైనటువంటి, ఆచరణాత్మకమైనటువంటి ఆలోచనని ప్రభుత్వం విధానపరంగా తీసుకుంటే గాని ప్రభుత్వ పాఠశాలలు నిలబడగలవు. కాని అలా ప్రభుత్వం సిద్ధపడదు. ఉదాహరణకు సర్పంచు గారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించమని ప్రభుత్వం చెప్పలేదు. ఇద్దరు పిల్లలు దాటితే సర్పంచుగా, వార్డు మెంబరుగా,కౌన్సిలరుగా పోటీచేయకూడదు.సొసైటీకి రిప్రజెంటు చేస్తున్న ప్రాథమికమైన సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ పొలిటికల్‌గా గాని, ఎకనామికల్‌గా గాని, ఆర్గనైజేషనల్‌గా గాని శక్తివంతమైన వాయిస్‌ను పెట్టి, ప్రజాభిప్రాయాన్ని మలిచగలిగే సోషల్ ఫోర్సెస్ అన్ని ప్రభుత్వ విద్యను లిప్ సింపతీ కోసం, నోటి మాటగా ప్రభుత్వ విద్య అని మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. ఆ పాఠశాలలకు దళితుల పిల్లలు, దిక్కులేని దళితుల పిల్లల వెళ్తున్నారు. వారిని చూసి మొసలి కన్నీళ్లు కార్చడం, లేదా 50 కోట్లు, 70 కోట్లు ఖర్చుపెట్టామనడం తగదు. మీ దృక్పథం, ఆలోచనలు తెలపాలి. విద్యను ఒక ప్రాథమికమైన సామాజిక అవసరంగా గుర్తించాలి. అప్పుడే ఈ విషయంలో కొత్త సంస్కరణలు చోటుచేసుకుంటాయి. ఇంతకు ముందే పెద్దలు లక్ష్మణరావు గారు చెప్పిన విధంగా, it is a deep and wide subject కాబట్టి, దీని మీద రాజకీయాల చేసే ప్రసక్తి లేదు కనుక, లోతుగా అధ్యయనం చేసి, ప్రభుత్వ విధానాలను అమలు చేసేందుకు ఒక కమిటీని గాని, కమీషన్ గాని మేధావులతో కలిసి 2,3 నెలలలో ఒక రిపోర్టు ఇవ్వాలి. ఆ రిపోర్టు ఆధారంగా విధానాలు రూపొందిస్తే మనం కూడా 17 వ స్థానం నుంచి ఈ 5 సంవత్సరాలలో ముఖ్యమంత్రి గారు చెప్పినట్టు 2019-20 సంవత్సరాలలో మొదటి మూడు రాష్ట్రాలలోకి వెళ్తాము. మనం 2019-20 నాటికి ఆ మూడు రాష్ట్రాల జాబితాలోకి చేరాలంటే అందుకు తగ్గ విధివిధానాలు రూపొందించుకోవాలి. చదువుకున్న, విద్యావంతుడైన, అనుభవమున్న నూతన ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన తొలి విద్యాశాఖ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు గారు అందుకు కృషి చేయాలని కోరుకుంటున్నాను. మేమందరం కోరుకుంటూ, అలా చేయాలని ఆశిస్తున్నాము. ఇది రాజకీయాలకు సంబంధించిన అంశం కాదు. ప్రభుత్వము, ప్రతిపక్షము అని తేడా లేకుండా అందరం కలిసి దీని కోసం కృషిచేయడమే కాకుండా, ఒక కమీషన్‌ని కూడా ఏర్పాటు చేస్తే, మావంతు సహకారం కూడా అందించడానికి సిద్ధంగా వున్నాం .

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు)ః అధ్యక్షా, ముఖ్యంగా గౌరవసభ్యులు లక్ష్మణరావు గారు, వీరంతా కూడా విద్యాశాఖ మంత్రి గారికి ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల యొక్క పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పెంచినందు వారే కాక నేను కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గత మూడేళ్లుగా డి.ఎస్.సి జరుగలేదనే అంశాన్ని వారి దృష్టికి తీసుకువెళుతున్నాను. ఈ సమయంలో వయసు పూర్తయిన వారు కూడాచాలామంది వున్నారు. 40 సంవత్సరాల వయోపరిమితి పెంపుకు క్యాబినెట్ అప్రూవల్ తీసుకున్నందుకు కూడా విద్యాశాఖామంత్రిగారికి మనందరి తరుపున ధన్యవాదములు తెలియచేస్తున్నాను. అదేవిధంగా గ్రూప్ - 1, గ్రూప్ - 2, గ్రూప్ -3 లలాంటి ప్రభుత్వ నియామకాలలో కూడా అదే 40 సంవత్సరాలు వర్తించేలా చేయుటకు కృషి చేయాలని మీ ద్వారా విన్నవిస్తున్నాను. పెద్దలు, గౌరవ సభ్యులు అనేక అంశాలు తెలియజేశారు. నేను 14 సంవత్సరాలు సింగిల్ టీచరు గాను, ఒక రెండు సంవత్సరాలు నలుగురు ఉపాధ్యాయులున్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గాను, మరొక 14 సంవత్సరాలు అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు గాను, ఒక హైస్కూల్‌లో సుమారు రెండు సంవత్సరాలు సోషల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేశాను. ఈ సింగిల్ టీచర్ వంటి బాధలన్నీ అనుభవించిన వ్యక్తిని. ఇందులో

ముఖ్యంగా పాఠశాల విద్య ఇతర రాష్ట్రాలలో కాకుండా మన రాష్ట్రంలో 1 నుంచి 5 ప్రైమరీ, 1నుంచి 7 అప్పర్‌ప్రైమరీ, అలాగే 6నుంచి 10 హైస్కూల్స్, ఇంటర్మీడియట్ విద్య, డిగ్రీ అని ఐదు అంశాలలో విద్యాభ్యాసం జరుగుతుంది. కాబట్టి తప్పనిసరిగా పదవతరగతిలోపు ఈ పాఠశాల విద్యలో సమూలమైనటువంటి మార్పులు తీసుకురావాలి. అందులో ముఖ్యంగా 1నుంచి 5 వరకు వున్న ప్రాథమిక విద్యలో మార్పులు తీసుకురావలసి వుంది. అందుకోసం మేము ప్రత్యేకించి పిడిఎఫ్, ఎం.ఎల్.సి ల ఫారం నుండి ఒక విద్యాకమీషన్‌ను నియమించాలని, ఆ కమీషన్‌లో ఎం.ఎల్.సిలు, మేధావులు, విద్యావేత్తలు, అధికారులతో కూడిన కమిటీని వేయాలని గౌరవ ముఖ్యమంత్రి, విద్యామంత్రి గార్లను గతంలోనే అభ్యర్థించాము.

రెండవ అంశం కూడా ముఖ్యమైనది. సమాజం యొక్క అభివృద్ధి విద్య, ఆరోగ్యం మీద ఆధారపడి వుంటుంది. కాబట్టి, ప్రజలందరికీ విద్యను, ఆరోగ్యాన్ని అందజేయడం ప్రభుత్వం యొక్క ప్రధానమైన సామాజిక బాధ్యత. దురదృష్టవశాత్తు 1990 తరువాత దేశంలోతీసుకున్న నూతన ఆర్థిక విధానాల ప్రభావంతో ఈ రోజు విద్య ,ఆరోగ్యం కార్పొరేటుకి వెళ్ళి, సామాన్యులకి విద్య నెట్టివేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికి 33% నిరక్షరాస్యులు వున్నారు. ఈ నిరక్షరాస్యత ఎక్కువగా దళిత , బిసి, మైనారిటీ, ట్రైబల్ వర్గాలలో ఎక్కువగా వుంది. ఈ వర్గాలు, వెనుకబడిన ప్రాంతాలు వున్న దగ్గర ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులు శ్రీ బాల సుబ్రమణ్యం గారు చెప్పినట్టు ఈ విద్యను అందించే స్వచ్ఛంధసంస్థలకు ప్రభుత్వం సహకారం అందించాలి.

నేనొక 5 నుంచి 6 అంశాలు మీ దృష్టికి తీసుకువస్తాను. ఒకటి సర్వశిక్ష అభయాన్, దాని తరువాత RVM, RMSA రకరకాలైన పరిస్థితుల్లోవేల కోట్ల రూపాయల నిధులు వచ్చినప్పటికీ కూడా వాటిలో అదనపు తరగతి గదులు గాని, మంచినీటి సౌకర్యాలు గాని, యూరినల్స్, టాయ్‌లెట్స్ నిర్మాణం లో నాణ్యత లోపిస్తుంది. సంవత్సరం, రెండు సంవత్సరాలలోనే మరల కారిపోయే స్థితికి వస్తున్నాయి. దానిని ఖచ్చితంగా పర్యవేక్షించాలి. దానిని గురించి కాంట్రాక్టర్లను అడిగితే ఇచ్చిన డబ్బు సరిపోవడం లేదని అంటున్నారు. ఖచ్చితంగా దానిని దృష్టిలో పెట్టుకోవాలి. రాష్ట్రంలో 60 కోట్లరూపాయలతో ఒక్కొక్క జిల్లాలో 600 తరగతి గదుల నిర్మాణానికి సంబంధించిన డబ్బులు అలానే వున్నాయి. తరగతి గదుల నిర్మాణం చేపట్టకపోతే వాదనలు జరిపేలా చూస్తాము. ముఖ్యంగా హైస్కూల్స్‌లో పారలల్‌గా ఐదు ఇంగ్లీషు మీడియం సెక్షన్‌లు వచ్చాయి. కానీ, పిల్లలకు తరగతి గదులు మాత్రం లేవు. ఇది ఆలోచించవలసిన అవసరం వుంది.

02.20 PM

ఆ తరగతి గదుల నిర్మాణం కాకుండా ఉంటే ఏ విధంగా మనం అక్కడ బోధనలు జరుపుతాము? ముఖ్యంగా, ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంకు సమాంతరంగా 5 సెక్షన్లు వచ్చాయి. కానీ, పిల్లలకు తరగతి గదులు ఉన్న పరిస్థితి లేదు. దీని గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం కూడా ఉన్నది.

ముఖ్యంగా, విద్యార్థులకు ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం మొదలైనవన్నీ అమలు జరుగుతున్నటువంటి నేపథ్యంలో ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పెడుతూ ఉన్నాము. ఉపాధ్యాయులు ప్రభుత్వం ఇస్తోన్న జీతాలతో పనిచేస్తోన్న నేపథ్యం

ఉన్నది. ఉచిత పాఠ్యపుస్తకాలు ఇస్తున్నాము. కానీ, దుస్తులు ఇవ్వడానికి మాత్రం ఎందుచేతనో నిర్లక్ష్యత చూపించడం జరుగుతోంది. దీనిని సరిచేయవలసిన బాధ్యత విద్యాశాఖపై ఉన్నదని ఈ సందర్భంగా నేను తమరిద్వారా తెలియజేస్తున్నాను.

ప్రాథమిక విద్య బలోపేతానికి సభ్యులు శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు గారు చెప్పిన ఒక సూచన, ఖచ్చితంగా ఒక మండలంలో ఐదారు లేదా పది పాఠశాలలను తీసుకుని ఐదుగురు ఉపాధ్యాయులతో వాటిని అభివృద్ధి చేయడం. ముఖ్యంగా నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, ప్రాథమిక విద్యలో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టాలని నేనయితే భావించడంలేదు. కానీ, ఇంగ్లీషును ఒక సబ్జెక్టుగా మాత్రం తప్పనిసరిగా తీసుకువచ్చి, ఆ సబ్జెక్టును బోధించడానికి ఒక ఇంగ్లీషు టీచర్‌ను కూడా నియమించాలి. ఖచ్చితంగా, ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు, ఒక ఇంగ్లీషు టీచరు, ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాలి.

వంటగది నిర్మాణం చేస్తున్నారు. ఆ వంటగది నిర్మాణం ఏ విధంగానూ ఉపయోగపడడం లేదు. దానికోసం మొట్టమొదట రూ. 75 వేలు ఇచ్చారు. నేను పంచాయితీలో రూ. 60 వేలు ఇచ్చాను. తరువాత, నేను పంచాయితీ నుంచి రూ. 50 వేలు మంజూరు చేయించి రూ.1.25 లక్షతో నేను పనిచేసిన అప్పర్ ప్రైమరీ స్కూలులో వంటగదిని నిర్మించాము. ఆ నిధులు కూడా అరకొరగా ఉన్న పరిస్థితే ఏర్పడింది. కాబట్టి మనం నిధులు వాటికోసం మంజూరు చేసేది ఏదో కట్టామని చెప్పుకోవడానికా లేక ఉపయోగపడడానికా అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది.
రూ.1లక్షని మంజూరుచేస్తున్నారు కానీ, నేడు ఆ డబ్బుతో వంటగది నిర్మాణమయ్యే పరిస్థితి లేదు, అది అవసరానికి ఉపయోగపడదు. మధ్యాహ్న భోజన పథకం తమిళనాడు వంటి రాష్ట్రాల్లో విజయవంతంగా అమలయ్యే పరిస్థితి ఉంది. దానిని మన రాష్ట్రప్రభుత్వం పరిశీలన చేయవలసిన అవసరం కూడా ఉన్నది. అలాగే, వంట మాస్టారు ఎవరైతే ఉన్నారో వారికి ఒక్కొక్క భోజనానికి కుకింగ్ కాస్ట్ నిమిత్తం రూ. 4.60 పైసలు ప్రాథమిక పాఠశాలల్లో, రూ.6.00 లు ఉన్నత పాఠశాలల్లో ఇస్తూ ఉన్నారు. వారానికి రెండు రోజులు పిల్లలకు కోడిగుడ్డు పెట్టమంటే, నేడు కోడిగుడ్డు ధర సుమారు రూ. 4 లుగా ఉంది. అంటే, కోడిగుడ్డు కొనడానికే ఆ డబ్బు సరిపోయే పరిస్థితి ఉంది. వాస్తవంగా ఆచరణలో పెట్టే పరిస్థితి అయితే కనపడడం లేదు. కుకింగ్ ఏజెన్సీలకు ఇచ్చే మొత్తం కూడా రూ. 1000 లు చొప్పున ఇస్తూ ఉన్నారు. అంటే, 30 మంది పిల్లల లోపున ఉంటే ఒక వంట మనిషి ఉంటారు. 100 మంది పిల్లలవరకూ ఉంటే ఇద్దరు వంటమనుషులను పెట్టుకుంటారు. ఆ తరువాత ప్రతి వంద మంది పిల్లలకూ మరొక వంటమనిషిని పెట్టుకోమని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయి. ఆ విధంగా చూస్తే, రూ. 1000 లకు వారు వంట ఏ విధంగా చేస్తారనేది కూడా మనం ఆలోచించవలసిన అవసరముంది. అంటే, మధ్యాహ్న భోజన పథకం కూడా ఒక పథకంలో పథకంగా అది కొనసాగుతుంది తప్ప అది సమర్థవంతంగా కొనసాగడం లేదనేది తమరిద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నేడు వివిధ యాజమాన్యాల క్రింద సుమారు 48,500 వరకూ ప్రభుత్వ పాఠశాలలు ఉన్నట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. ప్రయివేటు మరియు కార్పోరేట్ పాఠశాలలు సుమారు 12,500 వరకూ ఉన్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతూ ఉన్నాయి. అయితే, వీటిలో 58 శాతం పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనూ, 42 శాతం మంది పిల్లలు కేవలం 12,500 ప్రయివేటు మరియు కార్పోరేట్ పాఠశాలల్లో చదువుతూ ఉన్నారంటే, ఏ విధంగా విద్య ప్రయివేటీకరణ వైపు పోతుందనేది మనం ఆలోచించవలసినటువంటి అవసరం కూడా ఉంది. నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, ఖచ్చితంగా ప్రయివేటు మరియు కార్పోరేట్ పాఠశాలలపై

నియంత్రణను ప్రభుత్వం తీసుకురావలసిన అవసరం ఉంది. అది ఏ విధంగా అనేది, పనిదినాలు కావచ్చు, పనిగంటలు కావచ్చు, సిలబస్ కావచ్చు, పరీక్షా విధానం కావచ్చు. వీటన్నింటినీ ఒకే రకమైన పద్ధతిలో చేయవలసిన అవసరం కూడా ఉంది. నేను గతంలో ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాలలో పనిచేసే సమయంలో కొన్ని నిబంధనలుండేవి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కనీసం ఒక కిలోమీటరు దూరంలోపు ప్రయివేటు ప్రాథమిక పాఠశాలను పెట్టడానికి వీలులేదనే ఒక నిబంధన అమలులో ఉండేది. ఆ పాఠశాల పెట్టేముందు మన దగ్గర ఒక ధృవపత్రాన్ని వారు తీసుకెళ్లాలి. అదే విధంగా, మూడు కిలోమీటర్లు దాటితేనేగానీ ఒక ప్రయివేటు అప్పర్ ప్రైమరీ స్కూలుకు, ఐదు కిలోమీటర్లు దూరం దాటితేనేగానీ ఒక ప్రయివేటు ఉన్నత పాఠశాలకు అనుమతి ఇవ్వకూడదనే నిబంధనలున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల పక్కనే ప్రయివేటు పాఠశాల లేదా కార్పోరేట్ పాఠశాల పెట్టుకోవడానికి అనుమతి ఇచ్చే పరిస్థితి కనపడుతోంది. ఖచ్చితంగా ఈ విషయంలో నిబంధనలను అమలుచేయవలసిన అవసరముందని తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ నియామకాలు జరగకుండా, ఏదో ఒక టీచరును నియమించకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు ఏ విధంగా ఉంటారు? ఒక పాఠశాలలో ఒక టీచరే ఉండి నాలుగు టీచరు పోస్టులు ఖాళీగా ఉంటే, ఆ పాఠశాలలో చదువుతోన్న పిల్లలకు ఆ ఒక్క టీచరూ ఏ విధంగా న్యాయం చేస్తాడు, ఆ పాఠశాలలో పిల్లలు ఏ విధంగా చదువుకుంటారు? కాబట్టి ప్రతి సంవత్సరం డి.ఎస్.సి. ద్వారా ఉపాధ్యాయ నియామకాలు జరగాలి. ముఖ్యంగా, 2004వ సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం ఈ మధ్యకాలంలో ఎయిడెడ్ పాఠశాలల్లో 18 వేలమందికి పైగా ఉపాధ్యాయులు ఉండవలసింది. కానీ, నేడు 9 వేలలోపు ఉపాధ్యాయులతో ఎయిడెడ్ పాఠశాలలు పనిచేస్తున్నాయి.

నేను క్రిష్ణాజిల్లాలో అన్ని రకాలుగా వెనుకబడి ఉన్న చాట్రాయి మండలంలో ఉన్న ఒక ఆర్.సి.ఎమ్. అప్పర్ ప్రైమరీ పాఠశాలకు వెళ్లాను. అక్కడ 253 మంది పిల్లలు ఆ పాఠశాలలోఉన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 5 ఉపాధ్యాయ పోస్టులకుగాను, నలుగురు ఉపాధ్యాయులు పదవీవిరమణ పొందారు. కేవలం ఒక్క రెగ్యులర్ టీచరు మాత్రమే ఆ పాఠశాలలో పనిచేస్తున్నారు. ఆర్.సి.ఎమ్. మేనేజ్‌మెంట్, ప్రజలకు సేవచేసే దృక్పథం ఉన్న మేనేజ్‌మెంట్ కాబట్టి వారే ఒక అరడజను మంది విద్యా వాలంటీర్లను రూ. 3 వేలు, రూ. 5 వేలు స్వంతంగా వారికి చెల్లిస్తూ ఆ పాఠశాలలో ఉన్న 253 మంది పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోంది. కాబట్టి పేద, మధ్యతరగతి, దళిత వర్గాల పిల్లలకు అపారమైన సేవను అందించేటటువంటి ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలు చేయకపోతే ఆ పాఠశాలల్లో చదివే పిల్లలకు చదువు దూరం అవుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలి లేదా వాటిని తీసివేయదలచుకున్నదా అనేది ఆలోచించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

పర్యవేక్షణా యంత్రాంగం విషయానికి వస్తే, గౌరవ మంత్రిగారు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడతామని అన్నారు. ఇక్కడ మనకు లేదా ఆ బయోమెట్రిక్ విధానం? సభ్యులు వస్తున్నారు, వెళుతున్నారు, మనకు బాధ్యత లేదా? కాబట్టి బయోమెట్రిక్ విధానం అనేది ఆచరణలో విజయవంతం అవుతుందా, వైఫల్యం అవుతుందా అనేది వేరే విషయం. మండల

విద్యాశాఖాధికారిని పెట్టి ఆ మండల విద్యాశాఖాధికారి ఆ పాఠశాలలను సందర్శించి, అక్కడ విద్యను అందిస్తున్నారా, లేదా? ప్రభుత్వం యొక్క కార్యక్రమాలు ఆ పాఠశాలల్లో అమలు జరుగుతున్నాయా లేదా అని చెప్పాలంటే, 664 మండలాలు మన రాష్ట్రంలో ఉంటే సుమారు 554 మంది మండల విద్యా శాఖాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేవలం 110 మంది మాత్రమే రెగ్యులర్ మండల విద్యాశాఖాధికారులు పనిచేస్తున్నారు. ఈ 554 పోస్టులలో ఆ జిల్లాల్లో ఉన్న ప్రధానోపాధ్యాయులుగానీ, లేదా ఒక సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయులుగానీ ఇంఛార్జులుగా పనిచేయడం జరుగుతోంది. అంటే, ఈమేరకు ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు బోధనలో 554 ప్రభుత్వ పాఠశాలలు నష్టపోతున్నాయి. అలాగే, 65 జిల్లా ఉపవిద్యాశాఖాధికారి పోస్టులకు 55 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేవలం 10 మంది మాత్రమే పనిచేస్తున్నారు. జిల్లా ఉపవిద్యాశాఖాధికారి పోస్టులు కూడా నేడు మనం నింపే పరిస్థితి లేదు.

ముఖ్యంగా, డైట్ కళాశాల అనేది చాలా నాణ్యమైన టీచర్ ట్రైనింగ్ కేంద్రం. ఆ కేంద్రంలో పిల్లలకు బోధించడానికి కావలసిన అనేక రకాలైన పరికరాలుంటాయి. వాటికి ప్రక్కనున్న ఎలిమెంటరీ పాఠశాలల్లో కూడా పాఠం చెప్పేటప్పుడు వాటిని తీసుకువచ్చి ఉపయోగించుకుంటూ ఉంటాము. అలాంటి కళాశాలల్లో 79 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న లెక్చరర్లు కూడా జిల్లా ఉపవిద్యాశాఖాధికార్లుగా డెప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. అంటే, వీరు ఇక్కడా న్యాయం చేయలేరు, అక్కడా న్యాయం చేయలేరు. నేడు డైట్ సెంటర్లన్నీ కూడా నిర్వీర్యం అయ్యే పరిస్థితిలో ఉన్నాయి. వీటిని సరిదిద్దకుండా నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఎలా వస్తుందనేది ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

అదే విధంగా శిక్షణలు, నేను వచ్చినప్పటి నుంచి చూస్తున్నాను. అపెప్, డిపెప్, క్లిప్, క్లాప్, లెప్ ఇప్పుడు సి.సి.ఈ., ఈ రకమైన శిక్షణలన్నీ కూడా ఉపాధ్యాయులకు పాఠశాలలు జరిగే సమయంలోనే ఇవ్వడం జరుగుతోంది. ఇద్దరు టీచర్లు శిక్షణలో ఉంటే మరో ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉంటున్నారు. "ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలన్నీ మీరు వేసవి శెలవుల్లోనో, దసరా శెలవుల్లోనో, సంక్రాంతి శెలవుల్లోనో ఇవ్వండి, వీరందరినీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఆర్జిత శెలవును ఇవ్వాలని" ఉపాధ్యాయ సంఘాల్లో పనిచేస్తున్న సమయంలో మేము ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

మ.2.30

ఆర్జిత శెలవు ఇస్తే డబ్బులు ఇవ్వాలి, కాబట్టి మేము డబ్బులు ఇచ్చే పరిస్థితుల్లో లేము కాబట్టి మేము ట్రైనింగ్‌లన్నీ కూడా పనిదినాల్లోనే పెడతామన్నారు. పనిదినాల్లో జరిగే ట్రైనింగ్‌ల వల్ల ఏ విధమైన ఉపయోగం లేకపోగా మన పాఠశాలలు మరింత బలహీనపడే పరిస్థితికి వచ్చాయి. అదే అభిప్రాయాన్ని సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాదులో ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయులను ఆరు రోజుల ట్రైనింగ్ జరుగుతోంది, కృష్ణాజిల్లా నుంచి సుమారు 60 ఉపాధ్యాయులు ఇక్కడికి వచ్చారు. ఈ ఆరు రోజులు వీరు ట్రైనింగ్ పొంది మరలా జిల్లాల్లో ట్రైనింగ్ ఇవ్వాల్సిన పరిస్థితి. ఇలా ట్రైనింగులు ఇచ్చుకుంటూ పోతే, వీళ్ల పాఠశాలల్లో వీరు బోధించే పాఠాలను ఎవరు బోధిస్తారు? ఎస్సీఆర్‌టి ఆధ్వర్యంలో ట్రైనింగ్‌లు ఇవ్వడానికి ఒక ప్రత్యేకమైన రిసోర్స్ గ్రూపును ఏర్పాటు చేసుకొని, వారే జిల్లాలకు వచ్చి ఉపాధ్యాయులకు ట్రైనింగ్

ఇచ్చేట్లు చేస్తే మంచిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పదేళ్లకు ఒకసారి వచ్చే జనాభా లెక్కలకు, ఎన్నికలకు తప్ప ఇతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించరాదు, వారిని బడిలోనే ఉండనివ్వాలని ఉత్తర్వులున్నా, వారిని వివిధ రకాల గణాంకాలకు వారిని వినియోగిస్తున్న పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయమై కఠినంగా వ్యవహరించి కలెక్టర్లకు, మున్సిపల్ కమీషనర్లకు కూడా ఈ విషయమై చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలివ్వాలిన అవసరం ఉంది.

ప్రస్తుతం, విద్యావిధానం, పాఠ్యాంశాలు మారుతున్నాయి, కొత్తగా సంస్కరణలు వస్తున్నాయి. జి.ఓ.యం.ఎస్‌నెం.55 ద్వారా అశాస్త్రీయంగా ఇచ్చిన ఉత్తర్వుల ద్వారా క్రింద రేషనలైజేషన్ ద్వారా సుమారు 17000 పోస్టులు పోతున్నాయి. ప్రస్తుతం డిఎస్సీ ద్వారా 10000 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను ఇస్తున్నాం, ఇంకా మున్సిపల్ మరియు ట్రైబల్ ప్రాంతాలను కలిపితే వాటి సంఖ్య 12000 వరకు రావచ్చని చెపుతున్నారు. ప్రస్తుతం సిసిఏ విధానం చాలా శాస్త్రీయమైన విధానం, విధానంలో విద్యార్థులను సంపూర్ణంగా మూల్యాగ్రనం చేయాలంటే, ఉపాధ్యాయులు, విద్యార్థుల రేషన్‌ను సరిచేయాల్సిన అవసరం ఉంది. ప్రాథమిక స్థాయిలో 1 : 20, ఆరు, ఏడు తరగతులకు 1 : 25, తొమ్మిది, పది తరగతిలో 1 : 30 రేషియో చొప్పున ఉపాధ్యాయులను నియమిస్తే ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇంకా పరీక్షా విధానంలో కూడా మార్పురావాలి. ఇప్పటికే చాలా పాఠశాలల్లో టాయ్‌లెట్స్, త్రాగునీరు లేదు, వేసవి కాలం వస్తే 75 శాతం పాఠశాలల్లో పిల్లలకు త్రాగునీరు లేని పరిస్థితి ఇప్పటికీ మన రాష్ట్రంలో ఉంది. టాయ్‌లెట్స్‌ని నిర్మించినా నీటి వసతి లేకపోవడం వల్ల వాటిని ఉపయోగించని పరిస్థితి. అసలు వాటిని ఎవరు శుభ్రం చేస్తారనేది కూడా ఒక సమస్య. మేము పని చేసిన కాలంలో ఉపాధ్యాయులమంతా నెలకు రూ.500-600 వందలు వేసుకునే శుభ్రం చేయించే వారం. అలాగే కేసరిపల్లి అనే గ్రామంలో పెద్ద ప్రాథమికోన్నత పాఠశాలలో నేను ఎనిమిది సంవత్సరాలు పని చేశాను. అక్కడ 300 మంది విద్యార్థులుంటారు. నెలకు రూ.1000 ఇచ్చి శుభ్రం చేయడానికి మేము ఒక మనిషిని ఏర్పాటుకు చేసుకున్న పరిస్థితి. ఈ మధ్యకాలంలో దానికొరకై ఖర్చు చేయడానికి రూ.600 ఇస్తున్నారు, అది ఎంతమాత్రం సరిపోదు. ఖచ్చితంగా ఒక స్వీపరును ప్రతి పాఠశాలకు నియమించాల్సిన అవసరం ఉంది. దాన్ని ఏ విధంగా చేస్తారో ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. మేము చదువుకున్న రోజుల్లో డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచరు, అలాగే ఒక ఫిజికల్ డైరెక్టరు, అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులూ ఉండే వారు, ఆటలు ఆడేవారం. ఇవాళ ఈ పోస్టులన్నీ కరువైపోయాయి. ఎంతసేపూ ర్యాంకులకు ప్రాధాన్యం ఇచ్చే పరిస్థితి. కనుక ఈ పోస్టుల నియామకంపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, వీటి ద్వారానే విలువలతో, నైపుణ్యంతో కూడిన విద్య అందుతుంది. వీటిద్వారానే పిల్లలకు ఉపయోగం ఉంటుంది. జపాన్, చైనా వంటి దేశాల్లో ఒక విద్యార్థి 10వ తరగతి చదివాడంటే ఏదో ఒక వస్తువును తయారు చేసే సామర్థ్యం కలిగి ఉంటారని మనకు తెలుసు. కానీ మన దగ్గర 10వ తరగతి చదివి బయటకు వచ్చిన తరువాత, ఇంటర్, డిగ్రీ అయిన తరువాత విద్యార్థి ఏమి చేస్తాడో కూడా తెలియదు. ఇలాంటి పరిస్థితులు ఈ రోజు మనదగ్గర కొనసాగుతున్నాయి.

ఎస్ఎస్ఏ, ఆర్వీయం అనే రెండు ప్యారలల్ వ్యవస్థలుండాల్సిన అవసరం ఉందా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే, విద్యకు సంబంధించి ప్రసుత్తం డైరెక్టరేట్ మరియు సెక్రటేరియట్ ఉంది. అలాగే, ఆర్వీయం, ఆర్ఎస్‌యంఏ, ఎస్ఎస్ఏ ప్రత్యేకమైన విభాగం ఉండాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనంలోకే ఎస్ఎస్ఏను కూడా తీసుకువచ్చి ఒకే సెక్రటరీ, డైరెక్టరు ఉండేట్టుగా చేసి నిధులను కూడా సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలి.

అలాగే సభ్యులు శ్రీ లక్ష్మణరావుగారు సూచించినట్లు APSERT ని బలోపేతం చేయడం ద్వారా విద్యా విధానంలో సమూలమైన మార్పులను తీసుకువచ్చే అవకాశం ఉంది. కాబట్టి నేను చెప్పదలచుకున్నదేమిటంటే ప్రీప్రైమరీని మన ప్రైమరీ పాఠశాలలకు అనుసంధానం చేయనిదే ఈ ప్రాథమిక పాఠశాలలు బ్రతకవు. మనం ఎకేజి, యుకేజిలు పెడితే, ఖచ్చితంగా ప్రైవేటు పాఠశాలలు ప్రికేజిలు పెట్టే పరిస్థితులొస్తాయి. ఇప్పటికే చాలా చోట్ల ప్రికేజిలను మనం చూస్తూ ఉన్నాం. ప్రికేజిల పేరుతో రెండు సంవత్సరాలకే బడిలోవేసే పరిస్థితినీ మనం చూస్తున్నాం. కనుక అంగన్‌వాడీ కేంద్రాలను మన పాఠశాలలనకు అనుసంధానం చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయొచ్చు. ప్రస్తుతం నగరీకరణ సందర్భంగా నగరాలల్లో స్లమ్ ఏరియాల్లోకి వేలాది, లక్షాలాధి మంది విద్యార్థులు  వస్తున్నారు. కొత్త విద్యార్థులు ఏ ప్రాంతంలో ఉన్నా ప్రత్యేక శ్రద్ధతో వెంటనే పాఠశాలలు ప్రారంభించే ఏర్పాటు చేయాలి. గన్నవరం మండలం, కేసరి పల్లి శివారు, వెంకటనర్సింహాపురంలో చాలా మందికి పునరావాసం కల్పన క్రింద ఇళ్ల స్థలాలు ఇచ్చారు. అక్కడ 83 మంది విద్యార్థులున్నారు, నేను మరియు ఎంఎల్ఏ వంశీ గారు అక్కడికి వెళ్లి నిరంతర విద్యా కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. దాన్ని మేము గతంలోనే ఏర్పాటు చేశాం, సదరు మజరా గ్రామం మా గ్రామంలోనిదే, నేనే అక్కడ ప్రారంభించాను. తరువాత ఒక ఎంఎల్‌సిగా వెళ్లి అక్కడ భవన నిర్మాణం చేయాలంటే అక్కడ స్థలం ఇచ్చే పరిస్థితి లేదు. కనుక విద్యార్థులున్న చోట నిబంధనలన్నీ ప్రక్కన పెట్టి వెంటనే పాఠశాలలను ప్రారంభిస్తేనే మన రాష్ట్రంలో సంపూర్ణమైన విద్యను సాధించే అవకాశం ఉంటుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then, the House adjourned at 02.38 p.m. to meet again at 10.00 a.m. on Wednesday, the 3rd September, 2014.)

***